WWW.nindam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, జూలై 24, 2025 | సంపుటి - 21 | సంచిక 309 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## తెలంగాణ స్థానికతపై సుప్రీంలో విచారణ

- పరిష్కారం వెదకాలని ప్రభుత్వానికి ఆదేశం
- విచారణ ఆగస్టు 5వ తేదీకి వాయిదా




2

TV3 CHANNEL

6

## స్వాతంత్ర్య పోరాటంలో కొత్త పుంతలు

ప్రజలను సమీకరించడంలో తిలక్ విజయం

## ఉపరాష్ట్రపతి రాజీనామాపై తొలగని ఉత్కంఠ

- ఆ రోజు రాత్రి ధన్‌ఖడ్ రాష్ట్రపతిని కలిశారా
- జాతీయ మీడియాలో ఆశ్చర్య కథనాలు
- తదుపరి ఉప రాష్ట్రపతి ఎన్నికపై ఈసీ దృష్టి



6

ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాపై అనుమానాలు వ్యక్తం అవుతూనే ఉన్నాయి. ఆయన రాజీనామా వెనక లోతైన కారణం ఉంటుందని కాంగ్రెస్ ఆరోపిస్తుంది. అధికార బిజెపి మాత్రం ఎలాంటి వ్యాఖ్యలు చేయడం లేదు. అలాగే ధన్‌ఖడ్ కూడా తన రాజీనామాపై ఎలాంటి ప్రకటనా చేయలేదు. మొత్తానికి ఈ సస్పెన్స్ ఇప్పట్లో తెరపడేలా లేదు.

## నటుడు రాణాకు మరోమారు ఈడీ నోటీసులు

- ఆగస్ట్ 11న హాజరు కావాలని ఆదేశం

2

ఇడి రానాకు మరోసారి నోటీసులు జారీ చేసింది. ఆగస్టు 11వ తేదీన విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొంది. కాగా, రానాతో పాటు నటులు ప్రకాశ్ రాజ్, విజయ్ దేవర కొండ, మంచు లక్ష్మిలకు కూడా ఇడి నోటీసులు ఇచ్చింది.



2

## హైదరాబాద్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత

- మొత్తం రూ.69 లక్షల విలువైన డ్రగ్స్ స్వాధీనం
- హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ వెల్లడి



హైదరాబాద్‌లో మరోసారి పోలీసులు భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు. డ్రగ్ విక్రయిస్తున్న తొమ్మిది మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. కొకైన్ సరఫరా చేస్తున్న ఆరుగురు, మెఫిడ్రీన్ సరఫరా చేస్తున్న ముగ్గురిని అరెస్టు చేశారు. హైదరాబాద్ సిపి సివి ఆనంద్ మీడియాతో మాట్లాడారు.



# జోరువాన

- ఉప్పొంగుతున్న వాగులు వంకలు
- బోగతకు జల కళ
- అప్రమత్తమైన అధికార యంత్రాంగం
- ములుగు జిల్లాలో జలపాతాల మూసివేత
- అధికారులు అప్రమత్తంగా ఉండాలి: మంత్రి సీతక్క

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రబావంతో గత నాలుగురోజులుగా కురుస్తున్న వర్షా లు ప్రజలను అతలాకుతలం చేస్తున్నాయి. వర్షా కాలం ప్రారంభమైన తర్వాత అటపాదడపా కురిసిన వర్షా లు తిరిగి అల్ప పీడన ప్రబావంతో జోరందుకున్నాయి.



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**

జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలో వాగులు వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. వాగులు ఉధృతంగా ప్రహిస్తుండడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతాల్లో సైతం గత రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు వెంకటాపురం, వాజేడు ఏజెన్సీ మండలాల్లో వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. వాజేడు మండలం బొగత జలపాతానికి భారీగా వరద నీరు చేరుతుండటంతో జలపాతం ఉధృతంగా ప్రవహిస్తోంది. ▸▸తరువాయి 2లో

## ఆపరేషన్ సిందూర్‌పై 29న చర్చ

బీఎఏసీలో అంగీకరించిన ప్రభుత్వం

2




## భారత్-పాక్ కాల్పులపై ట్రంప్ వ్యాఖ్యలు

- వివరణ ఇవ్వడంలో ప్రధాని మోడీ విఫలం
- మండిపడ్డ విపక్షనేత రాహుల్ గాంధీ

2



## పరిశ్రమలు రావాలి.. ఉపాధి దక్కాలి

ఇదే మా ప్రభుత్వం సంకల్పం

- ఆ దిశగా చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం
- పారిశ్రామికవేత్తలకు అండగా ఉంటాం
- పారిశ్రామిక సంఘాల ప్రతినిధులతో మంత్రి శ్రీధర్ బాబు



## నక్షా లేని గ్రామాలకు తుదిరూపు

- ఐదు గ్రామాల్లో ప్రయోగాత్మక సర్వే
- 413 గ్రామాలకు నక్షాలు లేకన్న పట్టించుకోని బిఆర్ఎస్
- సర్వేపై అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష

2

దశాబ్దాలుగా రాష్ట్రంలో నక్షా లేని 413 గ్రామాలకు గాను ఐదు గ్రామాలలో ప్రయోగాత్మకంగా చేపట్టిన రీసర్వేను విజయవంతంగా పూర్తిచేశామని వీలైనంత త్వరితగతిన ఆ ఐదు గ్రామాల్లో సర్వే బౌండరీస్ యాక్ట్ ప్రకారం నక్షా మ్యాప్ నకు తుదిరూపుని స్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.



## మతపరమైన రిజర్వేషన్లు లేవు

### వెనకబాటుతనం ప్రాతిపదికన గుర్తింపు

2

- బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించకుండా తాత్సారం
- పార్లమెంటులో ఒత్తిడి తెచ్చేలా కాంగ్రెస్ పెద్దలకు నివేదిస్తా
- దత్తాత్రేయను ఉప రాష్ట్రపతి చేయాలి
- ఢిల్లీలో మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ నేతలకు బీజేపీ అన్యాయం



## పెట్టుబడులకు అనుకూలంగా ఆంధ్రప్రదేశ్



- ఎడారిలో ఒయాసిస్సు.. దుబాయ్ అభివృద్ధి
- అక్కడి అభివృద్ధిలో భారతీయు పాత్ర
- 2047 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్
- జనవరి నాటికి క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ ఏర్పాటు
- ఆన్‌లైన్‌లోనే ఏకకాలంలో అనుమతుల ప్రక్రియ
- ఇన్వెస్టోపియా గ్లోబల్ ఏపీ సదస్సులో సీఎం చంద్రబాబు

**విజయవాడ, నినాదం:**

సంక్షోభాలను అవకాశాలుగా మలచుకుంటేనే అభివృద్ధి సాధ్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. ఆర్థిక సంస్కరణలు, 1995లో టెక్నాలజీ రివల్యూషన్‌తో పరిస్థితి మారిందని తెలిపారు.

6

ఏడారి నుంచి స్వర్గాన్ని సృష్టించిన దేశం దుబాయ్ అని కొనియాడారు. సరికొత్త ఆలోచనలతోనే కొత్త ఆవిష్కరణలు సాధ్యమని నొక్కిచెప్పారు. విజయవాడలో నిర్వహించిన ఇన్వెస్టోపియా గ్లోబల్ ఏపీ సదస్సుకు సీఎం హాజరై మాట్లాడారు.

## హరిహరవీరమల్లు... కోంబో పేరుతో వసూళ్లు

### మైత్రీ మాయ..ప్రేక్షకుల సొమ్ము గయా

గోదావరిఖని థియేటర్లో అధికారిక దోపిడి ?

**గోదావరిఖని,జూలై 23(నినాదం):**

అభిమానుల ఆసక్తిని ప్రొడ్యూజర్లు ప్రిమియర్ షోల పేరుతో క్యాష్ చేసుకుంటుంటే, థియేటర్ల నిర్వాహకులు మేమేం తక్కువ అన్నట్లుగా క్యాంటీన్ దోపిడీకి తెగబడుతున్నారు. నిర్ణీత గడువుతో సర్కారు అదనపు రేట్లకు అనుమతులిస్తే,తినుబండారాల పేరుతో వాటికి మరింత కొసరు ధరలు తగిలించి ప్రేక్షకుల జేబులు కొడుతున్నారు. విషయానికొస్తే..ఏపీ డిప్యూటీ సియం సినీ నటుడు పవన్ కళ్యాణ్ నటించిన హరిహరవీరమల్లు చిత్రం నేడు ప్రపంచవ్యాప్తంగా విడుదలయ్యింది. కాగా ముందురోజు రాత్రినుండే కొన్ని థియేటర్లకు ప్రిమియర్ షోలకు ప్రభుత్వం అనుమతులిచ్చింది. అందుకుగాను రూ 5 నుండి 6 వందల వరకు,అలాగే మొదటి వారం సాధారణ షోలకుగాను రూ 250 కి టికెట్ ధరపెంచుకునేందుకు అనుమతించింది. దీన్ని అదనుగా తీసుకున్న పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని మైత్రీ రాజేష్ థియేటర్ నిర్వాహకులు రూ 250 కి మరో వంద పెంచి దానికి కోంబో రంగు పులుముతున్నారు. స్మాల్ కోంబో పేరుతో వందకే పాప్ అండ్ కోక్ అని దర్జాగా స్లిప్పులు ప్రింటుచేసి చలామనీ చేస్తున్నారు. ఇదంతా గమనించిన నెటిజన్లు ఏదో అభిమాన హీరో కదా అని వస్తే ఇదేంబాదుడురా బాబోయ్ అంటూ విచారం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి తినుబండారాల ఆఫర్ పేరుతో సదరు థియేటర్లో సాగుతున్న ఈ దందాకు అడ్డుకట్టవేయాలని కోరుతున్నారు.




ఇష్టానుసారం క్యాంటీన్ రేట్లతో చలామణీ అవుతున్న బ్రోచర్



## దళిత యువకుడిపై దాడి అంటూ దుష్ప్రచారం

మంత్రి వాసంశెట్టి సుభాష్ వెల్లడి



5

మంత్రి వాసంశెట్టి సుభాష్ అనుచరులు ఓ దళిత యువకుడిపై దాడి చేశారంటూ సోషల్ మీడియాలో జరుగుతోన్న ప్రచారంపై మంత్రి సుభాష్ స్పందించారు. దాడి చేసినవారు. నా అనుచరులు అని వైసీపీ బ్యాచ్.. నా పై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.. అవసరం లేని విషయాలు ట్రోల్ చేస్తున్నారని ఫైర్ అయ్యారు..

## ఏఐ ద్వారా బీసీ హాస్టళ్ల పర్యవేక్షణ

- దీంతో బీసీ హాస్టళ్లలో జవాబుదారీతనం
- త్వరలోనే యాప్ రూపొందిస్తాం
- అడ్మిషన్లు పెంచేలా చర్యలు తీసుకోవాలి
- ఫేస్ రికగ్నేషన్ ద్వారా విద్యార్థుల హాజరు
- సంక్షేమశాఖ అధికారులతో మంత్రి సవిత సమీక్ష

5





## శ్రీశైలానికి పెరిగిన వరద ఉధృతి

### కొనసాగుతున్న విద్యుత్ ఉత్పత్తి

ఎగువ ప్రాంతాల నుంచి చేరుతున్న వరద నీటి కారణంగా శ్రీశైలం జలాశయానికి వరద ఉధృతి పెరుగుతోంది. జూరాల, సుంకేశుల ప్రాజెక్టుల నుంచి వరద వచ్చి డ్యామ్‌లో చేరుతున్నది. ప్రస్తుతం జలాశయానికి 91,812 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తున్నది. ఇక అవుట్ ఫ్లో 1,14,709 క్యూసెక్కులుగా నమోదైంది. ఒక స్పిల్ వే గేట్ ఎత్తి 27,52 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు విడుదల చేస్తున్నారు.

## తెలంగాణ స్థానికతపై సుప్రీంలో విచారణ

**న్యూఢిల్లీ, నినాదం:**



తెలంగాణ స్థానికత వివాదానికి పరిష్కారం వెతకాలని.. విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయొద్దని తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణని ఆగస్టు 5వ తేదీకి వాయిదా వేసింది. నీట్ పరీక్ష రాయడానికి ముందు వరుసగా నాలుగేళ్లు తెలంగాణలో చదివితేనే స్థానికత వర్తిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు విధించింది. ఈ నిబంధనలు చెల్లవంటూ తెలంగాణ హైకోర్టు గతేడాది తీర్పు వెల్లడిరచింది. హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం సవాలు చేసింది. గతేడాది మాత్రం పిటీషనర్లకు ప్రభుత్వం మినహాయింపు ఇచ్చింది. ఈ ఏడాది తమకు కూడా స్థానికత నిబంధనల నుంచి మినహాయింపు ఇవ్వాలంటూ సుప్రీంకోర్టులో విద్యార్థులు పిటిషన్లు దాఖలు చేశారు. తెలంగాణలో పుట్టి పదో తరగతి వరకు చదివినా స్థానిక కోటా దక్కడం లేదని పిటీ–షన్‌లో పేర్కొన్నారు విద్యార్థులు. 11, 12వ తరగతులు చదవని కారణంగా నీట్‌లో స్థానిక కోటా దక్కక నష్టపోతున్నామని తెలంగాణ విద్యార్థులు సుప్రీంకోర్టుకి వివరించారు. ఈ మేరకు సమస్యకు పరిష్కారం చూపాలని, విద్యార్థులను ఇబ్బందులు పెట్టొద్దంటూ తెలంగాణ ప్రభుత్వానికి ఉన్నత న్యాయస్థానం సూచిస్తూ విచారణ వాయిదా వేసింది.

## నటుడు రానాకు ఈడీ మరోమారు నోటీసులు

**హైదరాబాద్, నినాదం:**



ఇడి రానాకు మరోసారి నోటీసులు జారీ చేసింది. ఆగస్టు 11వ తేదీన విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొంది. కాగా, రానాతో పాటు నటులు ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి లకు కూడా ఇడి నోటీసులు ఇచ్చింది. ప్రకాశ్ రాజ్ జూలై 30న, విజయ్ ఆగస్టు 6న, లక్ష్మి ఆగస్టు 13న విచారణకు రావాలని స్పష్టం చేసింది. బెట్టింగ్ యాప్‌ల కేసులో విచారణకు హాజరయ్యేందుకు గడువు కావాలంటూ సినీ నటుడు రానా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ను కోరిన సంగతి తెలిసిందే. బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు నిర్వాహకులు ఇచ్చిన పారితోషికానికి సంబంధించి మనీలాండరింగ్ జరిగిందనే అనుమానంతో ఈడీ దర్యాప్తు చేస్తోంది. బుధవారం రానా ఈడీ ఎదుట హాజరుకావాల్సి ఉంది. ముందస్తు కార్యక్రమాలు, షూటింగ్‌ల వల్ల బుధవారం విచారణకు హాజరు కాలేనని, తనకు కొంత గడువు కావాలని రానా.. ఈడీని కోరారు. ఆయన చేసిన అభ్యర్థనపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు స్పందించారు. ఆగస్టు 11న కచ్చితంగా విచారణకు రావాలంటూ తెలిపారు. మరోవైపు సినీ నటు–లు ప్రకాశ్‌రాజ్ ఈ నెల 30న, విజయ్‌దేవరకొండ ఆగస్టు 6న, మంచులక్ష్మి ఆగస్టు 13 తేదీల్లో విచారణ నిమిత్తం తమ ఎదుట హాజరుకావాలంటూ ఈడీ అధికారులు ఇప్పటికే తమ నోటీసుల్లో పేర్కొన్నారు. ఇంకా పలువురు సెలెబ్రిటీలు, యూట్యూబర్లకు నోటీ–సులు జారీ చేసి విచారించనున్నారు. రాష్ట్రంలో బెట్టింగ్ యాప్‌ల కారణంగా అనేకమంది అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడిన నేపథ్యంలో వివిధ పోలీస్ స్టేషన్లలో ఆయా యాప్‌లపై కేసులు నమోదయ్యాయి. వీటన్నింటినీ కలిపి విచారించే ఉద్దేశంతో ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు– చేసింది. ప్రస్తుతం ఈ అంశంపై సిట్ విచారణ జరుపుతుండగా... మరోవైపు ఇదే కేసులో నిధుల మళ్లింపుపై ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం గమనార్హం.

## హైదరాబాద్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత

**హైదరాబాద్, నినాదం:**

హైదరాబాద్‌లో మరోసారి పోలీసులు భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు. డ్రగ్ విక్రయిస్తున్న తొమ్మిది మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. కొకైన్ సరఫరా చేస్తున్న ఆరుగురు, మెఫిడ్రీన్ సరఫరా చేస్తున్న ముగ్గురిని అరెస్టు చేశారు. హైదరాబాద్ సిపి సివి ఆనంద్ మీడియాతో మాట్లాడారు... ప్రేమ్ ఉపాధ్యాయ్ అనే వినియోగదారుడిని పట్టుకోవడంతోనే డ్రగ్ ముఠాగుట్టు రట్టు అయిందని, నిందితుల నుంచి మొత్తం రూ.69 లక్షల విలువైన డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. డ్రగ్స్ కేసులో రవి వర్మ, సచిన్ అనే ఇద్దరు కీలక వ్యక్తులను పట్టుకున్నామని, ఈ ఇద్దరి నుంచి కీలకమైన సమాచారం సేకరించామన్నారు. రవివర్మకు ముంబయికి చెందిన ముఠాతో సంబంధాలు ఉన్నాయని, ముంబయిలో వాహిద్ అనే వ్యక్తికి విదేశాల నుంచి కొకైన్ వస్తుందని, ముంబయిలోని వాహిత్ నుంచి నిందితులు హైదరాబాద్‌కు డ్రగ్స్ తీసుకవస్తున్నారని ఆనంద్ పేర్కొన్నారు. నిందితుల నుంచి 286 గ్రాముల కొకైన్, 11 గ్రాముల ఎక్స్‌టసీ, తుపాకీ, 12 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ కేసు వివరాలను సీపీ సీవీ ఆనంద్ వెల్లడిరచారు.కాటేదాన్‌లో డ్రగ్స్ దందా చేస్తున్న రాజస్థాన్‌కు చెందిన పవన్ భాటీ–ని కూడా అరెస్ట్ చేశాం. హేమ్‌సింగ్ అనే మరో వ్యక్తితో కలిసి పవన్ భాటీ– డ్రగ్స్ విక్రయిస్తున్నాడు. నిందితులు ముందు జాగ్రత్తగా రివాల్వర్, బుల్లెట్లు– కూడా కొనుగోలు చేశారని సీపీ వివరించారు.

## ఆపరేషన్ సిందూర్‌పై 29న చర్చ

**న్యూఢిల్లీ, నినాదం:**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను కుదిపేస్తున్న పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ అంశాలపై జులై 29న ఉభయ సభల్లో సుదీర్ఘంగా చర్చ జరగనున్నట్టు తెలుస్తోంది. లోక్‌సభలో 16 గంటలు, రాజ్యసభలో 9 గంటల పాటు– దీనిపై ఎంపీలు మాట్లాడనున్నట్టు– ఆంగ్లమీడియా కథనాలు వెల్లడిరచాయి. బుధవారం జరిగిన పార్లమెంట్ బిజినెస్ అడ్వైజరీ కమిటీ–(బీఏసీ ) సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. జమ్ము కశ్మీర్ లోని పహల్గాంలో ఈ ఏడాది ఏప్రిల్‌లో ఉగ్రదాడి జరగ్గా, ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. పాకిస్థాన్, పీవోకే లోని ఉగ్రశిబిరాలే లక్షంగా మెరుపు దాడులు చేసింది. అత్యంత కచ్చితత్వంలో కీలక ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది.దీనికి ప్రతిగా పాకిస్థాన్ కూడా భారత్ పైకి డ్రోన్లు, క్షిపణలు పంపించింది. దీంతో ఇరుదేశాల మధ్య కొన్ని రోజుల పాటు– భీకర ఘర్షణ వాతావరణం నెలకొంది. అనంతరం పాక్ అభ్యర్థన మేరకు భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది.అయితే ఈ రెండు దేశాల మధ్య యుద్ధాన్ని తానే ముగించానంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పదేపదే ప్రకటించుకుంటు–న్నారు. దీంతో అగ్రరాజ్య ఆరోపణలపై పార్లమెంట్ సమావేశాల్లో చర్చ జరపాలని కాంగ్రెస్‌సహా విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ట్రంప్ వ్యాఖ్యలు, పహల్గాం దాడి వెనుక నిఘా వైఫల్యం వంటి ఆరోపణలపై భారత ప్రధాని నరేంద్రమోడీ సమాధానం చెప్పాలని పట్టు–బడుతున్నాయి. విపక్షాల నిరసనలతో పార్లమెంట్ కార్యకలాపాలకు అంతరాయం కలుగుతోంది. ఈ నేపథ్యంలో దీనిపై చర్చకు తాజాగా తేదీని నిర్ణయించారు. ప్రస్తుతం ప్రధాని మోడీ విదేశీ పర్యటనకు వెళ్లారు. జులై 29న లోక్‌సభలో జరిగే చర్చలో ప్రధాని పాల్గొనే అవకాశాలు ఉన్నట్టు– తెలుస్తోంది.

# జోరు వాన



**మొదటిపేజీ తరువాయి**

బుధవారం సైతం ములుగు జిల్లాలోని వాజేడు, కన్నాయి గూడెం, ఏటూరునాగారం, తాడ్వాయి, గోవిందరావుపేట, వెంకటాపూర్, ములుగు, మల్లంపల్లి మండలంలో జోరువాన కురుస్తునే ఉంది. భారీ వరద ప్రవాహంతో బోగతాజలపాతాన్ని అధికారులు తాత్కాలికంగా క్లోజ్ చేశారు. జలపాతం సందర్శనకు పర్యాటకులకు అనుమతించడం లేదు. అలాగే జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండడంతో టేకుమట్ల మండలం బుర్నపల్లి కిష్టంపేట గ్రామాల మధ్య మానేరు వాగు తెగి రాకపోకలు నిలిచిపోయాయి. అటవీ గ్రామాల్లోని వాగులు ఉప్పొంగుతుండటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉంది. గోదావరినదిలోకి బారీగా వరద నీరు వస్తుండటంతో మేడిగడ్డ ప్రాజెక్టులోకి బారీగా నీరు చేరుతోంది. మహాదేవ్‌పూర్ మండలం కాళేశ్వరం వద్ద గోదావరి నది ఉదృతంగా ప్రవహిస్తోంది. బారీ వర్షాలు కురుస్తుండటం వాగులు వంకలు ఉప్పొంగుతుండటంతో అధికారులు అప్రమత్తమవుతున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తూ వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

### వర్షాలు..వరదలపై అప్రమత్తంగా ఉండాలే : మంత్రి సీతక్క

రాష్ట్ర వ్యాప్తంగా బారీ వర్షాలు కురుస్తున్న క్రమంలో వాగులు, వంకలు ఉప్పొంగి వరదలు వచ్చే అవకాశం ఉందని ఈ క్రమంలో అధికార యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క. అన్నారు. గురువారం ములుగు జిల్లా పసర, తాడ్వాయి మధ్యలో ఉన్న జలగలంచ గుండ్ల వాగు వరద ఉదృతిని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. బారీ వర్షాలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ వరదలపై అప్రమత్తం చేయాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చే ఏర్పాట్లు చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు.

### జలపాతాల సందర్శనకు బ్రేక్

ములుగు జిల్లావ్యాప్తంగా ఉన్న జలపాతాల సందర్శనకు బ్రేక్ పడింది. ముత్యందర, కొంగల, మామిడిలోద్ది, కృష్ణపురం జలపాతాలు పర్యాటకుల భద్రతా కారణాల దృష్ట్యా మూసి వేస్తున్నట్లు జిల్లా ఆటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ తెలిపారు. జలపాతాలు సందర్శించే తేదీలను అంతవరకు సందర్శకులు రావద్దని ఆయన సూచించారు.

# దత్తాత్రేయను ఉప రాష్ట్రపతి చేయాలి

**న్యూఢిల్లీ,జూలై23(నినాదం):**

బిజెపికి చిత్తశుద్ధి ఉంటే బండారు దత్తాత్రేయను ఉప రాష్ట్రపతిని చేయాలని సిఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీఅయిన స్థానంలో బిసి అయిన దత్తాత్రేయకు ఛాన్స్ ఇవ్వాలని అన్నారు. ఢల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఓబీసీలకు న్యాయం చేయాలని భాజపాని కోరుతున్నానని అన్నారు. కేంద్ర పదవుల్లో తెలంగాణకు, బీసీలకు అన్యాయం జరుగుతోందన్నారు. గతంలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బీసీ నేతను తొలగించారు. ఇప్పటికే దత్తాత్రేయను గవర్నర్ పదవి నుంచి తొలగించారు. బీసీ అయిన దత్తాత్రేయను ఉపరాష్ట్రపతిని చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎంతో పార్లమెంటరీ అనుభవం ఉన్న నేతగా దత్తాత్రేయకు పేరుందన్నారు. ఆయన సమర్థుడైన నేత అని, తెలంగాణకు చెందిన బిసి నేతగా ఆయనకు అవకాశం ఇవ్వాలని అన్నారు. ఇకపోతే కులగణన సర్వేలో వ్యక్తుల వ్యక్తిగత వివరాలను వెల్లడిరచలేదు. 3.99 శాతం మంది తమకు ఏ కులం లేదని చెప్పారు. స్వతంత్ర నిపుణుల కమిటీ– ఇచ్చిన నివేదిక ప్రకారమే మేం ముందుకెళ్తున్నాం. బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవాలని కుట్ర చేస్తున్నవారే సందేహాలు లేవనెత్తుతున్నారు. కులగణన సర్వే డేటా కావాలంటే ఆయా పార్టీల ముందు, అసెంబ్లీలో ప్రవేశపెడతాం అని సిఎం అన్నారు. మేం కల్పించే రిజర్వేషన్లలో మతం ప్రస్తావనే లేదు. ముస్లింల పేరుతో మరోసారి భావోద్వేగ రాజకీయాలు చేయాలని భాజపా చూస్తోంది. మూడు రైతు వ్యతిరేక చట్టాల విషయంలో ఏం జరిగిందో అందరూ చూశారు. రైతు చట్టాల రద్దు స్ఫూర్తిగా బీసీ రిజర్వేషన్ల చట్టం ఆమోదం కోసం పోరాడుతాం అన్నారు. 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో 50శాతం నిబంధన దాటిపోయింది. దాని విషయంలో అడ్డురాని నిబంధన బీసీల విషయంలో ఎందుకు వస్తోందని సిఎం ప్రశ్నించారు. జగదీప్ ధన్కడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవి కోసం త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. అందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే కసరత్తు మొదలుపెట్టింది. ఈ అంశంపై తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు.జగదీప్ ధన్కడ్ రాజీనామా బాధాకరమన్నారు. ఉపరాష్ట్రపతి పదవి తెలంగాణకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో ఉన్న వెంకయ్య నాయుడును వెనక్కి పంపించారన్నారు. ఎన్డీయే తెలంగాణలో ఉన్న బీసీలకు అన్యాయం చేసిందని.. ఎన్డీఏ దత్తాత్రేయ, బండి సంజయ్‌ల గొంతు కోసిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉపరాష్ట్రపతి పదవి దత్తాత్రేయకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలకు ఆత్మగౌరవం నిలబెట్టాలన్నారు. 2029 లో పార్లమెంట్ ఎన్నికలకు ఓబీసీ ఇరిర్వేషన్లు లిట్మస్ టెస్ట్ అవుతాయి. ఓబీసీలకు న్యాయం చెయ్యడానికి బీజేపీ సర్కార్ సిద్ధంగా లేదు. ఏ బిల్లు పంపినా క్లారిఫికేషన్ అడుగుతారు.. రిజర్వేషన్ల బిల్ పై క్లారిటీ– అడిగారు. వాళ్ళు అడిగిన దానికి క్లారిటీ ఇచ్చామని సీఎం తెలిపారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో బీజేపీ వ్యవహరిస్తోన్న తీరుపై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో బీజేపీ ద్వంద వైఖరి అవలబిస్తోందని.. అసెంబ్లీలో బిల్లుకు ఆమోదం తెలిపి.. పార్లమెంట్‌లో అడ్డుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లపై బిల్లులపై బీజేపీ తెలంగాణ చీఫ్ రామచందర్ రావు వితండవాదం చేస్తున్నారని విమర్శిస్తున్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మీరు ఇచ్చిన హామీని మీరే అమలు చేసుకోవాలని ఆయన అంటు–న్నారు.. కానీ కాంగ్రెస్‌కు ఓ రాజ్యాంగం, బీజేపీకి ఓ రాజ్యాంగం ఉండదని చురకలంటించారు. బీజేపీ నేతలు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్లలో ముస్లిం కోటా తొలగిస్తే బీసీ బిల్లులకు మద్దతిస్తామని కేంద్రమంత్రులు అంటున్నారు. మరీ మహారాష్ట్ర, ప్రధాని మోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో ఎప్పటి నుంచో బీసీ రిజర్వేషన్లలోనే ముస్లింలకు కోటా ఉందన్నారు. దమ్ముంటే అక్కడ తొలగించి.. తర్వాత తెలంగాణ గురించి మాట్లాడాలని సవాల్ విసిరారు. బీజేపీ వైఖరి ముస్లిం కోటాను అడ్డుకునే కుట్రగానే మేం భావిస్తున్నామన్నారు. బీసీ బిల్లులకు ఆమోదం తెలపకుండా సాకులు వెతుకుతున్నారని.. ముస్లిం కోటాను అడ్డంపెట్టి బీజేపీ నేతలను బీసీ బిల్లులను అడ్డుకుంటున్నారని విమర్శించారు. కేంద్రం బీసీ బిల్లులు ఆమోదించేలా విపక్షాన్నింటినీ ఏకం చేస్తామన్నారు.



### మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేవు

తెలంగాణ ప్రభుత్వం పంపిన బిసి రిజర్వేషన్ల బిల్ ఆమోదించకుండా కేంద్రం ఆలస్యం చేస్తున్నదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్య ఉపాధి అంశాలతో పాటు, స్థానిక సంస్థల రిజర్వేషన్ల రెండు బిల్లులను ఆమోదించడం లేదన్నారు. బుధవారం ఢల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రం బిల్లును ఆమోదించకపోతే, ఒత్తిడి తెచ్చేందుకు మా వ్యూహం మాకుందని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేవని.. మతాలు ప్రాతిపదిక కాదన్నారు. వెనుకబాటు తనమే తమ ప్రాతిపదిక అని స్పష్టం చేశారు. గురువారం ఉదయం మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలను కలుస్తామని తెలిపారు.. సర్వే వివరాలు వివరిస్తామని స్పష్టం చేశారు. తమ తరఫున పార్లమెంట్ లో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరతమన్నారు. అలాగే సర్వే కోసం జరిగిన పక్రియ పై కాంగ్రెస్ ఎంపీలకు వివరిస్తామని వెల్లడిరచారు. జనగణనలో కులగణన చేర్చాలని.. జనగణనలో కులగణన ఎలా చేయొచ్చు.. దేశానికి తెలంగాణ మోడల్‌గా నిలిచిందో వివరిస్తామన్నారు. తాము చేసిన సర్వే దేశానికి రోల్ మోడల్ అని చెప్పారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి తమ కార్యాచరణ సిద్ధం చేశామని వెల్లడిరచారు. కేంద్రం రిజర్వేషన్లను ఆమోదించాలని.. అందుకే కేంద్రం పై ఒత్తిడి తేవాలన్నారు. అవసరం అయితే కూటమి నేతలను కూడా కలుస్తామని చెప్పారు. సోషల్ జస్టిస్‌కు అందరూ సహకరించా లని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. గుజరాత్, యూపీ, మహారాష్ట్రలో ముస్లింలకు రిజర్వేషన్లు ఉన్నాయి. అక్కడ ముస్లిం రిజర్వేషన్లు తొలగించి బీజేపీ నేతలు తెలంగాణ గురించి మాట్లాడాలి. బీజేపీ నేతలు వితండ వాదం చేస్తున్నారు. ఒక ఇంటర్వ్యూలో ముస్లిం రిజర్వేషన్లు అమలు చేస్తాం అని అమిత్ షా అన్నారు. ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారా..? కేంద్రం తక్షణమే బిల్లును ఆమోదించాలి. సర్వేను శాసన సభలో ప్రవేశ పెట్టి పూర్తి స్థాయిలో చర్చకు అవకాశం ఇచ్చాం. వ్యక్తుల వ్యక్తిగత వివరాలను బహిరంగ పరచలేదు. 3.9 శాతం ప్రజలు తమకు ఏ కులం లేదని డిక్లేర్ చేశారు. ఎక్స్పర్ట్స్ కమిటీ– ఇచ్చిన రిపోర్ట్ ను రోడ్ పై పెట్టలేం. ఫస్ట్ క్యాబినెట్ ముందు పెట్టాలి. శాసన సభలో ప్రశ్నిస్తే.. సమాధానం చెప్తాం. అడిగిన వివరాలు ఇస్తాం. పబ్లిక్ డొమైన్ లో పెట్టేటప్పుడు.. అన్ని న్యాయపరమైన అంశాలను పరిశీలిస్తాం. క్యాబినెట్‌లో చర్చించి, శాసన సభలో ప్రవేశపెడతాం. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేవు. మతాలు ప్రాతిపదిక కాదు. బీజేపీ తొండి వాదన చేస్తోంది. తమ దగ్గర రీసెర్చ్ అండ్ అనాలసిస్ వివరాలు ఉన్నాయని సిఎం వివరించారు.

## భారత్- పాక్ కాల్పులపై ట్రంప్ వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, నినాదం:**

భారత్ –పాక్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 25 సార్లు చెప్పారని, దీనిపై కేంద్రం వివరణ ఇవ్వాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. పార్లమెంట్ ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన వ్యాఖ్యానించారు. కేంద్రం ఏమని చెబుతుంది. ట్రంప్ కాల్పుల విరమణ చేయించారనా ? కానీ అలా చెప్పలేరు. అయినా అదే నిజం. ఇది కేవలం కాల్పుల విరమణ వరకే కాదు. మనం చర్చించాల్సిన చాలా పెద్ద సమస్యలు ఉన్నాయి. కాల్పుల విరమణ చేయించినట్టు 25 సార్లు ట్రంప్ చెప్పారు. అసలు ట్రంప్ ఎవరు ? అది ఆయన పనికాదు. ప్రధాని సమాధానం ఇవ్వడం లేదు. అది వాస్తవం అని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. భారత్‌పాక్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించామని మంగళవారం కూడా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రకటించారు. ఈ ఘర్షణలో ఐదు విమానాలు కూలిపోయినట్టు చెప్పారు. కాకపోతే.. ఏ దేశానివో మాత్రం వెల్లడిరచలేదు. ఈ ఘర్షణ అణుయుద్ధం వరకు వెళ్లేదన్నారు. రెండు వైపులా యుద్ధ విమానాలు కూలిపోయినట్టు– పేర్కొన్నారు. మరోవైపు ఇటీవల జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌డోభాల్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ భారత్ వైపు నష్టం జరిగినట్టు– కనీసం ఓ గాజు పెంకునైనా చూపించాలని సవాల్ చేయడం గమనార్హం.

# నక్షా లేని గ్రామాలకు తుదిరూపు

**హైదరాబాద్, నినాదం:**

దశాబ్దాలుగా రాష్ట్రంలో నక్షా లేని 413 గ్రామాలకు గాను ఐదు గ్రామాలలో ప్రయోగాత్మకంగా చేపట్టిన రీసర్వేను విజయవంతంగా పూర్తిచేశామని వీలైనంత త్వరితగతిన ఆ ఐదు గ్రామాల్లో సర్వే బౌండరీస్ యాక్ట్ ప్రకారం నక్షా మ్యాప్ నకు తుదిరూపునిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడిరచారు. బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో రీసర్వేపై ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి శేషాద్రి, రెవెన్యూ శాఖ కార్యదర్శి వి. లోకేష్ కుమార్, సర్వే ల్యాండ్‌సెటిల్ మెంట్ కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిజాం కాలం నుంచి 413 గ్రామాలకు నక్షాలు లేవని గత ప్రభుత్వం పది సంవత్సరాలలో ఈ గ్రామాలను గాలికి వదిలేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం దీనికి పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో ప్రయోగాత్మకంగా మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సలార్ నగర్, జగిత్యాల్ జిల్లా భీర్పూర్ మండలం కొమ్మనాపల్లి , ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమడ, ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురు, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండలం షాహిద్ నగర్ గ్రామాల్లో డ్రోన్ /ఏరియల్ మరియు ప్యూర్ గ్రౌండ్ ట్రూతింగ్ రోవర్ పద్ధతుల్లో సర్వే నిర్వహించామని తెలిపారు. నిబంధనల ప్రకారం భూ యజమానులకు నోటీసుల జారీ చేయడం, గ్రామ సభలు నిర్వహించి యజమానుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని ప్రతి ఒక్కరి భూములకు సర్వే హద్దులను ఖరారు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడిరచారు. ఈ ఐదు గ్రామాల్లో ఎదురైన అనుభవాలను దృష్టిలోపెట్టు–కొని మిగిలిన గ్రామాల్లో కూడా రీసర్వే నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు– చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల మనోభావాలు, ఆలోచనలకు అనుగుణంగా వారు సంతృప్తి చెందేవిధంగా నక్షా మ్యాప్ ఉండాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఏం చేసినా అంతిమంగా సామాన్య ప్రజలు, రైతుల సంతోషమే ప్రధానమన్నారు. భూములు అమ్మకం, కొనుగోలు సందర్భంలో హద్దులతో కూడిన సర్వే మ్యాప్ ను ఖచ్చితంగా జత పరచాలని అలాగే దేశంలో ప్రతి పౌరుడికి ఆధార్ నెంబర్ ఎలా ఉంటుందో భూములకు కూడా భూదార్ నెంబర్ కేటాయించాలని భూభారతి చట్టంలో స్పష్టం చేయడం జరిగిందని ఈ ఐదు గ్రామాలలో ఈ రెండు అంశాలను అమలు చేయాలన్న ఆలోచన చేస్తున్నామన్నారు.

# పరిశ్రమలు రావాలి.. ఉపాధి దక్కాలి

**హైదరాబాద్,జూలై23(నినాదం):**

తెలంగాణకు కొత్త పరిశ్రమలు రావాలి. ఇక్కడి యువతకు ఉపాధి దక్కాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సీఐఐ, ఫిక్కీ, ఎఫ్ టీసీసీఐ, ఎలీప్, టిఫ్, టాప్మా, టీఎస్ టీఎంఏ తదితర పారిశ్రామిక సంఘాల ప్రతినిధులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. 'తెలంగాణ పురోగతిలో భాగస్వామ్యమవుతున్న పారిశ్రామికవేత్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటాం. చట్టాలు, నిబంధనల పేరిట వారిని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశం మాకు లేదు. రాష్ట్రంలోని ప్రతి పరిశ్రమను కాపాడుకుంటాం. ముఖ్యంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న ఎంఎస్‌ఎంఈ రంగానికి అండగా ఉంటాం. అలాగే... కార్మికుల ప్రయోజనాలను కాపాడుతాం' అని వివరించారు. 'గత ప్రభుత్వం మాదిరిగా ఏకపక్షంగా వ్యవహరించం. మాది అందర్నీ కలుపుకుని పోయే ప్రభుత్వం. రాష్ట్రాభివృద్ధి కోసం అందరి సలహాలు, సూచనలు స్వీకరిస్తాం. వాటిని ఆచరణలో పెడతాం. పారిశ్రామికాభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ ప్రయాణంలో పరిశ్రమలను భాగస్వామ్యం చేయాలని నిర్ణయించాం. అందుకే... పలు పారిశ్రామిక సంఘాల ప్రతినిధులతో సమావేశమై రాబోయే రోజుల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై మేధో మథనం చేశాం' అని పేర్కొన్నారు. 'పారిశ్రామికాభివృద్ధిలో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా మారింది. ఏడాదిన్నర వ్యవధిలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రానికి కొత్తగా రూ.3 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను తీసుకొచ్చాం. ప్రైవేట్ రంగంలో లక్ష మందికి పైగా ఉపాధి కల్పించాం. అయినా... రాష్ట్రం నుంచి పరిశ్రమలు తరలి వెళ్లిపోతున్నాయంటూ బీఆర్‌ఎస్, బీజేపీ మాపై దుష్ప్రచారం చేస్తుంది' అని కొత్తగా రాష్ట్రానికొచ్చిన పెట్టుబడుల గురించి సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులకు వివరించారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి తీసుకుం



టున్న చర్యలపై అవగాహన కల్పించారు. సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో తెలంగాణ మినమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ ఛైర్మన్ బి.జనక్ ప్రసాద్, ఐటీ, పరిశ్రమల శాఖ స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, కార్మిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు సమీవుద్దీన్, రాజీవ్ వెంకటరమణ, రాంచంద్రారావు, శేఖర్ రెడ్డి, జయదేవ్, రాజీవ్, సుజాత, రమాదేవి, సుధీర్ రెడ్డి, సునీల్, గౌతమ్, అరుణ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

**దివ్యశక్తి లిమిటెడ్**
(ఇంతకుముందు దివ్యశక్తి గ్రానైట్స్ లిమిటెడ్‌గా పిలువబడేది)
దివ్యశక్తి కాంప్లెక్స్, ఫ్లాట్ నెం.లు 301-304, 3వ అంతస్తు, 7-1-58, అమీర్‌పేట్, హైదరాబాద్-500 016. ఇండియా
CIN NO: L99999TG1991PLC012764

**నోటీసు**

ఈ నోటీసు ద్వారా తెలియజేయడమేమనగా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (LODR) రెగ్యులేషన్స్, 2015 లోని రెగ్యులేషన్స్ 33ని రిఫర్ చేసి పరిశీలిస్తూ 30 జూన్ 2025 తో త్రైమాసికపు ముగింపునకు సంబంధించి ఆడిట్ కాని ఆర్థిక ఫలితాలను ఆమోదించి మరియు రికార్డు చేయుటకు కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశము కంపెనీ రిజిస్టర్ కార్యాలయము, 7-1-58, దివ్య శక్తి కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్-500016, తెలంగాణ వద్ద తేది : 01.08.2025న ఉ.10.30 గం.లకు నిర్వహించబడునని నిర్ధారించడమైనది.

దివ్యశక్తి లిమిటెడ్ తరఫున
సం/- (ఎన్. హరి హర ప్రసాద్)
మేనేజింగ్ డైరెక్టర్
DIN 00354715

ప్రదేశము: హైదరాబాద్
తేది: 23.07.2025



**IN THE COURT OF THE HON'BLE III SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT, AT: SECUNDERABAD**

**O.S.NO 344 OF 2025**

**BETWEEN:**
S.Swarnalatha @ Chivukula Swarnalatha and another ....Plaintiffs

**AND**

1.The Tahsildar Addagutta, Secunderabad.
2.All concerned ...Defendants

To,
All concerned
Please take notice that the plaintiffs have filed the above suit for declarationof legal heirs, vide O.S.No.344 of 2025 against the Defendants to declare them as L.Rs of Late. Chivukula Chandrasekhar Shastry, the same is posted for your appearance on 28.08.2025. Enter your appearance on 28.08.2025 at 10.30 a.m either in person or through your counsel failing which the matter would be decided exparte.

**(BY ORDER OF THE HONBLE COURT)**
Sd/-
**M/s T.DHARMA RAO,**
ADVOCATE
Address: Plot No.10, Karkhana Main Road, Opp: Renova Soumya Cancer Centre, 1st Floor, Near Karkhana New Police Station, Karkhana, Secunderabad. 500009.
Mobile No.9912838987



**IN THE COURT OF HON'BLE PRL. SENIOR CIVIL JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT: KUSHAIGUDA**
O.S. No. 470 OF 2025

**BETWEEN:**
1. Anubhav Gupta S/o Anil Kumar Gupta Aged about: 35 years, Occ: Pvt Empt,
2. Akshita Gupta D/o Anubhav Gupta Aged 2years being minor represented by Her Father/guardian Anubhav Gupta (Plaintiff No.1 herein)
Both R/o HIG Flat in Block C8, Flat No.404, House No. 12-12C8-404, Samskruthi Town Ship, A.P Housing Board, Pocharam Village, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District, Telangana-501301.
Also at:
H.No.119, Sanajy Gandhi Nagar, Naubasta, Kanpur Nagar, Utter Pradesh-208021.
Also at:
H.No. 12/261, Gwaltoki, Kanpur Nagar, Utter Pradesh-208021 **-- Plaintiff**

**AND**

1. The Tahsildar, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District.
2. All concerned **-- Defendants**

**TO**
**All concerned --- Defendant No. 2**
Please take notice that the above suit is filed by the plaintiffs to declare them as legal heirs of **Late AKANKSHA GUPTA**. in respect of One HIG Flat in Block No.C-8, Flat No.404, in 4th Floor, House No. 12-12C8-404, PTIN NO.1228307193, Sanskruthi Township, A.P. Housing Board's Singapore class Township at Pocharam, admeasuring 1400.00 Sq.Feet., or 130.00 Sq. Mtrs., in Survey Nos.2 Part & 10 Part of Pocharam Village with the Undivided share Of land of 49.70 Sq. Yds., out of total block area, Situated at Pocharam Village, Ghatkesar Mandal, Under Pocharam Municipality, Medchal-Malkajgiri Dist., Under SRO Narapally and the same is posted on 12-08-2025, if any person/s having any objection / claims kindly appear either in person or through an advocate in the above said court at 10-30 a.m. on the above said date, as otherwise the matter will be decided accordingly.

**// By Order of Court//**
**S. RAJASEKHAR REDDY**
ADVOCATE,
H.No.42-593/3, Plot No.1 Part, Green Hills Colony, Moula-ali, Hyderabad – 040.
9963038686



IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTAT: HYDERABAD
O.S.No. 2732 OF 2025

Between:-
**1. Mrs. Ganga Bhavani Bommareddy,** W/o Late Mr. Bommareddy Kesava Reddy, Age 74 years, Occ: Business, R/o B-109, Madhura Nagar, S R Nagar, Hyderabad — 38, T.S, India.
**2. Mr. Kishore Kumar Bommareddy,** S/o. Late Mr. Bommareddy Kesava Reddy, Age 55 years, Occ: Business, R/o. B-109, Madhura Nagar, S R Nagar, Hyderabad — 38, T.S, India.
**3. Mr. Bommareddy Ravi Chandra,** S/o Late Mr. Bommareddy Kesava Reddy, Age 54 years, Occ: Business, R/o B-109, Madhura Nagar, S R Nagar, Hyderabad — 38, T.S, India.
Plaintiff No. 1 and 2, are Rep by GPA Holder Mr. Bommareddy Ravi Chandra, S/o. Late Mr. Bommareddy Kesava Reddy, Age 54 years, Occ: Business, R/o B-109, Madhura Nagar, S R Nagar, Hyderabad — 38, T.S, India.
,..Plaintiffs/Petitioners

**AND**

**1. The Tahsildhar,** Khairtabad Mandal Revenue Office Khairtabad, Hyderabad, Telangana 500004, India.
..Defendant No.1 /Respondent No.1
**2. All Concern**
...Defendant No.2/Respondent No.2

To,
ALL CONCERN
Please take the Notice that in O.S. No. 2732 of 2025 on the file of the Hon'ble XXI Junior Civil Judge, City Civil Court At Hyderabad. This is to inform that All Concern i.e., the general public (Defendant No.2) that the plaintiffs have filed the above suit for declaring themselves and obtaining the Legal Heirs status of Late Mr. B Keshava Reddy expired on 19-06-2003. Any person having any objection may appear before the above Honorable Court on **07-08-2025 at 10.30 am** either in person or through your counsel with material papers if any.

**(BY ORDER OF THE COURT)**
N. VIMAL KUMAR JAIN Advocate
Off: 3-4-218, Kachiguda, Hyderabad.
**Mobile: 09396537756**


# పేద ముస్లిం ప్రజల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి

## అర్హులైన ముస్లిం పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు జారీ
## ఖబరస్తాన్ లో మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి
## ముస్లిం మైనారిటీ సోదరుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రి తుమ్మల




**ఖమ్మం, జులై 23(నినాదం ):**
పేద ముస్లిం ప్రజల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.ఖమ్మం నగరంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ముస్లిం మైనారిటీ సోదరుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం నగరానికి 4 పక్కల 4 ఖబరస్తాన్ లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఏర్పడిన వెంటనే స్థానిక కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశామని, గత కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ హయాంలో ఖబరస్తాన్ ల ఏర్పాటుకు కృషి చేసి భూమి కేటాయించడంలో కీలకపాత్ర పోషించారని మంత్రి ప్రశంసిస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం నగరంలో అవసరమైన చోట ఇతరులకు ఇబ్బంది కలగకుండా ఖబరస్తాన్ ఏర్పాటుకు స్థలం కేటాయింపు చేయాలని మంత్రి అదనపు కలెక్టర్ కు సూచించారు. ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్న ఖబరస్తాన్ లకు కాంపౌండ్ వాల్, షెడ్, బోర్ వెల్ ఇతర మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తే అవసరమైన నిధులను పూర్తి స్థాయిలో మంజూరు చేస్తామని మంత్రి ప్రకటించారు. గతంలో ఫైర్ స్టేషన్ వద్ద కోటి రూపాయలు ఖర్చు చేసి షాది ఖానా నిర్మించామని, ప్రస్తుతం ఆ షాదీ ఖానా మరమ్మతులకు నిధులు కేటాయించామని, ఆ పనులు పూర్తి చేసి హజ్ హౌస్ క్రింద, ముస్లిం కమ్యూనిటీ మీటింగ్ హాల్ గా వినియోగించాలని మంత్రి తెలిపారు. గతంలో రెండు షాదిఖానాల నిర్మాణానికి రెండు కోట్లు చొప్పున 4 కోట్ల రూపాయలు మంజూరు చేసామని మంత్రి గుర్తు చేశారు. ముస్లిం మత పెద్దలందరూ కూర్చుని, అనువైన స్థలం చూపిస్తే షాదిఖానా నిర్మాణం చేపిస్తానని మంత్రి అన్నారు. లక్షల ఎకరాలలో ఉన్న వక్ఫ్ బోర్డు ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడుతూ ముస్లింల అభివృద్ధికి వినియోగించేలా ప్రభుత్వం నుంచి కార్యాచరణ చేపడతామని అన్నారు. నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ పథకాల లబ్ధిదారులలో 10 శాతం తప్పనిసరిగా ముస్లింలు ఉండాలని అన్నారు.గుడిసెలో ఉండే ప్రతి పేద కుటుంబానికి తప్పనిసరిగా ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద 50 శాతం పేద ముస్లిం యువతకే అవకాశం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా మాట్లాడుతూ ఎల్.బీ. నగర్, ఖానాపురం, కొత్తగూడెం ప్రాంతాలలో 2 ఎకరాల చొప్పున మొత్తం 6 ఎకరాలు ఖబరస్తాన్ ఏర్పాటుకు కేటాయించడం జరిగిందని, 12 కోట్ల రూపాయల విలువ గల భూమి కేటాయించడంలో మంత్రి కీలక పాత్ర పోషించారని అన్నారు. ఖబరస్తాన్ లో ఒక షట్టర్, బోర్ సౌకర్యం ఏర్పాటు చేయాలని డిప్యూటీ మేయర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పురంధర్, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ముస్లిం ప్రతినిధులు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# కనీస విద్యా ప్రమాణాలు అందేలా కృషి

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి
## ఎరువుల కొరత రాకుండా కట్టుదిట్టమైన చర్యలు
## పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**మంథని జూలై 23( నినాదం):**
ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం కమాన్ పూర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. మండలంలోని రొంపికుంట గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు,జడ్పిహెచ్ఎస్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, పేరపల్లి గ్రామంలోని ఎంపిపిఎస్, పీ.హెచ్.సి సబ్ సెంటర్, మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, ఉర్దూ మీడియం పాఠశాల భవితా కేంద్రం, ప్రాథమిక పాఠశాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ప్రయోగశాల, గ్రంథాలయాలను ప్రారంభించారు. ఐ.ఎఫ్.పి.బీ. ప్యానెల్స్ ద్వారా పాఠ్యాంశాలకు సంబంధించిన ఎక్కువ సమాచారాన్ని తెలుసుకోవాలని విద్యార్థులకు సూచించారు. జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని, ప్రతి విద్యార్థి జీవితంలో 10వ తరగతి చాలా కీలకంగా ఉంటుందని, బాగా చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని ఆయన విద్యార్థులకు సూచించారు.గణిత ప్రయోగశాల వివిధ పరికరాల పనితీరును తెలుసుకొని గణిత ఉపాధ్యాయుని కలెక్టర్ ప్రశంసించారు. గ్రంథాలయంలోని పేద పుస్తకాలను గమనించి ఆధునికరణ కోసం లేటెస్ట్ బుక్స్ అందిస్తామని తెలిపారు. పేరపల్లి ప్రాథమిక పాఠశాలలో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేశారు. సకాలంలో పనులు పూర్తికావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి అడిగి తెలుసుకున్నారు. రొంపికుంట పాఠశాలలోనే మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులు సామర్థ్యాలను పరిశీలించి, విద్యార్థులకు న్యాయమైన ఆహారాన్ని అందించాలని, ప్రతి విద్యార్థికి రీడింగ్ విత్ మీనింగ్ రావాలని సూచించారు. రొప్పికుంట గ్రామంలో 208 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కాగా, 55 ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయని, 153 ఇండ్లు పెండింగ్ ఉన్నాయని, శ్రావణమాసంలో మంచి ముహూర్తాలు ఉన్నందున లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన సంపూర్ణ సహకారం అధికారులు అందించాలని, (పీ.ఎం.ఏ.వై.జి) యాప్ లో ఇందిరమ్మ లబ్ది దారులను త్వరగా నమోదు చేయాలని ఎంపిడిఓ ను ఆదేశించారు. ఫీవర్ సర్వే ఎలా జరుగుతుంది, బరువు, ఎత్తు తక్కువ పిల్లలు ఎంతమంది ఉన్నారు వంటి వివరాలను పేరపల్లి పల్లె దవాఖానాలో ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. పి.హెచ్.సి సందర్శించిన అసంక్రమిత వ్యాధుల పై మండలంలో ప్రణాళిక ప్రకారం సర్వే చేయాలని సూచించారు. టీబీ కేసులకు సంబంధించి మరోసారి సమగ్ర కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. పి.హెచ్.సి లో ఔట్ పేషెంట్ సేవలు పెంచాలని అన్నారు. తేలు ,పాములు కుడితే, కుక్కలు , కోతులు కరిస్తే అందించాల్సిన మందుల స్టాక్ అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. కమాన్ పూర్ మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని పరిశీలించిన కలెక్టర్ ఎరువుల నిల్వలను తనిఖీ చేశారు. రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచాలని, ఎక్కడ రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో ఆయన వెంట జిల్లా సహకార అధికారి శ్రీ మాల, డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్, డిప్యూటీ డిఎంహెచ్ఓ మంథని డాక్టర్ రవి సింగ్, కమాన్ పూర్ ఎంపీడీవో జి.లలిత, మండల పంచాయతీ అధికారి మారుతి, పంచాయతీరాజ్ ఏఈ జగదీష్, మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, డి.ఈ . దస్తగిరి,ఎం.ఎల్.హెచ్.పి. డాక్టర్ సంగీత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి సంబరాలు

## పాల్గొన్న మంత్రి వివేక్ వెంకటస్వామి

**చెన్నూర్ జూలై 23 (నినాదం న్యూస్)**
అందరికీ అందుబాటులో ఉంట నియోజకవర్గం లోని సమస్యలను పరిష్కరిస్తూ మీ అందరి ఆధారాభిమానాలు పొందుతానని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గంలోని మందమర్రి మండలం అందుగులపేట సాయిమిత్ర గార్డెన్స్ లో ఇందిరా మహిళ శక్తి సంబరాలు నిర్వహించిన సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి హాజరైన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,అడిషనల్ కలెక్టర్ చంద్రయ్య జిల్లా అధికారులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు మహిళ సంఘాలకు 17.21 కోట్ల రూపాయల ను వడ్డీ లేని రుణాల చెక్కును అందించిన మంత్రి కళ్యాణ లక్ష్మి,షాది మూభరక్ చెక్కులను లబ్ధిదారులకు అందచేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి పేద ప్రజల అభివృద్దే ధ్యేయంగా తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుంది రాష్ట్రంలో గిగ్ వర్కర్స్ కు సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత కల్పించే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుంది. సింగరేణి సంస్థలో పని చేసే ఔట్ సోర్సింగ్ వర్కర్స్ ఉద్యోగులకు మినిమం వేజెస్ పెంచేలా సింగరేణి సిఎండి తో చర్చి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తుంది. వడ్డీ లేని రుణాల ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్,రైతు భరోసా,మహిళలకు ఫ్రీ బస్,గ్యాస్ సబ్సిడీ,కొత్త రేషన్ కార్డులు,రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా 10 లక్షల ఉచిత వైద్యం అందిస్తుంది. చెన్నూరు నియోజకవర్గం లో 3882 కొత్త రేషన్ కార్డులను మంజూరు చేశాం 3880 మంది పేర్లను రేషన్ కార్డుల్లో కొత్తగా పేర్లు నమోదు చేయడం జరిగింది తెలంగాణలో రైతులకు భరోసా కల్పిస్తూ సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుంది దేశంలో ఏ రాష్ట్రం కూడా అమలు చేయలేని సన్న బియ్యం పథకాన్ని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుంది. 9 వేల కోట్లతో సన్న బియ్యం పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టింది చెన్నూరు నియోజక వర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం ఇల్లు వచ్చిన లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు తొందరగా చేపట్టాలి మహిళ సమైక్య సంఘాల తోడ్పాటు అందించేందుకే మహిళా శక్తి పథకం కింద మందమర్రి లో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తా మహిళ శక్తి పథకం కింద స్వయం సహాయక మహిళ సంఘాలకు క్యాంటీన్లు,ఎలక్రిక్ బస్సులు,పెట్రోల్ బంక్ లు మంజూరు చేస్తున్నాం 2000కోట్ల రూపాయల ఖర్చుతో మహిళకు ఫ్రీ బస్ సౌకర్యం కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించింది 24 వేల కోట్ల రూపాయలను ఏక కాలంలో రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుంది అని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు.






**హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
HINDUJA HOUSING FINANCE
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com
హెడ్ ఆఫీస్: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.

**అనుబంధము-4 స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు దిగువ తెలిపిన రుణగ్రహీతలకు/ హామీదారులకు డిమాండ్ నోటీస్‌ను జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీతలు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియూ, ఒకవేళ జరిపినట్లయితే HHFL వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు) / హామీదారు(లు) పేరు | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ సామ రాజ్ కుమార్ (రుణగ్రహీత), 2. శ్రీమతి గంధే శ్రీ కావ్య (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: ఇ.నెం. 2-3-26, 0, కోరుట్ల, అర్బన్, కోరుట్ల, తెలంగాణ, ఇండియా- 505326 మరియు శ్రీ సామ రాజ్ కుమార్ శ్రీమతి గంధే శ్రీ కావ్య, ఇ.నెం. 1-1-420/1/1, సర్వే నం. 351, హాజిపుర, కోరుట్ల, అర్బన్, జగిత్యాల్, తెలంగాణ, ఇండియా - 505326 రుణ ఖాతా నెం. AP/KRM/JGTL/A000000538. | 25.04.2025 Rs.29,57,952/- | 21.07.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): కరీంనగర్ జిల్లా పరిషత్ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా కోరుట్ల రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో జగిత్యాల జిల్లా, కోరుట్ల టౌన్ & మండలం, మున్సిపాలిటీ, తాతమ్మ టెంపుల్ ఏరియా, సర్వే నెం. 351లో (113.72 చ.మీ.లకు సమానమైన 136.00 చ.గ.ల మొత్తం విస్తీర్ణంతో డోర్ నెం. 1-1-420/1/1 గల ఆర్‌సిసి గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 18' వెడల్పు రోడ్డు, పడమర: ఇద్రిస్ ఖాళీ స్థలం, ఉత్తరం: 9' వెడల్పు రోడ్డు, దక్షిణం: మహ్మద్ యూనస్ & మహ్మద్ అల్ ఫహద్ ఇల్లు, ఇ.నెం. 1-1-420/1/2 | | |
| 2 | 1. శ్రీ అర్రా ప్రశాంత్ (రుణగ్రహీత), 2. శ్రీ అర్రా రాజుబాయి (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: ఇ.నెం. 2-112, చామన్‌పల్లె, కరీంనగర్, సెమిఅర్బన్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా - 505416. మరియు శ్రీ అర్రా ప్రశాంత్, శ్రీ అర్రా రాజుబాయి, ప్లాట్ నెం 70, సర్వే నం. 19, రంగంపల్లి గ్రామం, పెద్దపల్లి మండలం, జిల్లా: పెద్దపల్లి, రంగంపల్లి, అర్బన్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా- 505172. రుణ ఖాతా నెం. AP/KRM/PDPL/A000000096. | 25.04.2025 Rs.8,60,799/- | 22.07.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఎస్ఆర్ఓ పెద్దపల్లి, పెద్దపల్లి జిల్లా మరియు పెద్దపల్లి మున్సిపాలిటీ యొక్క రంగంపల్లి గ్రామం వద్ద గల 274.44 చ.గ.లు లేదా 229.45 చ.మీ.ల విస్తీర్ణము, సర్వే నెం. 19లో నెం. 70 గల ఖాళీ ప్లాట్ మరియు భూమి యావత్తు. సరిహద్దులు: తూర్పు: ఎస్. వెంకటేష్ ప్లాటు, పడమర: 21' వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఎ. రాములు యొక్క ప్లాటు, దక్షిణం: 24' వెడల్పు రోడ్డు. | | |
| 3 | 1. శ్రీ శివరాత్రి అనిల్ (రుణగ్రహీత), నివాసం: 1-5/2, మానకొండూర్, శ్రీనివాసనగర్, మానకొండూర్, రూరల్, మానకొండూర్, తెలంగాణ, ఇండియా - 505469 2. శ్రీమతి శివరాత్రి అనూష (సహ-రుణగ్రహీత), నివాసం: 1-5/2, మానకొండూర్, శ్రీనివాసనగర్, మానకొండూర్, రూరల్, మానకొండూర్, తెలంగాణ, ఇండియా - 505469. రుణ ఖాతా నెం. AP/WGL/KRNR/A000000789. | 25.04.2025 Rs.11,04,075/- | 22.07.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): తెలంగాణ రాష్ట్రం, కరీంనగర్ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం, కరీంనగర్ రూరల్ జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం మరియు కరీంనగర్ రూరల్, కరీంనగర్ జిల్లాలోని మానకొండూరు మండలం యొక్క శ్రీనివాసనగర్ గ్రామం వద్ద గల 114.33 చ.గ.లు లేదా 96.03 చ.మీ.లకు సమానమైన విస్తీర్ణము గల భూమిలో నెం. 1-5/2 గల బెంగుళూర్ టైల్డ్ గృహము యావత్తు. సరిహద్దులు: తూర్పు: మానకొండూరు నుండి లింగాపూర్ ఆర్&బి రోడ్డు, పడమర: నారాయణ ఖాళీ స్థలం, ఉత్తరం: అమ్మకందారు ఇల్లు, దక్షిణం: శివరాత్రి శంకరయ్య ఇల్లు. | | |
| 4 | 1. శ్రీ గౌడుగు బాబు (రుణగ్రహీత), 2. శ్రీమతి గౌడుగు శ్యామల (సహ రుణగ్రహీత). ఇరువురి నివాసం: ఇ.నెం. 3-35 హనుమాన్ నగర్ సిద్దిపేట, సిద్దిపేట, అర్బన్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా- 502103. మరియు శ్రీ గౌడుగు బాబు శ్రీమతి గౌడుగు శ్యామల ఇ.నెం. 3-35 సర్వే నెం 1147 హనుమాన్ నగర్ సిద్దిపేట, సిద్దిపేట, అర్బన్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా- 502103. రుణ ఖాతా నెం. AP/WGL/SDPH/A000000196. | 25.04.2025 Rs.17,71,980/- | 22.07.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): సంగారెడ్డి వద్ద మెదక్ రిజిస్ట్రేషన్ జిల్లా, సిద్దిపేట మరియు సబ్ జిల్లా పరిధిలో లింగారెడ్డిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో మెదక్ జిల్లా, సిద్దిపేట మండలం, లింగారెడ్డిపల్లి జిపి సిద్దిపేట్, లింగారెడ్డిపల్లి హెచ్/ఓ వద్ద ఫ్లింత్ ఏరియాతో మొత్తం ఏరియా 125.00 చ.గ.లు లేదా 104.51 చ.మీ.ల విస్తీర్ణము ఫ్లింత్ ఏరియా 990.00 కలిగియుండి ఖాళీస్థలంతో పాటు నెంబరు కేటాయించబడని ఆర్‌సిసి రూఫ్ గల గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఇతరుల ఖాళీస్థలం, పడమర: 15'-00" వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఆనబొత్తుల లక్ష్మీ యొక్క ఖాళీస్థలం, దక్షిణం: ఎం. వెంకటమ్మ మరియు ఇతరుల ఖాళీ స్థలం. | | |
| 5 | 1. శ్రీ ఐరేని రమేష్ (రుణగ్రహీత), 2. శ్రీమతి ఐరేని మౌనిక (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: ఇ.నెం. 2-1, రణదంపల్లి, సిద్దిపేట, రణదంపల్లి, హనుమాన్ దేవాలయం దగ్గర, అర్బన్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా- 502375. మరియు శ్రీ ఐరేని రమేష్ శ్రీమతి ఐరేని మౌనిక, ఇ.నెం. 17-2-20, సర్వే నం 1057, రంగడంపల్లి, సిద్దిపేట, 502375, రంగడంపల్లి, హనుమాన్ దేవాలయం దగ్గర, అర్బన్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా- 502375. రుణ ఖాతా నెం. AP/WGL/SDPH/A000000233. | 25.04.2025 Rs.36,00,938/- | 22.07.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): సిద్దిపేట జిల్లా, సిద్దిపేట, రంగధంపల్లి వద్ద గల సర్వే నెం. 1057లో 697.00 ఫ్లింత్ ఏరియా, ఆర్‌సిసి మొదటి అంతస్తు మరియు 697.00 ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ ఫ్లింత్ ఏరియా 136.66 చ.గ.లు లేదా 114.26 చ.మీ.ల విస్తీర్ణము గల భూమిలో ఇ.నెం. 17-2-20 గల కొత్తగా నిర్మించబడిన ఆర్‌సిసి గృహము. సరిహద్దులు: తూర్పు: ఐరేని మల్లయ్య ఇల్లు, పడమర: కమ్యూనిటీహాల్ యొక్క ఖాళీస్థలం, ఉత్తరం: 18' రోడ్డు, దక్షిణం: 12' రోడ్డు. | | |

ప్రదేశము: తెలంగాణ, తేది: 24.07.2025 సం/- (అధీకృత అధికారి), హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



**కెనరా బ్యాంక్**
భారత ప్రభుత్వ రంగ సంస్థ
सिंडिकेट Syndicate

**ఎస్ఎఎం బ్రాంచ్**
స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, సికింద్రాబాద్, టిఎస్ఆర్ కాంప్లెక్స్, 2వ అంతస్తు, 1-7-1, ఎస్‌పి రోడ్, సికింద్రాబాద్-500003.
మొబైల్ నెం.9885660606/ 9963737045,
ఇ-మెయిల్: cb7619@canarabank.com

**విమోచన ప్రకటన**

Ref.7619-GJS-REDEMPTION NOTICE-2026 తేది : 23.07.2025

దిగువారికి, రుణగ్రహీత/ హామీదారులు/ తనఖాదారు : మెస్సర్స్ జీజెఎస్ ఇన్‌ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్, కార్పొరేట్ ఆఫీస్ & రిజిస్టర్డ్ ఆఫీస్ : ప్లాట్ నెం 852 & 853, అయ్యప్ప సొసైటీ రోడ్ నెం 45, హైటెక్ సిటీ, మాదాపూర్ హైదరాబాద్-500081, శ్రీ జంగం గోపి తండ్రి పోశన్న, ఫ్లాట్ నెం 51008, బ్లాక్ 5, ఇందు ఫార్చ్యూన్ ఫీల్డ్, 7వ ఫేజ్ కెపిహెచ్‌బి కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072 (వ్యక్తిగత హామీదారు/ తనఖాదారు), శ్రీ జంగం విశ్వనాథ్ తండ్రి జంగం కాంతయ్య, ఇం.నెం. 2-26, జంకంపేట్, బిసి వాడ, వేల్పూర మండలం, నిజామాబాద్-504001 (వ్యక్తిగత హామీదారు/ తనఖాదారు), శ్రీ కన్నపు రాజమ్మ వేణుగోపాలరావు తండ్రి కన్నపు బీసయ్య, ఇం.నెం. 8-2-674/బి/2/6/ఎ, మూంట్ బంజారా, బంజారా హిల్స్, హైదరాబాద్ 500034 (వ్యక్తిగత హామీదారు/ తనఖాదారు), శ్రీ అభినవ్ రావు కూచిపూడి తండ్రి కూచిపూడి బాబు రావు, విల్లా నెం.14, అపర్ణ కౌంటి, మాతృశ్రీ నగర్, మియాపూర్, హైదరాబాద్- 500050 (వ్యక్తిగత హామీదారు/ తనఖాదారు), శ్రీ బొబ్బిలి చిన్న గంగారామ్ తండ్రి రావులు, ఇం.నం 1-19/26/సి, చేపూర్, ఆర్మూర్ (మం) నిజామాబాద్ 504001 (వ్యక్తిగత హామీదారు/ తనఖాదారు), శ్రీ చుక్కపల్లి రామ్ మోహన్ రావు తండ్రి చుక్కపల్లి శ్రీనివాస్ రావు, ఇం.నెం.8-3-191/583, ప్లాట్ నెం 24/సి, వెంగళ రావు నగర్, హైదరాబాద్-500038 (వ్యక్తిగత హామీదారు/ తనఖాదారు), శ్రీ కల్లెడ రాజన్న తండ్రి శ్రీ కల్లెడ పోశయ్య (న్యాయవారసులు), ఇం.నెం. 6-27, పడగల్ (గ్రా), వేల్పూర్ (మం), నిజామాబాద్-504001 (వ్యక్తిగత హామీదారు/ తనఖాదారు), శ్రీమతి ఎలిజబెత్ జి (న్యాయవారసులు) భర్త శ్రీ వర ప్రసాద్ రాజు జి, నివాసం 4-7-146,17, రాఘవేంద్ర నగర్ కాలనీ, హయత్‌నగర్, రంగారెడ్డి-501505 వ్యక్తిగత హామీదారు/ తనఖాదారు), కేంసారం సత్తయ్య తండ్రి లేట్ కేంసారం పోచయ్య, ఇం.నెం. 8-1-137, షేక్‌పేట్, గోల్కొండ, హైదరాబాద్ 500008 (వ్యక్తిగత హామీదారు/ తనఖాదారు), శ్రీమతి కె.ప్రణీత భర్త కేంసారం సత్తయ్య (న్యాయవారసులు), ఇం.నెం.8-1-137, షేక్‌పేట్, గోల్కొండ, హైదరాబాద్-500008 (వ్యక్తిగత హామీదారు/ తనఖాదారు).

విషయం : సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట "చట్టం"గా పరిగణించబడును) లోని సెక్షన్ 13(8) క్రింద విడిపించుకొను హక్కులను వినియోగించుకొనుటకు నోటీసు.

దిగువ సంతకందారు కెనరా బ్యాంక్, ఎస్ఎఎం బ్రాంచ్, సికింద్రాబాద్, తెలంగాణ యొక్క అధీకృత అధికారిగా (ఇకమీదట "దిసెక్యూర్డ్ క్రెడిటార్"గా రిఫర్ చేయబడుతారు) చట్టం క్రింద నియమించబడి SARFAESI రూల్స్ యొక్క రూల్ 8(6)తో చదువబడే సెక్షన్ 13(8) క్రింద ఇందుమూలంగా మీకు దిగువ విధంగా ఈ నోటీసును జారీ చేసినారు.

చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద తేది : 06.10.2022న కెనరా బ్యాంక్, లార్జ్ కార్పొరేట్ బ్రాంచ్, సికింద్రాబాద్ యొక్క అధీకృతఅధికారి రుణగ్రహీత/ సంస్థ అయిన మెస్సర్స్ జీజెఎస్ ఇన్‌ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్ తనఖాదారు మరియు హామీదారులకు (పైన తెలిపిన పేర్లుకు) డిమాండ్ నోటీసులను జారీ చేసి సదరు నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా అందులో వివరించిన విధంగా రూ.125,33,51,736.85 (రూపాయలు నూట ఇరవై ఐదు కోట్ల ముప్పై మూడు లక్షల యాభై ఒక్క వేల ఏడు వందల ముప్పై ఆరు మరియు పైసలు ఎనభై ఐదు మాత్రమే) మరియు దానిపై వడ్డీ కలిపి సదరు మొత్తమును చెల్లించవలసిందిగా మిమ్ములను కోరిన విషయం మీకు తెలుసు.

కావున రుణగ్రహీతలు/ సంస్థ, తనఖాదారులు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) పై సదరు డిమాండ్ నోటీసుల నందు వివరించబడిన మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడం చేత చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అధీకృత అధికారి సెక్యూర్డ్ ఆస్తులను హైదరాబాద్ వద్ద ఆస్తులను తేది : 15.04.2023, 17.04.2023 మరియు 19.04.2023న లాంఛన ప్రాయంగా/ భౌతికంగా స్వాధీనము చేసుకోవడం జరిగింది. మైసూర్ వద్ద ఉన్న ఫ్లాట్లను 18.05.2023న స్వాధీనం చేసుకున్నారు.

తదుపరి సదరు లాంఛన ప్రాయంగా/ భౌతికంగా స్వాధీనతా ప్రకటన 1) తేది : 21.04.2023న "బిజినెస్ స్టాండర్డ్, హైదరాబాద్ ఏడిషన్" 2) తేది :21.05.2023న "ది న్యూ సండే ఎక్స్‌ప్రెస్" మైసూర్ ఎడిషన్, 3) తేది : 21.05.2023న "మైసూర్ సముక్త్య", 4) తేది : 21.04.2023న "నవ తెలంగాణ" వార్తా పత్రికల నందు ప్రచురించడం జరిగినది.

SARFAESI రూల్స్ యొక్క రూల్ 8(6)తో చదువబడే SARFAESI చట్టం, 2002 యొక్క ఏర్పాట్లకు అనుగుణంగా ఈ నోటీసు స్వీకరణ తేది నుండి 30 రోజులలోగా తేది : 04.10.2022 నాటికి రూ.125,33,51,736.85 (రూపాయలు నూట ఇరవై ఐదు కోట్ల ముప్పై మూడు లక్షల యాభై ఒక్క వేల ఏడు వందల ముప్పై ఆరు మరియు పైసలు ఎనభై ఐదు మాత్రమే) + సదరు మొత్తంపై తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులతో పాటు పూర్తిగా సదరు రుణ బకాయిని తిరిగి చెల్లించడం ద్వారా సెక్యూర్డ్ క్రెడిటార్ స్వాధీనములో ఉన్న సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందుటకు మరియు విడిపించుకొనుటకు ఇందుమూలంగా మీకు చివరి అవకాశం ఇవ్వడం జరిగినది. విఫలమైనచో సెక్యూర్డ్ ఆస్తులను విక్రయించుటకు దిగువ వివరించిన ఏదైనా ఒక పద్ధతిలో నిర్దిష్ట పరిచిన విధంగా వార్తా పత్రికలనందు చట్టం క్రింద అమ్మకం ప్రకటన ప్రచురించబడును.

(i) ఇదే మాదిరి సెక్యూర్డు ఆస్తులతో వ్యవహరించు వ్యక్తుల నుండి కొటేషన్‌లను పొందుట ద్వారా లేదా ఆస్తుల కొనుగోలులో ఇతర విధములైన ఆసక్తులతో లేదా (ii) ప్రజానీకము నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (iii) ఇ-వేలం విధానము ద్వారా కలుపుకొని బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా (iv) ప్రైవేట్ ఒప్పందం ద్వారా. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం ఈ దినపత్రికలలో అమ్మకపు నోటీసు ప్రచురణ తేది కంటే ముందుగా ఏ సమయంలోనైనా సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు మీకు హక్కు కలదు. విఫలమైనచో చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం తనఖా పెట్టిన ఆస్తులను విడిపించుకొను హక్కు కోల్పోవుదురు.

సదరు చట్టం/ లేదా ఏదైనా ఇతర అమలులో గల చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ హక్కులకు భంగం కలగకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది : 23.07.2025, ప్రదేశం : సికింద్రాబాద్ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



Muthoot Finance
**వేలం ప్రకటన ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్**
GSTN - 36AABCT0343B1ZZ

Registered Office: Muthoot Finance Limited, NH Bypass, Palarivattom, Kochi-682 028, Kerala, India. CIN: L65910KL1997PLC011300,
Ph:+91 484 4804000, 2396884, 2394712. mails@muthootgroup.com, www.muthootfinance.com

కంపెనీ యొక్క క్రింద పేర్కొనబడిన శాఖలలో తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలు, రిడెంప్షన్ కోసం గడువు ముగిసినవి మరియు పదేపదే నోటీసులు ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు రిడెంప్షన్ చేయబడలేదు, సంబంధిత తాలూకా వేలం కేంద్రాలలో క్రింద ఇవ్వబడిన వివరాల ప్రకారం వేలం వేయబడతాయని సంబంధిత వారందరికీ ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. ఏదైనా సందర్భంలో, క్రింద పేర్కొన్న తేదీన వేలం నిర్వహించలేకపోతే, వేలంపాటను తదుపరి 2వ వేలం తేదీలకు లేదా తదుపరి తేదీలలో ఇచ్చిన కేంద్రాలలో ఎటువంటి నోటీసు లేకుండా వాయిదా వేసే హక్కు వేలందారునికి ఉంది. వేలం తేదీలో ఏదైనా మార్పు వేలం స్థలంలో ప్రచురించబడుతుంది.

**మొదటి వేలం తేదీ : 04.08.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, D.No: 1-1-83/15/1a, 1వ అంతస్తు, Bsnl ఆఫీస్ దగ్గర, తడ్కోల్ రోడ్, బాన్సువాడ 08466226660 (బాన్సువాడ తాలూక్)**
**2వ వేలం తేదీ : 07.08.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, H.No:5-5-72 1వ అంతస్తు పైన Hdfc వివేకానంద కాలనీ, కామారెడ్డి 08468224046 (కామారెడ్డి జిల్లా)**
బాన్సువాడ(2299)- MSL- 12691,

**మొదటి వేలం తేదీ : 01.08.2025,04:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా, గాంధీ రోడ్ (రాజన్న సిరిసిల్ల తాలూక్)**
**2వ వేలం తేదీ : 06.08.2025,04:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా, గాంధీ రోడ్ (సిరిసిల్ల జిల్లా)**
సిరిసిల్ల(2383)- ZIP- 60, MAL- 10000,

**మొదటి వేలం తేదీ : 02.08.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, #7-1-61/1, మొదటి అంతస్తు, రామ్ గోపాల్ స్ట్రీట్, నిజామాబాద్-503001, 08462-233159ap (నిజామాబాద్ తాలూక్)**
**2వ వేలం తేదీ : 05.08.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, #7-1-61/1, మొదటి అంతస్తు, రామ్ గోపాల్ స్ట్రీట్, నిజామాబాద్-503001, 08462-233159ap (నిజామాబాద్ జిల్లా)**
నిజామాబాద్-బోదన్ రోడ్(2392)- MSL- 9186, నిజామాబాదు-కంటేశ్వర్(2116)- MSL- 10638,

**మొదటి వేలం తేదీ : 02.08.2025,05:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, Bidg.No.6-2-19/5 మొదటి అంతస్తు, ఎదురుగా. రైతు బజార్ మెయిన్ రావు సంగారెడ్డి, మెదక్ డిస్ (సంగారెడ్డి తాలూక్)**
**2వ వేలం తేదీ : 07.08.2025,02:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, Bidg.No.6-2-19/5 మొదటి అంతస్తు, ఎదురుగా. రైతు బజార్ మెయిన్ రావు సంగారెడ్డి, మెదక్ జిల్లా (సంగారెడ్డి జిల్లా)**
పోతిరెడ్డిపల్లి(2632)- MSL- 22057,

**మొదటి వేలం తేదీ : 02.08.2025,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం-2-3-142, మొదటి అంతస్తు (నారాయణఖేడ్ తాలూకా)**
**2వ వేలం తేదీ : 07.08.2025,02:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, Bidg.No.6-2-19/5 మొదటి అంతస్తు, ఎదురుగా. రైతు బజార్ మెయిన్ రావు సంగారెడ్డి, మెదక్ జిల్లా (సంగారెడ్డి జిల్లా)**
నారాయణఖేడ్(4287)- ZIP- 66, MAL- 8217,

**మొదటి వేలం తేదీ : 04.08.2025,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 5-5-114/36/6 నుండి 12 వరకు, మొదటి అంతస్తు, ఎదురుగా: రామకృష్ణ థియేటర్, నిజామాబాద్ రోడ్, బాన్సువాడ (బాన్సువాడ నిజామాబాద్ రోడ్ తాలూక్)**
**2వ వేలం తేదీ : 07.08.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, H.No:5-5-72 1వ అంతస్తు పైన Hdfc వివేకానంద కాలనీ, కామారెడ్డి 08468224046 (కామారెడ్డి జిల్లా)**
బాన్స్వాడ-నిజాంబాద్ రోడ్(3986)- ZIP- 52, MAL- 5564,

**మొదటి వేలం తేదీ : 04.08.2025,05:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, H.No.1-9-1/1/E/6, శ్రీ సిద్దిలింగ కాంప్లెక్స్, 1వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ పైన, చమస్ (మెదక్ తాలూక్)**
**2వ వేలం తేదీ : 07.08.2025,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి నం.1-9-1/1/E/6, శ్రీ సిద్దిలింగ కాంప్లెక్స్, 1వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ పైన, చమస్ (మెదక్ జిల్లా)**
తూప్రాన్(3836)- ZIP- 54,

**మొదటి వేలం తేదీ : 01.08.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం: 8-2-25 నుండి 29 వరకు, మొదటి అంతస్తు, M.G.M టవర్స్, పాత బస్ స్టాండ్ ఎదురుగా, సిద్దిపేట - 502103 (సిద్దిపేట తాలూకా)**
**2వ వేలం తేదీ : 06.08.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం: 8-2-25 నుండి 29 వరకు, మొదటి అంతస్తు, ఎం.జి.ఎం.టవర్స్, పాత బస్ స్టాండ్ ఎదురుగా, సిద్దిపేట - 502103 (సిద్దిపేట జిల్లా)**
సిద్దిపేట(1016)- ZIP- 171, MBL- 8754,

గమనిక:- వేలం వేసే తేదీ (01.08.2025) కి ముందు కస్టమర్ గోల్డ్ ఆభరణాలను విడుదల చేయవచ్చు.
గమనిక:- గుర్తింపు కార్డ్/పాన్ (PAN) కార్డ్ నం./జీఎస్‌టీ సర్టిఫికెట్ ను సమర్పించ వలసిందిగా బిడ్డర్స్ కు అభ్యర్థన చేయబడింది.
(రిజిస్టర్డ్ డీలర్స్ అయిన సందర్భం లో) విజయవంతులైన బిడ్డర్స్ పూర్తి వేలం మొత్తాన్ని RTGS ద్వారా బదిలీ చేయాలి

Place : నిజామాబాదు
Date : 23.07.2025

For Muthoot Finance,
M/s. SSR & Co., Law Associates, 1-19-72/1/2,
Rukminipuri Colony, Behind Spencers, ECIL Post, Hyderabad - 62

# లాభసాటి పంటలవైపు రైతులు దృష్టి సారించాలి..

**గుడిసెల్లో ఉండే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**



**ఖమ్మం, జూలై 23(నినాదం):** లాభసాటి పంటలైన ఆయిల్ పామ్ పంటల సాగు దిశగా రైతులు దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఖమ్మం నియోజకవర్గం పరిధిలోని రఘునాథపాలెం మండలం పరికలబోడు తండా గ్రామంలో బుధవారం మంత్రి పర్యటించి, 3 కోట్ల రూపాయలతో పరికలబోడు తండా నుండి రఘునాథపాలెం చింతగుర్తి జి.పి. రోడ్డు వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మల్లేపల్లి క్రాస్ రోడ్ నుంచి పరికలబోడు, కొర్లపూడి క్రాస్ రోడ్డు నుంచి కొర్లపూడి తండా వరకు రోడ్ల నిర్మాణ పనులను నెలన్నర రోజులలో మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గుడిసెలలో నివసిస్తున్న నిరుపేదల ఫోటో తీసుకుని వస్తే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని అన్నారు. రేషన్ కార్డులు పేదలకు అందేలా చూడాలని మంత్రి తెలిపారు. గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులు అడిగితే తప్పనిసరిగా మంజూరు చేస్తానని మంత్రి తెలిపారు. గతం నుంచి తనకు ఈ ప్రాంతంతో ప్రత్యేక అనుబంధం ఉందని అన్నారు. గత ఖమ్మం అర్బన్ ప్రాంతాన్ని రఘునాథపాలెం మండలం ప్రత్యేకంగా తాను ఏర్పాటు చేశానని, 33 చెరువులకు ఎత్తిపోతల పథకం నుంచి నీరు తీసుకుని వచ్చానని, మిగిలిన ప్రాంతాలకు కూడా నీరు తీసుకువచ్చే బాధ్యత తాను తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. నాగార్జునసాగర్ నుంచి నీరు రేపు విడుదల చేస్తున్నామని అవసరమైన చెరువుకు నీరు మళ్లించే అవకాశం ఉందని అన్నారు. రైతులు పామాయిల్, వక్క వంటి పంటలు సాగు చేసుకోవాలని వీటికి మిర్చి, పత్తి వంటి అంతర పంటలు వేసుకోవచ్చని అన్నారు. పామాయిల్ సాగు చేస్తే ఎకరానికి 50 వేల రూపాయల సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మొక్కలకు, అంతర్ పంటలకు, డ్రిప్ ఏర్పాటుకు సబ్సిడీ అందిస్తామని అన్నారు. 10 కిలోమీటర్ల దూరంలో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతుందని, రైతుల పొలాల వద్దకే వచ్చి పంట కొనుగోలు చేస్తారని మంత్రి తెలిపారు. పామాయిల్ పంట సాగు చేస్తే ఎకరానికి 2 లక్షల వరకు సంపాదించే అవకాశం ఉంటుందని అన్నారు. వేసవి కాలంలో కూడా రఘునాథపాలెం మండలంలో చెరువుల నింపే బాధ్యత తీసుకుంటానని, మంచి లాభ సాటి పంటలు రైతులు సాగు చేయాలని మంత్రి కోరారు. పిల్లలు మంచి చదువులు చదివేందుకు రఘునాథపాలెం మండలంలో అద్భుతమైన పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నామని, స్వామినాథన్ సంస్థ ద్వారా పాఠశాల, యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలను స్థానికంగా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మన పిల్లలు చదువుకొని ఉన్నత స్థితికి వెళ్తే మనం నిశ్చింతంగా ఉండవచ్చని అన్నారు. పిల్లలకు మనం ఇచ్చే అతి పెద్ద ఆస్తి చదువు మాత్రమేనని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని మంత్రి సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాను అభివృద్ధిలో ముందంజలో ఉంచేందుకు నిరంతరాయంగా మంత్రివర్యులు కృషి చేస్తున్నారని అన్నారు. పామాయిల్ పంటను రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించే దిశగా నిర్విరామ కృషి చేస్తున్నారని అన్నారు.

ఖమ్మం నియోజకవర్గంలో నూతనంగా 3992 రేషన్ కార్డులు ప్రభుత్వం మంజూరు చేసిందని, రఘునాథపాలెం మండలంలో 980 కుటుంబాలకు రేషన్ కార్డులను జారీ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం మంజూరైన నూతన రేషన్ కార్డులను గ్రామంలోని మహిళలకు అందజేశారు. అంతకుముందు మహిళలు కోలాటం, బంజార నృత్యం చేస్తూ మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, ఆత్మ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు, పిఎసిఎస్ కమిటీ చైర్మన్ తాత రఘురాం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జల దిగ్బంధంలో మణుగూరు

**ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్న అధికారులు**



**మణుగూరు, జూలై 23 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణం జల దిగ్బంధంలో చిక్కుకుంది. మంగళవారం సాయంత్రం నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో పట్టణం మొత్తం అతలాకూతులుమైపోయింది. భారీ వర్షాలతో కట్టువాగు కోడిపుంజులు వాగు మెట్ట వాగు పొంగి పొర్లి పట్టణంలోకి వరద నీరు ప్రవేశించింది. దీంతో సుందరయ్య నగర్ శేషగిరి నగరు బాపనకుంట శివలింగాపురం అశోక్ నగర్ గ్రామాల్లోకి వరదనీరు ప్రవేశించింది. స్థానిక అధికారులైన తాసిల్దార్ అద్దంకి నరేష్ ఎండిఓ శ్రీనివాసరావు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు డిఎస్పి రవీంద్రారెడ్డి సీఐ నాగబాబు అధికారులు రంగంలోకి దిగి ప్రజలను సురక్షితం ప్రాంతాలకు తరలి వెళ్లాలని అన్ని ఏర్పాట్లు చేశారు. సింగరేణి గనులు ఓపెన్ కాస్ట్ బొగ్గు దెబ్బల నుంచి భారీగా వరద నీరు మెట్ట వాగు ద్వారా మణుగూరు పట్టణంలో ప్రవేశిస్తుంది. ముందు జాగ్రత్త చర్యలో భాగంగా స్థానిక అధికారులు అన్ని చర్యలు చేపట్టారు. వరద నీటిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు స్థానిక డిఎస్పీ రవీంద్రారెడ్డి ఎన్ డి ఎఫ్ ఆర్ ఎఫ్ బృందాలను రంగంలో దించి వరద నీటి పరిస్థితిని పరిశీలిస్తున్నారు. భారీ వరద నీరు పట్టణంలోకి ప్రవేశించి మణుగూరు నుంచి ఏడుల బయ్యారం వెళ్లే ప్రధాన రహదారిపై నాలుగడుగుల నీరు ప్రవహించడంతో ద్విచక్ర వాహనాలకు పాదచారులకు తీవ్ర ఇబ్బందులు గురయ్యారు. ప్రాంతాల్లో స్థానిక డిఎస్పి భద్రాచలం ఆర్డీవో పర్యటించి పరిస్థితిని సమీక్షించారుస్థానిక అధికారులను ఆదేశించారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధికి బివికె సేవలు గొప్పవి



**ఖమ్మం,జూలై 23(నినాదం):** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి బోడేపూడి విజ్ఞాన కేంద్రం సేవలు ప్రశంసనీయమని మిత్ర ఫౌండేషన్ అధ్యక్షులు కురివెళ్ల ప్రవీణ్ తెలిపారు బుధవారం బి వి కే ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల శిక్షణ పూర్తి చేసుకున్న 40 మంది మహిళలకు ఉచితంగా మిత్ర ఫౌండేషన్ ఎన్నారై పౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు వైద్య సేవలు అందించడం విద్యార్థులు ఉద్యోగాలు కోసం ప్రయత్నాలు చేస్తున్న వారికి నామమాత్రపు ఫీజు తో హాస్టల్ వసతి గ్రంథాలయం కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం లాంటి కార్యక్రమాలతో బి వి కే సేవలు అమోఘమని ఆయన తెలిపారు బి వి కె జనరల్ మేనేజర్ వై శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో బి వి కే కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ రిటైర్ అయిన ఉద్యోగులు ఉపాధ్యాయులు సమాజలి సేవలో భాగంగా అంకితభావంతో చేస్తున్న కృషి ఫలితంగా బి వి కే కార్యక్రమాలు విజయవంతం అవుతున్నాయని మహిళలకు నాలుగు నెలలపాటు టైలరింగ్ లో శిక్షణ ఇప్పించడంలో సభ్యుల కృషి ఘనమన్నారు బి వి కే జనరల్ మేనేజర్ వై శ్రీనివాసరావు మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు అందించడంలో దాతల ఆర్థిక సహకారం కూడా కారణం అన్నారు ఎన్నారై పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు కే హిమబిందు సభలో ప్రసంగిస్తూ టైలరింగ్ శిక్షణ పూర్తి చేసిన మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలన్నారు స్త్రీలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు సభలో పెన్షనర్స్ సంఘం జిల్లా కార్యదర్శి కే నాగేశ్వరరావు టి పి ఎస్ కే జిల్లా కార్యదర్శి పి ఝాన్సీ ఎన్ గోవిందరావు వి వీరభద్రం ఎస్.కె అఫ్జల్ మియా జీ రామారావు టి వెంకట్రావు జాన్ బి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏ.టి.సి. కోర్సులతో యువతకు ఉపాధి భరోసా

**ఖమ్మం ఐటిఐలలో ఏటిసి కేంద్రం ఏర్పాటు**

**నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా చర్యలు**

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ఖమ్మం, జూలై 23(నినాదం):** ఏ.టి.సి. కోర్సులతో యువతకు ఉపాధి భరోసా లభిస్తుందని, ఈ అవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు .తెలంగాణ ప్రభుత్వం ఐటిఐ కళాశాలలను ఏ.టి.సి. లుగా అప్ గ్రేడ్ చేసి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లను ప్రారంభించిందని, ఖమ్మం జిల్లాలో ఉన్న ఐటిఐ టేకులపల్లిలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ మంజూరు కావడం జరిగిందని అన్నారు. ఏటీసీ సెంటర్ లో నూతనంగా 6 కోర్సులలో 172 సీట్లు అడ్మిషన్స్ ప్రారంభించగా, 128 సీట్లు ఖాళీగా ఉన్నాయని అన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు ఏ.టి.సీ. కోర్సులు పొందేందుకు అర్హులని అన్నారు. ఈ కోర్సులతో మల్టి నేషనల్ కంపెనీలలో ఉద్యోగావకాశాలు లభిస్తాయని అన్నారు. 2025-26 విద్యా సంవత్సరంలో మన జిల్లాలో ఏటీసీ సెంటర్ లో ఒక సంవత్సరం కాలపరిమితి గల మ్యాను ఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్ లో 37 సీట్లు, ఇండస్ట్రియల్ రోబోటిక్స్, డిజిటల్ మ్యాను ఫ్యాక్చరింగ్ టెక్నీషియన్ లో 28 సీట్లు, ఆర్టిజన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్ కోర్సులలో 18 సీట్లు ఖాళీగా ఉన్నాయని, రెండు సంవత్సరాల కాల పరిమితి గల బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైర్ (మెకానికల్)లో 22 సీట్లు, అడ్వాన్సుడ్ సి.ఎన్.సి. మిషనింగ్ టెక్నీషియన్ లో 13 సీట్లు, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సులలో 10 సీట్లు ఖాళీగా ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం మార్కెట్ డిమాండ్ ప్రకారం టాటా కన్సల్టెంట్స్ వారితో సమన్వయం చేసుకొని ఈ కోర్సులను డిజైన్ చేశామని అన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకొని కోర్సులలో జాయిన్ కావాలని కలెక్టర్ కోరారు. ప్రభుత్వ ఐటిఐ ఖమ్మం లో అడ్మిషన్ కొరకు %ఉఱ. వశ్రీఖఅస్త్రుఖఱ.స్త్రశీజ. ఱఅ% అనే వెబ్ సైట్ లో ఆన్ లైన్ లో దరఖాస్తు చేయాలని కలెక్టర్ తెలిపారు. నూతనంగా ఏటీసీ కోర్సులకు సంబంధించి ప్రాక్టికల్స్ నిర్వహణకు అవసరమైన పరికరాలను నూతనంగా నిర్మించిన భవనంలో అమర్చడం వలన విద్యార్థులకు మరింత నాణ్యమైన బోధన అందుతుందని అన్నారు. కొంతమంది మహిళలు మధ్యలోనే చదువు మానేస్తున్నారని, డ్రాప్ ఔట్ స్టూడెంట్ లను గుర్తించి వారికి ఐటిఐ, ఏటీసీ కోర్సులపై అవగాహన కల్పిస్తున్నామని, మహిళలకు సంబంధించి ఐటిఐ లో డ్రెస్ మేకింగ్, కంప్యూటర్, స్మార్ట్ అగ్రికల్చర్ లాంటి ఏడాది కోర్సుల ద్వారా ఉపాధి అవకాశాలు ఉన్నాయని, కోర్సు కాల పరిమితి తక్కువగా ఉన్నందున చదువు మధ్యలో మానేసిన వారికి ఉపయోగంగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఇండస్ట్రియల్ రోబోటిక్స్, డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ కోర్సు అనంతరం రోబోటిక్ టెక్నీషియన్, డిజిటల్ మ్యానుఫ్యాక్చర్ ఇంజనీర్, ఆటోమేషన్, పారిశ్రామిక రంగాల్లో నైపుణ్య సిబ్బందిగా రాణించవచ్చని అన్నారు. మ్యానుఫ్యాక్చ రింగ్, ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్ కోర్సు అనంతరం ఆటోమోటివ్, ఏరోస్పేస్, ఔషధ, ఆహార శుద్ధి, రసాయన, వస్త్ర, చమురు శుద్ధి రంగాల్లో అవకాశాలు లభిస్తాయని, ఆటోమేషన్ టెక్నీషియన్, ప్రాసెస్ కంట్రోల్ ఇంజనీర్, నాణ్యత నియంత్రణ ఇన్స్పెక్టర్, రోబోటిక్ టెక్నీషియన్, ఎలక్ట్రీషియన్ వంటి ఉద్యోగాలు అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఆర్టిజన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్ కోర్స్ చేతివృతులు, హస్తకళలు, ఆభరణాలు, వాచ్ మేకింగ్ ఏరోస్పేస్, డిఫెన్స్, ఆటోమేషన్ తదితర రంగాల్లో ఉపాధి కల్పించే కోర్సు అని, మాస్టర్ క్రాఫ్స్ మాన్, డై మేకర్, ప్రెసిషన్ ఇన్స్ట్రుమెంట్ మేకర్, జ్యువెలరీ ఫర్నిచర్ డిజైనర్ వంటి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైర్ (మెకానికల్) కోర్సు అనంతరం మెకానికల్ డిజైనింగ్ ఇంజనీర్, వెరిఫికేషన్ ఇంజనీర్, సిఏటి టెక్నిషన్, ఎనలిస్ట్, వర్చువల్ టెస్టింగ్ ఇంజనీర్, ప్రొడక్షన్ డెవలప్మెంట్ ఇంజనీర్ గా అవకాశాలు ఉంటాయని తెలిపారు. అడ్వాన్సుడ్ సి.ఎన్.సి మిషనింగ్ టెక్నీషియన్ కోర్సు అనంతరం సి.ఎన్.సి. మెషిన్ టెక్నీషియన్, ప్రోగ్రాం డిజైనర్, కోడ్ రైటర్, ప్రొడక్ట్ డిజైనర్ వంటి అవకాశాలున్నాయన్నారు.

మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికల్ కోడ్స్ అనంతరం ఎలక్ట్రిక్ వెహికల్ బ్యాటరీ టెక్నీషియన్, ఈవి మెయింటెనెన్స్ ఇంజనీర్, సర్వీస్ సెంటర్ మేనేజర్ వంటి ఉపాధి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఖమ్మంలోనే టేకులపల్లి ఐటిఐలో ఏర్పాటు చేసిన ఏటీసీ సెంటర్లో 6 నూతన కోర్సులు, ఐటీఐ కోర్సుల ద్వారా భవిష్యత్తు ఉంటుందని యువతకు వృత్తి నైపుణ్య శిక్షణ అందుతుందని, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని, యువ త ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## దాశరథి సాహిత్య వారసత్వాన్ని కొనసాగించాలి

**తెరసం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఘనపురం దేవేందర్**



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 23 (నినాదం) :** దాశరథి కృష్ణమాచార్య సాహిత్య వారసత్వాన్ని కొనసాగించినప్పుడే తెలంగాణ తీరుతెన్నులను మార్చగలమని, సాహితీవేత్తలు ప్రజల పక్షం నిరంతరం పోరాటం సాగించాలన్నది ప్రజా కవి దాశరథి జీవితం నేర్పే గొప్ప పాఠమని తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఘనపురం దేవేందర్ అన్నారు. మంగళవారం రాత్రి సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం సమావేశ మందిరంలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో జరిగిన మహాకవి దాశరథి శత జయంతి ఉత్సవ సభలో ఆయన మాట్లాడారు. దాశరథి శత జయంతి సంవత్సరం వేళ కవులు రచయితలు దాశరథిని అధ్యయనం చేసి ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా జరిగిన కవి సమ్మేళనంలో "బొగ్గు ముక్క రాసిన ప్రేమ లేఖ" అనే కవితను వినిపించారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, శాసన మండల సభ్యురాలు కల్వకుంట్ల కవిత ఘనపురం దేవేందర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహాకవి దాశరథి తనయుడు దాశరథి లక్ష్మణరావు, సీనియర్ జర్నలిస్ట్ కే శ్రీనివాస్, తెలంగాణ రచయిత సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నాళేశ్వరం శంకరం, ప్రముఖ కవి డాక్టర్ అమ్మంగి వేణుగోపాల్, డాక్టర్ వజ్జల శివకుమార్, రామోజు హరగోపాల్, డాక్టర్ కాంచనపల్లి, రంగు నవీనాచారి, మౌనశ్రీ మల్లిక్, ఒద్దిరాజు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

**ఖమ్మం, జూలై-23(నినాదం):** జిల్లా కేంద్రం, కలెక్టరేట్‌లో ఎరువుల ఫిర్యాదు సెల్ ను ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎరువులకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదు ఉన్న టోల్ ఫ్రీ నెం. 1077, సెల్ నెం. 9063211298 లకు కాల్ చేసి, ఫిర్యాదు చేయాలని కలెక్టర్ అన్నారు. ప్రస్తుత వానాకాలం 2025 సీజన్ కు సంబంధించి జిల్లాలో 3 లక్షల 80 వేల 852 ఎకరాల్లో ప్రధాన పంటలైన వరి, ప్రత్తి, అపరాలు, మొక్కజొన్న సాగులో ఉన్నాయన్నారు. వానాకాలం పంట కాలం మొత్తానికి 41 వేల మెట్రిక్ టన్నుల యూరియా, 26 వేల 464 మెట్రిక్ టన్నుల డిఏపి, 20 వేల 857 మెట్రిక్ టన్నుల ఎంఓపి, 88 వేల మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 6 వేల 780 మెట్రిక్ టన్నుల ఎస్ఎస్పి అవసరమని అంచనా వేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో కావాల్సినంత ఎరువులు అందుబాటులో ఉన్నట్లు, ఎక్కడా ఎరువుల కొరత లేదని కలెక్టర్ తెలిపారు. ఎక్కడైనా ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే, అధిక ధరలకు అమ్మకం జరిపితే చట్టప్రకారం కఠిన చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ హెచ్చరించారు. కలెక్టరేట్‌లో రైతుల సౌకర్యార్థం ఎరువుల ఫిర్యాదు సెల్ టోల్ ఫ్రీ నెం. 1077, సెల్ నెం. 9063211298 లకు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. రాష్ట్ర స్థాయిలో ఫిర్యాదు కొరకు సెల్ నెం. 8977741771 ని ప్రభుత్వం కేటాయించిందని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# పాలియేటివ్ కేర్‌ను తనిఖీచేసిన డీఎంహెచ్ఓ



**ఖమ్మం,జులై 23(నినాదం):** జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పాలియేటివ్ కేర్ (ఉపశమన) కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి ఉదయం పూట సందర్శించి పేషంట్ల బాగోగులను పరిశీలించారు. తీవ్రమైన, దీర్ఘకాలిక అనారోగ్యాలతో బాధపడుతున్న పేషంట్లకు అందిస్తున్న చికిత్సలు, వ్యాధి వల్ల కలిగే నొప్పి, తీవ్రమైన బాధలకు వారికి లభిస్తున్న ఉపశమనాన్ని పేషంట్ల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ వుండి సేవలు అందిస్తున్న డాక్టర్, నర్సింగ్ ఆఫీసర్ల విధుల గురించి, ఇస్తున్న ట్రీట్మెంట్ గురించి, పేషంట్లకు లభిస్తున్న ఉపశమనం, ఓదార్పు మరియు మద్దతుగురించి తెలుసుకున్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పేషంట్లకు పాలియేటివ్ కేర్ లో డాక్టర్, నర్సింగ్ ఆఫీసర్లు, వార్డుబాయిల ప్రత్యక్ష పర్యవేక్షణతో సంపూర్ణ చికిత్సలను అందిస్తూ వారికి శారీరక,మానసిక ప్రశాంతతను కూడా కల్గించే వాతావరణాన్ని కల్పించి తీవ్రమైన వ్యాధి కారక వేదన, పీడన నుంచి విముక్తి కల్గిస్తూ మళ్లీ వాళ్లు పూర్తిగా కోలుకొని ఆరోగ్యవంతులుగా సిద్ధం కావడానికి పాలియేటివ్ కేర్ లు దోహద పడుతున్నాయని, రౌండ్ ద క్లాక్, ఇరవై నాలుగ్గంటలు మంచి సేవలు, సౌకర్యాలతో పాటు పేషంట్లకు కౌన్సిలింగ్ ద్వారా వారి ప్రవర్తనల్లో మంచి ఆరోగ్యకరమైన మార్పును, జీవితం పట్ల, తోటివారి పట్ల, సమాజం పట్ల సామాజిక, నైతిక దృక్పథంతో జీవన ప్రమాణాలను మెరుగుపరిచే విధంగా పాలియేటివ్ కేర్ సేవలు వున్నాయని, ఇక్కడ డాక్టర్లు, నర్సింగ్ ఆఫీసర్లు, సిబ్బంది సొంత మనుషుల లాగ పేషంట్లతో ప్రేమగా వుంటూ సేవలు అందిస్తున్నారని, పేషంట్ల కుటుంబ సభ్యులు, బంధువులు కూడా తరచుగా వచ్చి కలుస్తుంటారని, ఇక్కడ వుండి కూడా వారికి సేవలు అందిస్తున్నారని, పేషంట్లు చికిత్సలకు మంచిగా స్పందించి తొందరగా కోలుకోవాలని, మానసికంగా కుంగిపోవద్దని, అనారోగ్యం నుంచి త్వరగా కోలుకోవడానికి మానసికంగా, శారీరకంగా పూర్తిగా సిద్ధంగా వుండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి తెలిపారు. పాలియేటివ్ కేర్ పేషంట్లను సందర్శించిన వారిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేందర్, ఎన్.సి.డి. ప్రోగ్రాం ఆఫీసర్ డా. రామారావు, మెడికల్ ఆఫీసర్, నర్సింగ్ ఆఫీసర్లు వున్నారు. అనంతరం జిల్లా ప్రధాన ఆసుపత్రిలో జరిగిన అసంక్రమిత వ్యాధుల సమీక్షా సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి పాల్గొని జిల్లాలో క్యాన్సర్, మధుమేహం, హైపర్ టెన్షన్, గుండె సంబంధిత వ్యాధుల పేషంట్ల వివరాలు, వారికీ అందిస్తున్న సేవలు, చికిత్సలు, సౌకర్యల గురించి వివరించారు. సూపరింటెండ్ చాంబర్ లో జరిగిన సమావేశంలో మెడికల్ సూపరింటెండెంట్ డా.నరేందర్, డిప్యూటీ సూపరిండెంట్ డా.కిరణ్, హెచ్.ఓ.డి. డా. ఎల్.కిరణ్ కుమార్, ఎన్.సి.డి. ప్రోగ్రాం ఆఫీసర్ డా. రామారావు ఎస్టాబ్లిష్మెంట్ సూపరింటెండెంట్ రవి కిషోర్, నందగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలి

**31న జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపు**



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 23 (నినాదం) :** కార్మికుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం కోటగల్లిలోని శ్రామిక భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీయుసీఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.నరేందర్, ఎం. సుధాకర్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో, జిల్లాల్లో సంఘటిత, అసంఘటిత కార్మికులు తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. అతి తక్కువ వేతనాలు కూడా, నెలల తరబడి జీతాలు పెండింగులో పెట్టడం కార్మికులను హింసించడమే అవుతుందన్నారు. జీతాలు, ఈ.ఎస్.ఐ, పి.ఎఫ్. తదితర చెల్లింపుల గురించి కార్మికులు అడిగితే పనిలో నుండి తొలగిస్తామని బెదిరించడం నిత్యకృత్యమైందన్నారు. మున్సిపల్, కేజీబీవీ, మోడల్ స్కూల్ హాస్టల్స్, యూనివర్సిటీల్లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్, గ్రామపంచాయతీ, మిషన్ భగీరథ, హాస్పిటల్, ఆశ అంగన్వాడి, మధ్యాహ్న భోజనం కార్మికులు, ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బందిని ప్రభుత్వం మరియు ఏజెన్సీల కాంట్రాక్టర్లు తీవ్ర మానసిక వేదనకు గురిచేస్తున్నారన్నారు. జీతాల్లో అక్రమ కోతలు, పనిభారం పెంచారు. గ్రామ పంచాయతీ, ఆటో, హమాలీ కార్మికులకు, కేజీబీవీ నాన్ టీచింగ్ సిబ్బందికి సామాజిక భద్రతను కల్పించాలని, సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నప్పటికి సుదీర్ఘ కాలంగా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తున్నామన్నారు. ఈ నెల 31న నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని జిల్లాలోని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షుడు డి. రాజేశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లేష్, జిల్లా కోశాధికారి పి.సాయరెడ్డి, జిల్లా నాయకులు మురళి, లింగం, రవికుమార్, రెహనా, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా పూర్వ విద్యార్థుల**

# ఆత్మీయ సమ్మేళనం



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 23 (నినాదం) :** బోర్గం (పి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1990-91 బ్యాచ్ విద్యార్థిని విద్యార్థులు బోర్గం లోని మోటాటి రెడ్డి ఫంక్షన్ హాల్లో గురు శిష్యుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఉత్సాహపరితంగా జరిపారు. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో గురువులు మాట్లాడుతూ ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన విద్యార్థిని విద్యార్థులకు శుభా కాంక్షలు తెలుపుతూ మీ ఎదుగుదలను చూస్తుంటే మాకు ఆనందంగా ఉందని, మీరందరూ వివిధ రంగాలలో రాణిస్తుం డడం మాకు గర్వకారణంగా ఉందన్నారు. గురువులు బోధించిన జీవిత పాఠాలను శ్రద్ధగా వింటూ తమ గురువుల పట్ల ఉన్న భక్తి గౌరవాలను చాటుకున్నారు. ఈ సందర్భంగా గురువులను ఘనంగా సన్మానించు కున్నారు. 34 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు అన్నారు. ఇందూరు జిల్లా కళాకారుడు బండోజీ సతీష్ తన వ్యాఖ్యానంతో కార్యక్రమాన్ని రక్తి కట్టించాడు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు కుటుంబ సమేతంగా హాజరై సంబరాలు జరుపుకున్నారు.


# విద్యా సంస్థల బంద్ విజయవంతం




**నిజామాబాద్ ప్రతినిధి,జులై 23 (నినాదం) :** విద్యార్థుల సమస్యలపై స్పందన లేకపోవడం, పెండింగ్ నిధులు విడుదల చేయకపోవడంపై నిరసనగా బుధవారం నిజామాబాద్ జిల్లాలో వామపక్ష విద్యార్థి సంఘాలు సంయుక్తంగా నిర్వహించిన బంద్ విజయవంతమైంది. విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజాసంఘాలు స్వచ్ఛందంగా మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎ ఐ ఎఫ్ డి ఎస్ జాతీయ కన్వీనర్ డా. మేత్రి రాజశేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో విద్యార్థులకు పెద్ద పీట వేస్తామని ప్రచారం చేశారు కానీ అధికారం లోకి రాగానే విద్య వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నదని, ప్రభుత్వ పాఠశాలలలో జూనియర్ కళాశాలలో కనీసం మౌలిక వసతులు లేక విద్యార్థిని విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే రాష్ట్రంలో విద్యావ్యవస్థ తల్లి తండ్రి లేని అనాథగా మారిందని, దానికి గల కారణాలు ప్రభుత్వము ఏర్పడి 18 నెలలు నెలలు గడిచిన రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి, జిల్లా కేంద్రాలలో డి ఈ ఓ, లు లేకపోవడం మండల కేంద్రాలలో ఎం ఈ ఓ లు లేకపోవడం, పాఠశాల జూనియర్ కళాశాలలో టీచింగ్, నాన్ టీచింగ్ సంబంధించిన అధ్యాపకులు లేకపోవడం ఈ విధంగా విద్యా వ్యవస్థకు కావలసినటువంటి ఉపాధ్యాయులు అధికారులు లేకపోవడం వల్ల విద్య వ్యవస్థ అనేది పూర్తిగా నాశనం అయ్యే పరిస్థితి ఉందని విమర్శించారు. ప్రభుత్వం బడ్జెట్ లేదు అనే సాకుతో కాలయాపన చేసే చేస్తున్నది ఒకవేళ బడ్జెట్ లేకపోతే ఎమ్మెల్యేలకు మంత్రులకు కాన్వాయ్ లకు నెల నెల జీతాలు ఇవ్వడానికి డబ్బులు ఎక్కడి నుంచి వస్తున్నాయని , కావున మంత్రులకు, ఎమ్మెల్యేలకు జీతాలు ఎలా ఇస్తున్నారో అలాగే విద్యా వ్యవస్థకు కూడా బడ్జెట్లో 18 శాతానికి మించి బడ్జెట్ నీ విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే భవిష్యత్తులో మరింత పెద్దస్థాయిలో ఉద్యమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు జిల్లా కార్యదర్శి రఘురాం, జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, జిల్లా ప్రధనకార్యదర్శి డాక్టర్ కర్క గణేష్,నగర అధ్యక్షులు ఆజాద్, రాష్ట్ర అధ్యక్షులు బొడ అనిల్, జిల్లా అధ్యక్షులు డి నాగరాజు, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నిండుకుండలా వైరా రిజర్వాయర్

**ఆనందం వ్యక్తం చేస్తున్న రైతులు**



**వైరా, జూలై 23(నినాదం) :** మధ్యతరహకు చెందిన వైరా రిజర్వాయర్ పూర్తిస్థాయిలో నిండి మత్తడి దుంకుతోంది. ఒకవైపు గోదావరి జలాలు వైరా రిజర్వాయర్ కు రావడం, మరోవైపు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరద నీరు రిజర్వాయర్‌లోకి ప్రవహించటంతో అలుగులుపోస్తోంది. ప్రస్తుతం వైరా రిజర్వాయర్ నీటిమట్టం 18.05 అడుగులకు చేరుకుంది. వైరా రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటిమట్టం 18.03 అడుగులు. అయితే గోదావరి జలాలతో పాటు రిజర్వాయర్ క్యాచ్మెంట్ ప్రాంతాల్లో మూడు రోజులుగా కురిసిన వర్షాలకు వాగులు వంకల ద్వారా వైరా రిజర్వాయర్ కు భారీ స్థాయిలో వరద నీరు వచ్చి చేరుతుంది. రిజర్వాయర్ నీటిమట్టం 18. 05 అడుగులకు చేరటంతో రెండు పెద్ద అలుగులు, మూడు చిన్న అలుగుల ద్వారా వరద నీరు వైరా నదిలోకి ప్రవహిస్తోంది. దీంతో వైరా నది వరద నీరుతో పరవళ్ళు తొక్కుతోంది. వైరా రిజర్వాయర్ పూర్తిస్థాయిలో నిండి మత్తడి పోస్తుండటంతో ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రతిష్టాత్మక సంస్థల పెట్టుబడులు

**పెట్టుబడులపై మరో ముందడుగు**
**విశాఖలో నాలుగు సంస్థల ఏర్పాటుకు అంగీకారం**
**సిఎం చంద్రబాబు సమక్షంలో**
**9వ ఎస్ఐపిబి సమావేశం ఆమోదం**
**భవిష్యత్ పెట్టుబడులకు అనుగుణంగా**
**విశాఖ మాస్టర్ ప్లాన్**



**అమరావతి, జూలై23(నినాదం):** ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. 20 లక్షల ఉద్యోగాల కల్పనపై మంత్రివర్గ ఉప సంఘం ఛైర్మన్‌గా ఉన్న నారా లోకేష్... మంత్రివర్గ సహచరులతో కలిసి పెట్టుబడుల కోసం చేస్తున్న ప్రయత్నాలు కార్యరూపం దాల్చుతున్నాయి. ఈ క్రమంలో ప్రతిష్టాత్మత సంస్థలను రాష్ట్రానికి రప్పించడంలో మరో అడుగు ముందుకు పడిరది. కొత్తగా మరో 4 కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ప్రతిష్టాత్మక సంస్థలైన సిఫీ, సత్వా, బివిఎం, ఎఎన్ఎస్ఆర్ సంస్థలు రూ.20,216 కోట్ల పెట్టుబడులకు ముందుకు రాగా... ముఖ్యమంత్రి అధ్యక్షతన సచివాలయంలో బుధవారం జరిగిన 9వ ఎస్ఐపిబి సమావేశం ఆమోదం తెలిపింది. ఈ పెట్టుబడుల ద్వారా 50,600 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ సందర్భంగా 20 లక్షల ఉద్యోగాల కల్పన సబ్ కమిటీకి ఛైర్మన్‌గా ఉన్న నారా లోకేష్ ... సమావేశంలో ఆయా పెట్టుబడులు గురించి వివరించారు. ప్రతిష్టాత్మక సంస్థల రాకతో విశాఖ ఖ్యాతి మరింతగా పెరుగుతుందని ఆయన అన్నారు. ఈ పెట్టుబడులపై ఆయా సంస్థలతో జరిపిన చర్చలు, వాటి స్థితిగతులు, బలాబలాలు వెల్లడిరచారు. అనంతరం సిఎం మాట్లాడుతూ... భవిష్యత్ పెట్టుబడులకు, అవసరాలకు తగ్గట్లుగా విశాఖ మాస్టర్ ప్లాన్ ఉండాలని అన్నారు. విశాఖలో భూమి లభ్యత తక్కువగా ఉందని... ఇప్పటికే అర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ సహా అనేక సంస్థలకు భూములు ఇస్తున్నామని చెప్పారు. ఈక్రమంలో విశాఖకు వచ్చే సంస్థలకు అనువైన భూమిని చూపాల్సిన అవసరం ఉందన్నారు. మౌలిక వసతుల సమస్యలు రాకుండా ప్రణాళికలు అమలు చేయాలని సిఎం ఆదేశించారు. పూణె, బెంగుళూరు వంటి పట్టణాల్లో ట్రాఫిక్, మౌలిక సదుపాయాల సమస్యలను ఈ సందర్భంగా అధికారులు ప్రస్తావించగా... అటు-వంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. విమానాశ్రయం-రైలు కనెక్టవిటీ-, హైవే రోడ్లు, మెట్రో వంటి వాటిపై ముందస్తు ప్రణాళికలతో అధికారులు పనిచేయాలన్నారు. పూణె, బెంగుళూరు వంటి చోట్ల నేడు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు మన దగ్గర తలెత్తకుండా చూడాలన్నారు. కంపెనీలను ఏర్పాటు-చేయడంతో పాటు- సామాన్య ప్రజలు ఆయా ప్రాంతాల్లో నివసించడానికి అవసరమైన ఎకో సిస్టం కూడా ఉండాలనే విషయాన్ని గుర్తుపెట్టుకుని ప్రణాళికలు అమలు చేయాలని సిఎం అన్నారు. సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ విశాఖపట్నంలో మొదటిదశలో రూ.1,466 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో 200 మందికి ఉపాధి లభించనుంది. రెండవదశలో రూ.15,000 కోట్ల పెట్టు-బడులు... 400 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. సాత్వా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ విశాఖపట్నం-మధురవాడలో రూ.1,500 కోట్ల పెట్టుబడులు పెడుతుండగా, 25,000 మందికి ఉద్యోగాలు దక్కనున్నాయి. బీవీఎం ఎనర్జీ అండ్ రెసిడెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ విశాఖపట్నం-ఎండాడలో రూ.1,250 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో 15,000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమి-టె-డ్ విశాఖపట్నం-మధురవాడలో రూ.1,000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది. తద్వారా 10,000 ఉద్యోగావకాశాలు వస్తాయి. సిఫీ -టెక్నాలజీస్ ప్రముఖ ఐటీ-కంపెనీలలో ఒకటి. ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్ -టె-క్నాలజీకి సంబంధించి సొల్యూషన్స్, సర్వీసెస్ ప్రొవైడర్‌గా పనిచేస్తుంది. సిఫీ -టె-క్నాలజీస్ లిమి-టె-డ్ రూ.3,621 కోట్ల టర్నోవర్, సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమి-టె-డ్ రూ.1,114 కోట్ల టర్నోవర్ కలిగివుంది. రెండు ప్రాజెక్టులుగా వివిధ దశల్లో ఏపీలో తమ సంస్థను ఏర్పాటు- చేయనుంది. ఈ ఏడాది అక్టోబర్‌లో కార్యకలాపాలు ప్రారంభిస్తుంది. సత్వా డెవలపర్స్ ప్రైవేట్ లిమి-టె-డ్ సంస్థ రెసిడెన్షియల్, కమర్షియల్ ఐటీ-, ఐటీ-ఈఎస్ పార్కులకు సంబంధించిన ప్రాజెక్టులను అభివృద్ధి చేయడంలో అనుభవం ఉంది. ప్రస్తుతం 8 నగరాల్లో కార్యకలాపాలు సాగిస్తున్న సత్వా... 80 మిలియన్ చదరపు అడుగుల మేర కార్యాలయ సముదాయాలను నిర్మిస్తోంది. కపిల్ గ్రూపునకు చెందిన బీవీఎం ఎనర్జీ, రెసిడెన్సీ ప్రైవేట్ లిమి-టె-డ్ సంస్థ విశాఖలో మినీ స్మార్ట్ టెక్ సిటీ ఏర్పాటు- చేయనుంది. గ్రేడ్ ఏ ప్లస్ ఆఫీస్ స్పేస్, కోవర్కింగ్ స్పేస్, ఎంప్లాయీ రెసిడెన్సెస్ వంటివి ఏర్పాటు- చేయనుంది. కపిల్ గ్రూపు సంస్థకు గతంలో ఫైనాన్సియల్ సర్వీసెస్, స్టార్ హోటల్స్, ఐటీ- పార్క్స్ నిర్మాణంలో అనుభవం ఉంది. ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమి-టె-డ్ సంస్థ డిజైనింగ్, ఎస్టాబ్లిషింగ్, జీసీసీ ఆపరేటింగ్‌లో మార్కెట్ లీడర్‌గా ఉంది. ఇండియాతో సహా పోలాండ్, యూఏఈలో కూడా కార్యకలాపాలు సాగిస్తోంది. లక్షా 50 వేల మంది ఉద్యోగులతో ఉన్న 12 మిలియన్ చదరపు అడుగుల ఆఫీస్ సముదాయం కలిగిఉంది. కూటమి ప్రభుత్వంలో ఇప్పటివరకూ జరిగిన ఎస్ఐపీబీ సమావేశాల్లో 113 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఇందులో పారిశ్రామిక రంగానికి చెందిన 46 ప్రాజెక్టులు, ఇంధన రంగానికి చెందిన 41 ప్రాజెక్టులు, పర్యాటక రంగలో 11, ఐటీ-లో 11, ఫుడ్ ప్రాసెసింగ్ 4 పరిశ్రమలకు చెందిన పెట్టు-బడులు ఎస్ఐపీబీ ఆమోదం పొందాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా మొత్తంగా రూ.5,94,454 కోట్ల విలువైన పెట్టు-బడులు వస్తున్నాయి. అలాగే 5,56,568 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయి.

**హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
HINDUJA HOUSING FINANCE
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinance.com
ప్రధాన కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై- 600015,

అనుబంధం-4 (రూల్ 8(1)) స్వాధీనత నోటీస్ (స్థిరాస్తి కొరకు)

[illegible]

| క్ర. సం. | రుణగ్రహీత పేరు, రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీతలు | డిమాండ్ నోటీస్ తేది మరియు మొత్తం | ఎన్‌పి తేది | భౌతిక స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | 1. శ్రీ గంధి వెంకటేశ్వర్లు, తండ్రి జి. రామచంద్రయ్య..(రుణగ్రహీత), 2. శ్రీమతి గంధి వెంకట లక్ష్మి w/o జి. రామచంద్రయ్య..(సహరుణగ్రహీత). [illegible] LAN NO: AP/KUR/KURL/A000000113 & AP/KUR/KURL/A000000547. | 11.07.2024, రూ.16,71,805/- [illegible] | 25-06-2025 | 19.07.2025 |

[illegible]

ప్రదేశం: కర్నూలు, తేది: 24-07-2025
సం/- (అధీకృత అధికారి), హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున

# శ్రీశైలంలో వైభవంగా ఆరుద్రోత్సవం

**శ్రీశైలం, జూలై23(నినాదం):** శ్రీశైలంలో బుధవారం ఆరుద్రోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భారీగా తరలివచ్చారు. ఆరుద్రోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లకు వైభవంగా స్వర్ణ రథోత్సవం జరిగింది. వేకువజామున శ్రీమల్లికార్జున స్వామికి అర్చకులు మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం నిర్వహించారు. ఉదయం 7.30 గంటలకు స్వర్ణ రథంపై కొలువైన స్వామిఅమ్మ వార్లకు శాస్త్రోక్తంగా పూజలు చేసి అర్చకులు మంగళహారతులు సమర్పించారు. భక్తుల శివ నామస్మరణలు, కళాకారుల నృత్య సందడి నడుమ ఆలయ మాడ వీధుల్లో స్వామిఅమ్మ వార్లకు స్వర్ణ రథోత్సవం కన్నుల పండువగా జరిగింది. దేవస్థానం ఈవో ఎం.శ్రీనివాసరావు, ఆలయ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.



# శ్రీశైలానికి పెరిగిన వరద ఉధృతి

**కొనసాగుతున్న విద్యుత్ ఉత్పత్తి**

**శ్రీశైలం, జూలై23(నినాదం):** ఎగువ ప్రాంతాల నుంచి చేరుతున్న వరద నీటి కారణంగా శ్రీశైలం జలాశయానికి వరద ఉధృతి పెరుగుతోంది. జూరాల, సుంకేశుల ప్రాజెక్టుల నుంచి వరద వచ్చి డ్యామ్‌లో చేరుతున్నది. ప్రస్తుతం జలాశయానికి 91,812 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తున్నది. ఇక అవుట్ ఫ్లో 1,14,709 క్యూసెక్కులుగా నమోదైంది. ఒక స్పిల్ వే గేట్ ఎత్తి 27,52 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 20 వేల క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. ఎడమ గట్టు-, కుడిగట్లలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది. ఎడమగట్టు నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు- నుంచి 31,870 క్యూసెక్కులు వరద దిగువకు వెళుతున్నది. శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 883.80 అడుగుల మేర నీరుంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీ-ఎంసీలు కాగా, ప్రస్తుతం 208.72 టీ-ఎంసీల మేర నిల్వ ఉందని అధికారులు తెలిపారు. అయితే, ప్రస్తుతం బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి ప్రభావంతో తెలుగు రాష్ట్రాలతో పాటు ఎగువ ప్రాంతాల్లో వానలు దంచికొడుతున్నాయి. వర్షాలు ఇలాగే కొనసాగితే కృష్ణా నదికి వరద ఇంకా పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# దళిత యువకుడిపై దాడి అంటూ దుష్ప్రచారం

**మంత్రి వాసంశెట్టి సుభాష్ వెల్లడి**

**అమరావతి, జూలై23(నినాదం):** మంత్రి వాసంశెట్టి సుభాష్ అనుచరులు ఓ దళిత యువకుడిపై దాడి చేశారంటూ సోషల్ విరీడియాలో జరుగుతోన్న ప్రచారంపై మంత్రి సుభాష్ స్పందించారు .. అమరావతిలో విరీడియాతో మాట్లాడిన ఆయన.. మొన్న అమలాపురం ఘటనలో ఉద్యోగాలు ఇప్పిస్తామని కొంతమంది డబ్బులు తీసుకున్నారు.. ఉద్యోగాలు రాకపోవడంతో డబ్బులు ఇచ్చిన వారు దాడి చేశారని తెలిపారు.. అయితే, దాడి చేసినవారు. నా అనుచరులు అని వైసీపీ బ్యాచ్.. నా పై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.. అవసరం లేని విషయాలు ట్రోల్ చేస్తున్నారని ఫైర్ అయ్యారు.. గత ప్రభుత్వంలో దాచుకున్న జగన్ మద్యం తాగి మాట్లాడుతున్నారు అంటూ ఎద్దేవా చేశారు.. ఇక, నా అనుచరులు దాడి చేశారు అంటున్నారు.. అనుచరులు అంటే నా తో తిరిగారా..? నా కారు ఎప్పుడ్కెనా ఎక్కారా..? అని ప్రశ్నించారు మంత్రి వాసంశెట్టి సుభాష్.. ఇక, సంక్షేమ పథకాల విషయంలో ప్రభుత్వం స్పష్టంగా ఉందన్నారు మంత్రి సుభాష్.. అర్హులు అందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్న ఆయన.. త్వరలో కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నాం అని ప్రకటించారు.. సంక్షేమంతో పాటు అభివృద్ధిపై కూడా దృష్టి పెట్టామని వెల్లడిరచారు.. మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రానికి ఐటీలో పెట్టుబడులు వస్తున్నాయి.. యువతకు కొత్త ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరుకుతున్నాయని మంత్రి వాసంశెట్టి సుభాష్..వెల్లడించారు.

# ఏఐ ద్వారా బీసీ హాస్టళ్ల పర్యవేక్షణ

**సంక్షేమశాఖ అధికారులతో మంత్రి సవిత సమీక్ష**



**విజయవాడ, జూలై23(నినాదం):** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా బీసీ హాస్టళ్ల పర్యవేక్షణ చేపట్టనున్నామని, త్వరలోనే దీనికి సంబంధించిన యాప్ రూపొందించనున్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఏఐతో బీసీ హాస్టళ్ల జవాబుదారీతనం మరింత పెరగనున్నట్లు- వెల్లడించారు. వచ్చే నెల 30లోగా హాస్టళ్లకు మంజూరైన మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. ఆదరణ 3.0 ద్వారా కుల వృత్తుదారులకు ఆధునిక పరికరాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. విజయవాడ నగరంలోని ఓ ప్రైవేటు- హోటల్ లో బుధవారం ఆయా జిల్లాల బీసీ సంక్షేమ శాఖాధికారులు, డీబీసీడబ్ల్యూఈవోలు, ఏబీసీడబ్ల్యూఈవోలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. ముందుగా బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్ల నిర్వహణ తీరుతెన్నులను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ వివరించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, బీసీ హాస్టళ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అడ్మిషన్లు పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే నెల అయిదో తేదీలోగా అడ్మిషన్లు పూర్తి చేయాలని స్పష్టంచేశారు. ముఖ ఆధారిత గుర్తింపు ద్వారా విద్యార్థుల హాజరులో ఆటంకాలు ఏర్పడితే, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొచ్చి సమస్య పరిష్కారించు కోవాలన్నారు. వచ్చే నెల అయిదో తేదీలోగా నిర్దేశిరచిన లక్ష్యం మేర అడ్మిషన్లు పూర్తి చేయాలని మంత్రి సవిత స్పష్టంచేశారు. బీసీ హాస్టళ్ల అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగానే గతం ప్రభుత్వం పెట్టిన డైట్ బిల్లుల బకాయిలు చెల్లించడమే కాకుండా, ఎప్పటికప్పుడు డైట్ బిల్లులు చెల్లిస్తున్నామన్నారు. హాస్టళ్లలో రాత్రి సమయాల్లో హెచ్ డబ్ల్యూవోలు ఉండాలని స్పష్టంచేశారు. హాస్టళ్ల పనితీరు మరింత మెరుగుపడాలంటే నిరంతర పర్యవేక్షణ అవసరమన్నారు. మంత్రిగా తాను అన్ని జిల్లాల్లో ఉన్న బీసీ హాస్టళ్లను, ఎంజేపీ స్కూళ్లను ఎప్పకటికప్పుడు ఆకస్మిక తనిఖీలు చేస్తున్నట్లు- వివరించారు. డీబీసీడబ్ల్యూఈవోలు, ఏబీసీడబ్ల్యూఈవోలు తరుచూ హాస్టళ్లను సందర్శించాలని, వీలైతే రాత్రి బస కూడా చేయాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించి టూర్ డైరీ రూపొందించాలని, ఆ డైరీని ప్రతి నెలా అయిదో తేదీలోగా రాష్ట్ర కార్యాలయానికి పంపించాలని తెలిపారు. హెచ్ డబ్ల్యూఎస్ లు రాత్రి సమయాల్లో హాస్టళ్లలో తప్పనిసరిగా బస చేయాల్సిందేనని మంత్రి సవిత స్పష్టంచేశారు. విద్యార్థులను బాధ్యతతో సొంత బిడ్డల మాదిరిగా చూసుకోవాలన్నారు. సన్న బియ్యం భోజనంతో విద్యార్థుల ఆనందంగా కడుపు నింపుకుంటు-న్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ హాస్టళ్లలో మరమ్మతులు చేపట్టామని మంత్రి సవిత వెల్లడించారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.13 కోట్లు వెచ్చించిందని అన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులతో పలు హాస్టళ్లలో మరుగుదొడ్లు నిర్మిస్తున్నా మన్నారు. ఈ పనులు ఆగస్టు 30వ తేదీ నాటికి పూర్తి చేయాలన్ని స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు బిల్లులు అందజేయాలని, దీనివల్ల నిధులు త్వరితగతిన మంజూరు చేయడానికి అవకాశం కలుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని బీసీ హాస్టళ్లలో ఆర్వో ప్లాంట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు- చేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. బీసీ బిడ్డల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని, హాస్టళ్ల జవాబుదారీ తనం మరింత పెంచేలా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)ను వినియోగించనున్నట్లు- మంత్రి సవిత తెలిపారు. ఏఐ ద్వారా మెనూ అమలు, పరిశుభ్రత పర్యవేక్షణ, విద్యార్థులు, సిబ్బంది హాజరు వంటి అంశాలను పర్యవేక్షించనున్నట్లు- తెలిపారు. ఏఐతో హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు- భద్రతతో కూడిన విద్య అందించనున్నట్లు- మంత్రి సవిత వెల్లడించారు. సీఎం చంద్రబాబునాయుడు స్ఫూర్తితో బీసీ హాస్టళ్ల అభివృద్ధికి పీ4 మోడల్ అమలు చేయనున్నట్లు- మంత్రి సవిత తెలిపారు. మార్గదర్శకులను గుర్తించి, బీసీ హాస్టళ్లను దత్తత ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. హాస్టళ్లలో అన్ని రకాల మౌలిక సదుపాయలు కల్పించడంతో పాటు- విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి తమవంతు సాయంగా ముందుకొచ్చే దాతలను గుర్తించాలని మంత్రి సవిత సూచించారు. దాతల ద్వారా సీఎస్ఆర్ నిధులు సేకరించాలన్నారు. బీసీ హాస్టళ్ల అభివృద్ధికి ప్రతి అవకాశాన్నీ వినియోగించుకోవాలని డీబీసీడబ్ల్యూఈవోలను, ఏబీసీడబ్ల్యూఈవోలను మంత్రి సవిత ఆదేశించారు. మహిళలకు అందజేస్తున్న ఉచిత కుట్టు- శిక్షణ విజయవంతం కావడంపై మంత్రి సవిత సంతృప్తి వ్యక్తంచేశారు. త్వరలోనే మహిళలకు కుట్టు- మిషన్లు అందజేయబోతున్నామన్నారు. కేవలం కుట్టు- మిషన్లు ఇవ్వడంతోనే సరిపెట్టకుండా, వారు తయారు చేసే దుస్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించాలని బీసీ కార్పొరేషన్ అధికారులను మంత్రి సవిత ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ చంద్రశేఖర్ రాజు, ఎంజేపీ స్కూళ్ల కార్యదర్శి మాధవీలత, 26 జిల్లాలకు చెందిన డీబీసీడబ్ల్యూఈవోలు, ఏబీసీడబ్ల్యూఈవోలు, ఎంజేపీ స్కూళ్ల కన్వీనర్లు, బీసీ కార్పొరేషన్ ఈడీలు పాల్గొన్నారు

# వైద్యారోగ్య శాఖ పరిధిలో సాధారణ బదిలీలు

**ఉద్యోగసంఘాలకు**
**మినహాయింపులపై స్పష్టత ఇవ్వాలి**
**ఇటీవలి బదిలీలపై**
**లెక్కలు తేల్చాలన్న మంత్రి సత్యకుమార్**



**అమరావతి, జూలై23(నినాదం):** వైద్యారోగ్య శాఖ పరిధిలో జరిగే సాధారణ బదిలీల్లో వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులకు మినహాయింపులిచ్చే విషయంపై స్పష్టత ఇవ్వాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఇటీవల సాధారణ బదిలీల పక్రియ ముగిసిన నేపథ్యంలో ఈ అంశంపై లెక్కలు తేల్చాలని ఆయన కోరారు. మంత్రిత్య శాఖ పరిధిలో ఇటీవల చేపట్టిన సాధారణ బదిలీల్లో నియమాల మేరకు 7,100కి పైగా వివిధ స్థాయిల్లో వైద్యులు, అధికారులు, ఇతర సిబ్బంది బదిలీ అయ్యారు. బదిలీల పక్రియలో భాగంగా 800కి పైగా సిబ్బంది వారివారి స్థానాల్లో కొనసాగారు. ఇందులో సింహ భాగంగా ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తమతమ స్థానాల్లో కొనసాగుతున్నారు. జిఎడి మార్గదర్శాల ప్రకారం గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఒకే చోట 9 సంవత్సరాలు కొనసాగవచ్చు. ఈ సాకుతో వారు ఒకే చోట సుదీర్ఘకాలంపాటు- కొనసాగడంపై పలు అభ్యంతరాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో ఈ విషయంపై అమలులో ఉన్న నియమాలు, మార్గదర్శకాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఇవి దుర్వినియోగం కాకుండా చూసేందుకు తగు ప్రతిపాదనలను రూపొందించాలని మంత్రి సత్యకుమార్ ఉన్నతాధికారుల్ని ఆదేశించారు. సాధారణ పాలనా శా(జిఎడి) గుర్తింపు పొందిన 6 ఉద్యోగ సంఘాల ప్రతినిధులు సాధారణ బదిలీలనుంచి వివిధ స్థాయిల్లో మినహాయింపు పొందారు. కార్మిక చట్టాల పరిధిలో పనిచేసే కొన్ని ట్రేడ్ యూనియన్లు కోర్టు ద్వారా తమ ప్రతినిధులకు మినహాయింపు పొందాయి. వీరికి మినహాయింపు అర్హత లేదని ఒక వాదన ఉంది. వైద్యారోగ్య శాఖ పరిధిలో జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయి కార్యాలయాల్లో వేలాది మంది రెగ్యులర్ సిబ్బంది పనిచేస్తారు. ఈ మూడు స్థాయిల్లో పలు సంఘాల ప్రతినిధులకు మినహాయింపు ఇవ్వాల్సిన పరిస్థితి ఏదురవడంతో ఇతర సిబ్బంది నుండి తీవ్ర అభ్యంతరాలు వెల్లడ్కెయ్యాయి. గుర్తింపు పొందిన సంఘాల ప్రతినిధులకు 9 సంవత్సరాల మినహాయింపును ఇచ్చే విషయంలో వివిధ రకాల వాదనలు వినిపిస్తున్నాయి. ఈ మినహాయింపును ఒకే విడతలో ఇవ్వాలా, వేరువేరు కాలాల్లో అన్వయించాలా అన్న అంశంపై స్పష్టత కొరవడడంతో...దీన్ని ఆసరాగా తీసుకొని కొందరు ప్రతినిధులు 15-20 సంవత్సరాల పాటు- ఒకే చోట విధులు నిర్వహిస్తున్నారు. తదుపరి సాధారణ బదిలీల్లో ఈ విషయంపై స్పష్టమైన విధానాన్ని అవలంబించడానికి తగు ప్రతిపాదనల్ని రూపొందించాలని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ సూచించారు. పలు సంఘాలు బదిలీల నుంచి తమ ప్రతినిధులకు మినహాయింపులు కోరుతున్న నేపథ్యంలో ఆయా అంశాలపై స్పష్టత రూపొందించాలని మంత్రి కోరారు.

# కమిటీల్లో వారికే ప్రాధాన్యత: సజ్జల




**తాడేపల్లి, జూలై23(నినాదం):** వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి, అనుబంధ విభాగాల రాష్ట్ర అధ్యక్షుడు ఆలూరు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో అన్ని అనుబంధ విభాగాల అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్స్‌తో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ.. అనుబంధ విభాగాలన్నీ ఫోకస్డ్‌గా ముందుకెళ్లాలని.. ఆర్గనైజేషన్ స్ట్రక్చర్‌పై సీరియస్‌గా దృష్టిపెట్టాలన్నారు. కమిటీల నియామకాలు పకడ్బందీగా చేయాలని.. ఎక్కడా పొరపాట్లకు తావు ఇవ్వకూడదని ఆయన సూచించారు. అనుబంధ విభాగాలు గట్టిగా నిలబడినప్పుడే ఎన్నికల్లో ధీటుగా నిలబడతామన్నారు. రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు పదాతి దళం సమర్థవంతంగా పని చేయాలని సజ్జల పిలుపునిచ్చారు. కొన్ని విభాగాలు మరింత ఫోకస్‌గా పనిచేయాల్సిన అవసరం ఉందని.. రాష్ట్ర కార్యవర్గం బలంగా ఉన్నప్పుడు మనం బలంగా ప్రజల్లోకి పార్టీ ఇమేజ్ తీసుకెళ్ళగలుగుతామన్న సజ్జల.. ఫైనల్‌గా ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి బాటలు వేయాలన్నారు. కమిటీల ఏర్పాటుపై సీరియస్‌గా దృష్టిపెట్టాలని.. కమిటీలన్నీ పూర్తయితే 14 లక్షల నుంచి 18 లక్షల మంది సైన్యం సిద్ధమవుతారు" అని సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పారు. "అనుబంధ విభాగాలు కమిటీల నియామకాలు త్వరితగతిన పూర్తిచేయాలి. పదవులు అలంకారప్రాయంగా కాకుండా పార్టీ బలోపేతంపై దృష్టిపెట్టాలి. పదవులు పొందిన వారంతా తగిన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించాలి. నిర్ణీత కాల పరిమితిలో కమిటీలు పూర్తి చేయాలి. క్రియాశీలకంగా ఉండగలిగేవారికి కమిటీలలో ప్రాధాన్యత ఇవ్వాలి. మనమంతా కలిసి పార్టీని బలోపేతం చేద్దాం. మరోసారి మన నాయకుడు జగన్‌ని సీఎం చేసుకుందాం" అని సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.

**ప్రజల తరుపున నిలబడదాం: ఆలూరు సాంబశివారెడ్డి**

వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి, అనుబంధ విభాగాల అధ్యక్షుడు ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ.. "అనుబంధ విభాగాలకు సంబంధించి అందరం కలిసి పనిచేద్దాం. మనమంతా కలిసి పార్టీని బలోపేతం చేయడంపై దృష్టిపెడదాం. నేను అందరితో సమన్వయం చేసు కుంటూ ముందుకువెళతాను. మన అనుబంధ విభాగాలు 30 ఉన్నాయి. ఇవి అన్నీ కూడా స్థానికంగా ఉన్న సమస్యలపై ఎప్పటికప్పుడు ఫోకస్ చేసి ప్రజల తరుపున నిలబడదాం. మన కార్యక్రమాలన్నీ కూడా ఎప్పటికప్పుడు మీడియాలో, సోషల్ మీడియాలో ప్రమోట్ చేసుకుని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకు వెళదాం.

**నెలకు ఒక కార్యక్రమం ఉండేలా ప్లాన్ చేసుకోవాలి**

రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఏ విధంగా చేయాలనే దానిపై అందరం సమన్వయంతో ముందుకెళదాం. కమిటీల నియామకంపై ప్రధానంగా దృష్టిపెడదాం. వీలైనంత త్వరగా కమిటీల నియామకం పూర్తి అవ్వాలి. ఈ నెలాఖరికి ఎట్టి పరిస్థితుల్లో అనుబంధ విభాగాల జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ అధ్యక్షులు నియమించుకోవాలి. ఆగష్టు నెలాఖరికల్లా గ్రామస్థాయి కమిటీలు కూడా పూర్తవ్వాలి. జగనన్నను మరోసారి సీఎం చేసుకునేందుకు మనమంతా గట్టిగా పనిచేద్దాం. ప్రజల తలరాతలు మారాలంటే, వారికి మంచి భవిష్యత్ అందాలంటే జగనన్న మరోసారి సీఎం అవ్వాలి" అని సాంబశివారెడ్డి పేర్కొన్నారు.

# ఏపీలో నాలుగు రోజుల పాటు వానలు



**విశాఖ, జూలై23(నినాదం):** ఏపీ ప్రజలకు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని బుధవారం వాతావారణ శాఖ తెలిపింది. ఈ క్రమంలో మత్స్యకారులు, రైతులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతం వాయువ్య బంగాళా ఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. ఫలితంగా నాలుగు రోజుల పాటు ఏపీలో వర్షాలు కురవనున్నట్లు విశాఖ వాతావరణ కేంద్రం అంచనా వేసింది. భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో పలు జిల్లాలకు ఆరెంజ్,ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. అల్లూరి, ఏలూరు, ఎన్టీఆర్, పల్నాడు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు..ఆరెంజ్ అలెర్ట్ అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావారి, పశ్చిమ గోదావారి కృష్ణా, గుంటూరు జిల్లాల్లో భారీ వర్షాలు..ఎల్లో వార్నింగ్ జారీ చేసింది. ఉత్తరాంధ్ర తీరం వెంబడి 45-65 కిమీ వేగంతో గాలులు ఉండే అవకాశం ఉంది. మత్స్యకారులు వేటకు వెళ్లరాదని,భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే ప్రాంతాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు అప్రమత్తం చేశారు. ఇంకా తీవ్ర వర్షాలు కురిసే అవకాశమున్నందున అప్రమత్తత అవసరం ఉందని సూచించారు.

# చంద్రబాబు సృష్టించిన బేతాళకథలే లిక్కర్ స్కాం : గోరంట్ల మాధవ్




**తాడేపల్లి, జూలై23(నినాదం):** వైఎస్సార్‌సీపీపై ఉన్న కక్ష సాధింపుల కోసం సీఎం చంద్రబాబు సృష్టించిన బేతాళ కథలే లిక్కర్ స్కాం కేసులని మాజీ ఎంపీ, వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి గోరంట్ల మాధవ్ మండిపడ్డారు. తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ చట్టాలను అమలు చేయడానికి బదులు రాజకీయ ప్రాపకం కోసం అంగలారుస్తున్న కొందరు పోలీస్ అధికారులే ఇటుంటి దిగజారుడు కుట్రలకు వంతపాడుతూ అక్రమ అరెస్ట్‌లు చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్ ముమ్మాటికీ అక్రమ అరెస్టేనని అందరికీ తెలుసునని అన్నారు. గీతదాటిన కొందరు పోలీస్ అధికారులు తమ ఆత్మగౌరవాన్ని చంద్రబాబుకు తాకట్టుపెట్టి, మొత్తం పోలీస్ వ్యవస్థకే మచ్చ తీసుకువస్తున్నారని ధ్వజమెత్తారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితులను గమనిస్తే వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల మీద కేసులు పెట్టడం, నోటీసులు ఇవ్వడం, రిమాండ్‌లకు పంపడం, అరెస్టులు చేయడం, కండిషన్ బెయిళ్లు, వారెంట్లు, సమన్లతో నిత్యం వేధింపులకు గురిచేస్తున్నారని మాధవ్ మండిపడ్డారు. "ప్రజల పక్షాన పోరాటాలు చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ని బయటకు రాకుండా చేయడానికి చేయని ప్రయత్నం లేదు. నిబంధనల ప్రకారం జెడ్ ప్లస్ కేటగిరి భద్రత కల్పించాల్సి ఉన్నా ఉద్దేశపూర్వకంగానే రక్షణ కల్పించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది. ఈ కారణంగానే వైఎస్ జగన్ సత్తెనపల్లి పర్యటనలో ప్రమాదం జరిగి సింగయ్య మరణించారు. ప్రమాదవశాత్తు జరిగిన మరణాన్ని సీరియస్ నేరం కింద కేసు నమోదు చేయడం చూస్తుంటే కొంతమంది పోలీసులు ఎంత దారుణంగా దిగజారి వ్యవహరిస్తున్నారో అర్థమవుతోంది.

**వైఎస్ జగన్ లక్ష్యంగా మిథున్‌రెడ్డి అరెస్ట్:**

వైఎస్ జగన్‌ని ఎలాగైనా ఇబ్బంది పెట్టాలన్న ఉద్దేశంతో వైఎస్సార్‌సీపీ హయాంలో జరగని లిక్కర్ స్కాంను జరిగినట్టు సృష్టించి ఆయనకు సన్నిహితంగా ఉండేవారిని అక్రమంగా అరెస్టులు చేశారు. మా నాయకులు వైయస్ జగన్‌ని ఇబ్బంది పెడితే వైయస్సార్సీపీని లేకుండా చేయొచ్చన్న లక్ష్యంతో ముఖ్య నాయకుల మీద అక్రమ కేసులు నమోదు చేసి జైళ్లకు పంపుతున్నారు. ఇందులో భాగంగానే మా పార్టీ ఎంపీ మిథున్ రెడ్డిని జైలుకు పంపారు. చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఎదుర్కోలేక, వారు పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్నారన్న కారణంతో ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. వైఎస్ జగన్‌తో పాటు వైఎస్సార్‌సీపీ నాయకుల మీద వ్యక్తిత్వ హననం చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉండగా 2014-19 మధ్య చంద్రబాబు హయాంలో జరిగిన లిక్కర్ స్కాంను ఆధారాలతో సహా బయటకు తీసి ఆయన మీద కేసు నమోదు చేయడాన్ని చంద్రబాబు ఓర్వలేకపోతున్నారు. అందుకే వైఎస్సార్‌సీపీ మీద కక్ష కట్టి వైఎస్సార్‌సీపీ హయాంలో జరగని లిక్కర్ కుంభకోణాన్ని జరిగినట్టు తప్పుడు కథనాలు రాసి, భయపెట్టి తీసుకున్న వాంగ్మూలాలతో అక్రమ అరెస్టులు చేస్తున్నారు.

**బెయిల్‌పై ఉండి సీఎంగా పనిచేస్తున్న చంద్రబాబు:**

చంద్రబాబు పబ్లిసిటీ పిచ్చి కారణంగా గోదావరి పుష్కరాల్లో 29 మంది అమాయక భక్తులు చనిపోయారు. చంద్రబాబు పాల్గొన్న కందుకూరు, గుంటూరు టీడీపీ కార్యక్రమాల్లో తొక్కిసలాట జరిగి మరో 10 మంది చనిపోయారు. కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వైకుంఠ ఏకాదశి టోకెన్ల కోసం వచ్చి తిరుపతిలో ఆరుగురు, సింహాచలంలో ఏడుగురు చనిపోయారు. తెలంగాణలో ఓటుకు కోట్లు ఇస్తూ అడ్డంగా దొరికిపోయిన కేసులో చంద్రబాబు మీద ఏసీబీ కేసు రిజిస్టర్ చేసింది. అది ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉంది. ఇవి కాకుండా లిక్కర్ స్కాం, రింగ్‌రోడ్ అలైన్ మెంట్ స్కాం, అసైన్డ్ ల్యాండ్ స్కాం, ఏపీ ఫైబర్ నెట్ స్కాం, స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణాల్లో చంద్రబాబు నిందితుడిగా ఉన్నాడు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్ట్ కాబడి 50 రోజులకు పైగా జైలు జీవితం గడిపి అనారోగ్య కారణాలతో బెయిల్‌పై బయటకొచ్చారు. ఇవి కాకుండా ఎమ్మెల్యే అయిన తొలినాళ్లలో చంద్రబాబు మీద ఏలేరు భూ కుంభకోణం కేసు నమోదైంది.

### నేతల ఆర్థిక అవినీతికి
# చెక్ పెట్టేదెలా?

ఎడిటోరియల్

తెలుగు రాష్ట్రాల్లో అప్పులు చేసిన నేతలను తిడుతూ పోతున్న ప్రస్తుత సిఎంలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు లు కూడా అప్పులనే ఆశ్రయిస్తున్నారు. అప్పులతోనే పాలన సాగిస్తున్నారు. ఆర్థిక నియంత్రణ లేకుండా పోతోంది. దుబారా ఖర్చులు విపరీతంగా ఉన్నాయి. వారి రక్షణకు విపరీతంగా ఖర్చు చేస్తున్నారు. దీనికి తోడు జీత భత్యాలు కూడా విపరీతమే. ఎమ్మెల్యేలు, మంత్రులు ఇతరలు జీతభత్యాలు కూడా లెక్కకు మిక్కిలి ఖర్చు చేస్తున్నారు. వీటిని తగ్గించే ప్రయత్నాలు లేవు. ఇక ఓట్ల కోసం ఉచిత పథకాలను కొనసాగిస్తున్నారు. ఇవన్నీ ఆలోచిన చేసి, ఖర్చులు తగ్గించుకోవాలన్న ప్రయత్నం జరగడం లేదు. ఇద్దరు సిఎంల ధోరణి ఇలాగే ఉంది. గతంలో పనిచేసిన కెసిఆర్, జగన్‌లు కూడా ఇంతకు మించి అన్నట్లు ప్రజాధనాన్ని దుబరా చేశారు. వేలకోట్లు వెనకేసుకున్నారు. నష్టపోతే పోయేది ప్రజలే అన్న ధోరణిలో పాలన సాగించారు. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు విపక్షంలో ఉన్న బిఆర్‌ఎస్, వైకాపాల తీరు ఒక్కటిగానే ఉంది. ప్రభుత్వంలో ఉండగా అలానే ఉండేది. ఇద్దరి మనస్థత్వాలు ఒక్కటే అన్నది మెల్లగా ఇప్పుడు జనాలకు అర్థం అవుతోంది. అధికారంలో ఉండగా అడ్డూ అదుపు లేకుండా వ్యవహరించారు. నియంతృత్వ పోకడలతో ప్రజాధనాన్ని మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు పెట్టారు. నియంతల్లా పాలించారు. చరిత్రలో నియంతలను చూడకున్నా.. ఎలా ఉంటారో ఈ ఇద్దరినీ చూసిన వారికి అర్థం అయివుంటుంది. తెలంగాణ సెంటిమెంట్‌ను అడ్డం పెట్టుకుని నయా నియంతలా వ్యవహరించిన కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసి, వ్యవస్థలను భ్రష్టు పట్టించి.. ఇప్పుడు ఎదురుదాడి విమర్శలతో తప్పులను కప్పి పుచ్చుకునేందు తంటాలు పడుతున్నారు. అందుకే అధికార రుచి మరిగిన ఈ ఇద్దరూ ..మరోమారు అధికారంలో ఉండేలా పథకాల రచన చేసి రాష్ట్రాలను దోచేశారు. ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేసి రాష్ట్రాలను దివాళా తీయించారు. పథకాల పేరుతో నగదును దోచి పెట్టారు. చేతికి ఎముక లేదన్నట్లుగా పథకాల రూపకల్పనతో నగదు బదిలీలు చేశారు. అభివృద్ధి ఎరుతో అప్పులు చేసి సంపద సృష్టించామని గొప్పలు చెప్పారు. ప్యాలెస్‌లు కట్టుకున్నారు. సిఎం క్యాంప్ కార్యాలయం, సచివాలయం పేరుతో కెసిఆర్ దుబారాకు తెరలేపారు. కాళేశ్వరంతో రాష్ట్రాన్ని దివాళా తీయించారు. ఇక జగన్ విశాఖలో రాజప్రాసాదాలు నిర్మించు కున్నారు. ఎల్లప్పుడూ తమదే అధికారం అని విర్రవీగారు. పేదవాడికి ఓ చిన్న ఇల్లుకు నానా తంటాలు పడ్డా, తమకు మాత్రం రాజప్రాసాదాలు కావాలని భావించారు. ఇంతగా డబ్బును వినియోగించి, ప్రజల చెమటను విలాసాలకు ఉపయోగించేశారు. కరిమింగిన వెలగపండులా ఇప్పుడు పరిస్థితి అంతా డొల్లగా మారింది. ఇద్దరూ అధికారం కోల్పోయాక కానీ అసలు విషయం ప్రజలకు కూడా తెలియలేదు. ఎంతగా అంటే రాష్ట్రం కోలుకోలని విధంగా అప్పులు చేశారు. ఈ అప్పులను తీర్చడమెలా అన్నది పక్కన పెట్టిన రేవంత్, చంద్రబాబులు ఉచిత పథకాలను కొనసాగిస్తూనే ఉన్నారు. వ్యక్తిగత దుబారాను తగ్గించు కోవడం లేదు. హెలికప్టర్లు, ప్రత్యేక విమానాల్లో ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. ఇక అప్పులు చేసి రాష్ట్రాలను దివాళా తీసిన బిఆర్‌ఎస్, వైకాపా నేతలు..మొగుడిని కొట్టి మొగసాలకు ఎక్కిందన్న సామెతలా..చేసిన తప్పులన్నీ చేసి, ఇప్పుడేమో నానాయాగీ చేస్తున్నారు. ఎపిలో అక్రమాలు, అహింస రాజ్యమేలు తున్నాయని జగన్ గగ్గోలు పెడుతున్నారు. పోలీస్ అధికారులపై జులుం ప్రదర్శించడం కూడా జరిగి పోయాయి. పరామర్శల పేరుతో నానా హంగామా సృష్టించారు. తనకు విపక్ష హోదా ఇవ్వడానికి భయపడుతున్నారని కూడా విమర్శలు చేస్తున్నారు. అధికారంలో ఉన్నా, లేకున్నా హుందాతనం ప్రదర్శించడంలో కెసిఆర్ ఆయన పరివారం, ఇటు జగన్ ఆయన పరివారం విఫలం అయ్యారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో అధికార మార్పిడి జరిగిన తర్వాత అప్పట్లో పరిస్థితులు ఎలా ఉండవో ఇప్పుడు ఎలా ఉన్నాయో ప్రజలకు అర్థం అవుతోంది. ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు ఇంతగా ఎందుకు దిగజారిపోయారా అని అనుమానం కలుగుతోంది. ఎపిలో జగన్ అధికారంలో ఉండగా ఒక రకమైన భయానక వాతావరణం ఉండింది. బయటకు విమర్శలు చేస్తే....యూ ట్యూబర్లపైనా కేసులు పెట్టి వేధించిన ఘటనలు చూశాం. ప్రజలంతా భయం గుప్పిట్లో బతికారు. జగన్‌తో పాటు ఆయన కోటరీలో ఉన్న వారి వల్ల అధికార యంత్రాంగం చేష్టలుడిగి చూసింది. తెలంగాణలో కూడా అధికార వ్యవస్థ భ్రష్టుపట్టి పోయింది. ఫోన్ ట్యాపింగ్‌తో ప్రత్యర్థుల ఫోన్లను ట్యాప్ చేశారు. అధికార దుర్వినియోగం విపరీతంగా సాగింది. ప్రగతి భవన్ పేరిట ప్యాలెస్‌ను పోలిన భవనాన్ని నిర్మింపజేసి అందులో నుంచి కాలు బయటపెట్టకుండా కనుసైగలతో రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు. అయినా ఆయనతో పాటు కొడుకు, అల్లుడి తీరులో మార్పు కనిపించడం లేదు. పాశ్చాత్తాపం కానరావడం లేదు. బటన్లను నొక్కడం వల్ల మళ్లీ అధికారంలోకి వస్తామని జగన్ నమ్మి అడ్డగోలు పనులు చేశారు. అందుకే జగన్‌ను జనం కసిగా ఓడించినా.. కారణాలు తెలుసుకోలేక పోతున్నారు. ఆత్మవిమర్శల చేసుకోవడం లేదు. రోడ్డెక్కి నానా హంగామా చేయాలని చూస్తున్నారు. అందుకే ప్రజలతో పాటు, అణచివేతకు గురైన నేతలు తమకు ఎదురైన అనుభవాలను గుర్తుచేసుకుంటూ పగ తీర్చుకోవాలని రగిలిపోతున్నారు. సొంత చెల్లెళ్లు వైఎస్ షర్మిల, డాక్టర్ సునీతలు చేస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పడం లేదు. చేసిన తప్పులను పక్కన పెట్టిన బిఆర్‌ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావు, కవితలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తూర్పార పట్టే పనిలో పడ్డారు. గత ఐదేళ్ల పాలనా అనుభవాలను దృష్టిలో పెట్టుకొని కెసిఆర్, జగన్‌లు తమ విధానాలు మార్చుకోవాలి.పాశ్చాత్తాపం ప్రకటించాలి. పాలకుల అవినీతిపై ఖచ్చితంగా విచారణ జరగాలి. శిక్షలు పడాలి. అందుకు ఇప్పుడున్న వ్యవస్థలో సాధ్యం కాదు. లోక్‌పాల్ వంటి వ్యవస్థను ఏర్పాటు చేస్తేనే పాలకుల అవినీతిని అరికట్టగలం. అక్కడే సమగ్ర విచారణ జరగగలదు. ఈ విషయంలో ప్రజలంతా లోక్‌పాల్ కోసం ఉద్యమించాలి. రాజకీయ అవినీతిపై ప్రజలే యుద్ధం చేయాలి.

### ఆదాయ పన్నులతోనే
# దేశ సమగ్రాభివృద్ధి !

**'జాతీయ ఆదాయ పన్ను దినోత్సవం" సందర్భంగా)**

24 జూలై 1860 రోజున 'సర్ జేమ్స్ విల్సన్' చొరవతో తొలిసారి ఆదాయ పన్ను విధానాన్ని ప్రారంభించబడి, దేశ ఆర్థిక చరిత్రలో ఒక విప్లవాత్మక ఘట్టంగా నిలిచి పోయింది. వ్యక్తులు, వ్యాపార సంస్థల ఆదాయాన్ని బట్టి ప్రతి ఆర్థిక సంవత్సరం నిర్ణీత పన్నులను వసూలు చేయడాన్ని "ఆదాయ పన్ను" లేదా "ఇన్‌కమ్ ట్యాక్స్" అని అంటున్నాం. తర్వాత ఆదాయ పన్ను వసూళ్ల విధానంలో విప్లవాత్మక మార్పులు రావడానికి 1860 ఆదాయ పన్ను విధానం పునాదిగా "ఇన్‌కమ్ టాక్స్ చట్టం, 1922" అమలులోకి వచ్చింది. 1922 నాటి చట్టం ద్వారా ఒక పటిష్ఠ పరిపాలనా పద్ధతి ప్రకారం ఆధునిక రీతుల్లో భారతీయుల నుంచి ఆదాయ పన్నులను వసూలు చేయడం కొనసాగుతోంది. భారత ప్రభుత్వం 1924లో తీసుకువచ్చిన "సెంట్రల్ బోర్డ్ ఆఫ్ రెవిన్యూ చట్టం" రావడం, చట్టబద్ధమైన ఆదాయ పన్ను అధికారుల (ఇన్‌కమ్ టాక్స్ ఆఫీసర్స్) సమూహం ఆదాయ పన్ను శాఖలో భాగం అయ్యారు.

**ఆదాయ పన్ను శాఖలో విప్లవాత్మక మార్పుల చరిత్ర:**

1946లో గ్రూప్ – ఏ స్థాయి అధికారులను నియమించి వారికి బొంబాయి, కలకత్తాల్లో శిక్షణ ఇవ్వడం జరిగింది. 1957లో "ఇండియన్ రెవిన్యూ సర్వీసెస్ స్టాఫ్ కాలేజీ" స్థాపనతో ఆదాయ పన్ను వృత్తిలో విప్లవాత్మక మార్పులకు అవకాశం ఏర్పడింది. 1981లో ఎలక్ట్రానిక్ చాలాన్ విధానం, కంప్యూటరైజేషన్ ప్రక్రియ ప్రవేశపెట్టబడింది. 2009లో బెంగుళూరులో "సెంట్రల్ ప్రాసెసింగ్ సెంటర్" రావడంతో ఒకే సారి అనేక ప్రక్రియలు చేయడం సుసాధ్యం అయ్యింది. 2014లో జాతీయ స్థాయిలో ఆదాయ పన్ను వెబ్‌సైట్ రావడం, 2020లో "వివాద్? సె విశ్వాస్ స్కీమ్" ప్రవేశపెట్టడంతో పలు సమస్యలకు పరిష్కారాలను సులభంగా ఇవ్వడం జరుగుతున్నది. 2021లో ఈ–ఫైలింగ్ పోర్టల్‌ను ప్రారంభించారు.

**సాలీనా రూ: 20 లక్షల కోట్ల పన్ను వసూళ్లు:**

నేడు అర్హత కలిగిన పౌరుల నుంచి వేతనాలు, గృహ ఆస్తులు, వ్యాపారాలు, వృత్తులు, క్యాపిటల్ గేయిన్స్, ఇతర మార్గాల్లో ఆదాయాల నుంచి నిర్ణయించిన నిష్పత్తిలో ఇన్‌కమ్ టాక్స్ వసూలు చేయడం జరుగుతోంది. ఒక నాడు భారత కేంద్ర ప్రభుత్వం సాలీనా రూ: 30 లక్షల పన్ను వసూళ్లు నమోదు కాగా, 2023–24లో రూ: 12.01 లక్షల కోట్లు, నేడు దాదాపు రూ: 20 లక్షల కోట్ల ఆదాయ పన్నుల వరకు వసూలు చేసే స్థాయి వచ్చింది. దేశాభివృద్ధి, దేశ భద్రత, పౌర సేవలు, ఆర్థికాభివృద్ధి రంగాలకు ఈ ఆదాయ పన్ను వసూళ్లను ఖర్చు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నది.


నేడు దేశవ్యాప్తంగా 165వ జాతీయ ఆదాయ పన్నుల దినోత్సవం జరుపుకుంటున్న వేళ, ప్రతి పౌరుడు తమ తమ ఆదాయాలను బట్టి పన్నులను విధిగా చెల్లించడానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలి. నాగరిక పౌర సమాజం ఆదాయ పన్నులను స్వచ్ఛందంగా చెల్లించాలి. ఆదాయ పన్ను శాపం కాదని, అది ఒక బాధ్యత అని తెలుసుకోవాలి. నేటి ఆధునిక పౌర సమాజంలో ఆదాయ పన్నులను ఎగవేత ఓ గర్వంగా తీసుకోబడుతున్నది. ఏ ఇతర ప్రభుత్వ రంగ విభాగంలో లేని నేరస్థులు నేడు ఆదాయ పన్నుల శాఖలో ఉన్నట్లు విశ్లేషిస్తున్నారు. ఒక దేశభక్తి కలిగిన పౌరుడిగా అర్హత కలిగిన ప్రతి పౌరుడు తన వార్షిక ఆదాయాన్ని బట్టి పన్నులు చెల్లించడానికి ముందుకు రావాలని కోరుకుందాం, ఆదాయ పన్ను చెల్లించే పౌరులను మనసుల్లోన సన్మానించుకుందాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# ఎడారిలో ఒయాసిస్సు.. దుబాయ్ అభివృద్ధి

**అక్కడి అభివృద్ధిలో భారతీయు పాత్ర**
**2047 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్**
**జనవరి నాటికి క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ ఏర్పాటు**
**పెట్టుబడులకు అనుకూలంగా ఆంధ్రప్రదేశ్**
**ఆన్‌లైన్‌లోనే ఏకకాలంలో**
**అనుమతుల ప్రక్రియ**
**ఇన్వెస్టోపియా గ్లోబల్ ఏపీ సదస్సులో సీఎం చంద్రబాబు**





**విజయవాడ, (నినాదం):** సంక్షోభాలను అవకాశాలుగా మలచుకుంటేనే అభివృద్ధి సాధ్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. ఆర్థిక సంస్కరణలు, 1995లో టెక్నాలజీ రివల్యూషన్‌తో పరిస్థితి మారిందని తెలిపారు. ఏడారి నుంచి స్వర్గాన్ని సృష్టించిన దేశం దుబాయ్ అని కొనియాడారు. సరికొత్త ఆలోచనలతోనే కొత్త ఆవిష్కరణలు సాధ్యమని నొక్కిచెప్పారు. వికసిత్ భారత్‌తో 2047 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతోందని వ్యాఖ్యానించారు. ఏపీలో 2026 జనవరి నాటికి క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ ఏర్పాటు- చేస్తామని ప్రకటించారు.

యూఏఈ అభివృద్ధిలో భారత్ భాగస్వామ్యం హర్షణీయమని అన్నారు. ఇదే సందర్భంలో దుబాయ్‌ను చూస్తుంటే తనకు అసూయ వేస్తోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. దుబాయ్‌లో ఎడారి ప్రాంతాలు, బీచ్‌లు పర్యాటకులకు ఆహ్లాదకర అను భూతిని కలిగిస్తాయని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానిం చారు. ఎడారి నుంచి స్వర్గాన్ని సృష్టించిన దేశం దుబాయ్ అని, పట్టుదలకు అది నిదర్శనంగా నిలి చిందని అన్నారు. విజయవాడలో నిర్వహించిన ఇన్వెస్టోపియా గ్లోబల్ ఏపీ సదస్సుకు సీఎం హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 'దుబాయ్‌లో ఎడారి ప్రాంతాలు, బీచ్‌లు పర్యాట కులకు ఆహ్లాదకర అనుభూతిని కలిగిస్తాయి. యూఏఈ అభివృద్ధిలో భారత్ భాగస్వామ్యం ఉండటం సంతోషకరం అన్నారు. సంక్షోభాలను అవకాశా లుగా మలచుకుంటేనే అభివృద్ధి సాధ్యం.నూతనంగా ఆలోచించడం వల్లే కొత్త ఆవిష్కరణలు పుట్టు-కొస్తున్నాయి. యూఏఈతో భారత్‌కు మంచి సంబంధాలు ఉన్నాయి.ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో భారత్‌కు అపార అవకాశాలు వచ్చాయి. ఉమ్మడి ఏపీలో విజన్ 2020 రూపొందించి రాష్ట్రాభివృద్ధి మెరుగుపరిచాం. రాష్ట్రంలో 2026 జనవరి నాటికి క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీ ఏర్పాటు- చేస్తాం. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 575 సేవలు అందిస్తున్నాం. ఏ పని కావాలన్నా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఉండదన్నారు. ఆగస్టు 15 నాటికి అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే అందుబాటులోకి తీసుకొస్తున్నాం. మెరుగైన సాంకేతికతతో అద్భుతాలు సృష్టించే కాలమిది. ఆరోగ్యం, సంపద, సంతోషకర సమాజ స్థాపనే మా లక్ష్యం. ప్రభుత్వం, ప్రైవేటు- భాగస్వామ్యంతో రహదారుల వంటి అన్ని పనులు చేస్తున్నాం అని తెలిపారు. కొత్తగా పీ4 విధానం తీసుకొస్తున్నాం.. పబ్లిక్, ప్రైవేటు-, పీపుల్ పార్టనర్‌షిప్. లులు మాల్ అంతర్జాతీయంగా రిటైల్ కేంద్రాలు నిర్వహిస్తోంది. దావోస్‌లో నాలుగైదు సార్లు లులు మాల్ ప్రతినిధులను కలిసి ఏపీలో పెట్ట-బడులు పెట్టాలనికోరాం.విజయవాడ,విశాఖలో లులు మాల్స్ ఏర్పాటుకు ఆ సంస్థ ముందుకొచ్చింది. భవిష్యత్ అంతా గ్రీన్ ఎనర్జీదే. గ్రీన్ హైడ్రోజన్, అమ్మోనియా ఎగుమతులకు విశాఖ, కాకినాడకు విస్తృత అవకాశాలు ఉన్నాయి. మొట్ట మొదటి హైడ్రోజన్ వ్యాలీ ఏపీనే. గ్రీన్ ఎనర్జీలో ఆకాశమే హద్దుగా అవకాశాలు ఉన్నాయి. త్వరలోనే గూగుల్ విశాఖలో అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేయనుందని వివరించారు. ఆరోగ్య రంగంలోనూ బిల్‌గేట్స్ ఫౌండేషన్‌తో పనిచేస్తున్నాం. సుందరమైన హరిత నగరంగా అమరావతిని నిర్మిస్తాం. ఈ ఏడాది 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షిస్తాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం మార్చుకున్నాం. రాష్ట్రంలో మౌలిక వసతులకు ఎలాంటి కొరత లేదు. పోర్టులు, ఎయిర్‌పోర్టులు, మౌలిక సదుపాయాలు ఉన్నాయి. నీటి వనరుల పరంగా, వ్యవసాయ రంగంలో ఏపీ అగ్రస్థానంలో ఉందని సీఎం వివరించారు. నేను జనవరిలో అబ్దులాబిన్‌ను కలిశాను.. అప్పుడు ముందు ఏపీకి రావాలని కోరాను. ఏపీ గురించి మీకు అప్పుడే అర్థం అవుతుందని చెప్పాను. ఇచ్చిన మాట ప్రకారం ఆయన ముందు ఆంధ్రప్రదేశ్‌కే వచ్చారు. యూఏఈని ఓ దేశంగా చూస్తే ప్రతి దేశానికి కొంత అడ్వాంటేజ్ ఉంటుంది. దుబాయ్ ప్రాంతంలో 50 డిగ్రీల టెంపరేచర్, ఎడారి ఉన్నా ఆ ప్రాంతాన్ని వారు స్వర్గంలా మార్చారు. అక్కడి అభివృద్ధిని చూశానని.. వారు ఇంటర్నెట్ సిటీకి రూపకల్పన చేస్తే.. నేను హైటెక్ సిటీ ఏర్పాటు- చేశా. 2021లో మనం కరోనా వల్ల భయపడ్డాం.. ఆ సమయంలో యూఏఈ ఇన్వెస్టోపియాను తీసుకువచ్చారు. డిఫరెంట్‌గా ఆలోచిస్తే మనం ఉన్నత శిఖరాలకు చేరుకుంటాం. ఇండియాను ఎవ్వరూ వ్యాపార పరంగా విస్మరించలేరు. డెమోగ్రాఫిక్, డివిడెంట్ కేవలం ఇండియాకు మాత్రమే ఉంది. చాలా దేశాలు వయస్సు సమస్యతో ఇబ్బందులు పడుతున్నాయి. ఇండియాలో సరైన సమయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఉన్నారు' అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. '2024 నుంచి 2025లో వంద బిలియన్ యూఎస్ డాలర్ల వ్యాపారం యూఏఈకి ఇండియాకు మధ్య జరిగింది. గత పదేళ్లగా 11వ స్థానం నుంచి నాల్గో స్థానానికి ఇండియా చేరుకుంది. 2047కి ఇండియా ప్రపంచంలోనే నెంబర్ వన్ అవుతుంది. ఆదిశగా మేము ప్రయత్నం చేస్తున్నాం.జనవరి 1నాటికి మొదటి క్వాంటం కంప్యూటింగ్ ఏపీ నుంచి పని చేస్తుంది. మీరు ఇండియాలో పెట్టు-బడులు పెడితే అన్ని అనుమతులు ఆన్‌లైన్ ద్వారా ఇస్తాం. మీరు ఏ ప్రభుత్వ ఆఫీసులకు వెళ్లాల్సిన అవసరం లేదు. మా హ్యాండ్ హోల్డింగ్ ఉంటుంది. దుబాయ్, యూఏఈ ప్రభుత్వాలు ఈ విషయంలో చాలా బాగా పనిచేశాయి. గతంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మా నినాదం.. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ నినాదం. ఏపీకి యూనిక్ అడ్వాంటేజ్‌లు ఉన్నాయి. 1000 కిలోమీటర్ల తీరప్రాంతం ఉంది. ఉత్తర, దక్షిణ భారత దేశాలను రైల్వే ద్వారా కలిపేది విజయవాడ మాత్రమే. ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలు మన పోర్టుల ద్వారా కనెక్ట్ కావాలని అనుకుంటు-న్నాయి. ఏ ఇతర రాష్ట్రాలు పెట్టు-బడిదారులకు ఇంత బలాన్ని ఇవ్వలేదు. సోలార్, విండ్, పంప్ ఎనర్జీ, పోర్టులు ఉండటం అమ్మోనియా, గ్రీన్ ఎనర్జీలకు ఎంతో కీలకం అవుతాయి. మొదటి హైడ్రోజన్ వ్యాలీ ఏపీ నుంచి వస్తుంది. పాపికొండలు, అరకు వ్యాలీ, లంబసింగి లాంటి ప్రాంతాలు మదనపల్లి, అనేక దేవాలయాలు రాష్ట్రంలో ఉన్నాయి. త్వరలోనే విజయవాడ నుంచి మక్కా వరకూ నేరుగా విమానం పంపుతాం. కమర్షియల్, హాస్పిటాలిటీ-, టూరిజంలలో అనేక ఉపయోగాలు ఉన్నాయి. త్వరలోనే విశాఖకు గూగుల్ వస్తుందని.. ప్రపంచంలోనే అతిపెద్ద డేటాసెంటర్ పెడుతోంది' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సదస్సుకు పలు దేశాల ప్రతినిధులు హాజరై పెట్టుబడి అవకాశాలు, ఆర్థికాభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించారు. ఏపీలో పెట్టుబడులు ప్రోత్సహించడమే లక్ష్యంగా పారిశ్రామిక వేత్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు విజయవాడలోసమ్మిట్ నిర్వహించారు.యూఏఈ పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ఈ సదస్సు జరి గింది. భారత్-యూఏఈ ఆర్థిక సంబంధాల బలోపేతంపై చర్చించారు. పెట్టుబడులకు ముఖద్వారంగా ఏపీ అనే అంశంపై సీఎం మాట్లాడారు. సమావేశంలో ఇన్వెస్టోపియా సీఈఓ డాక్టర్ జీన్ ఫేర్స్, సీఐఐ వైస్ ప్రెసిడెంట్, భారత్ బయోటెక్ ఎండీ డాక్టర్ సుచిత్ర కె.ఎల్ల, పాల్గొన్నారు.

# ఉపరాష్ట్రపతి రాజీనామాపై తొలగని ఉత్కంఠ

**ఆ రోజు రాత్రి ధన్‌ఖడ్ రాష్ట్రపతిని కలిశారా**
**జాతీయ మీడియాలో ఆశ్చర కథనాలు**
**తదుపరి ఉప రాష్ట్రపతి ఎన్నికపై ఇసి దృష్టి**



**న్యూఢిల్లీ,(నినాదం):** ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాపై అనుమానాలను వ్యక్తం అవుతూనే ఉన్నాయి. ఆయన రాజీనామా వెనక లోతైన కారణం ఉంటుందని కాంగ్రెస్ ఆరోపిస్తుంది. అధికార బిజెపి మాత్రం ఎలాంటి వ్యాఖ్యలు చేయడం లేదు. అలాగే ధన్‌ఖడ్ కూడా తన రాజీనామాపై ఎలాంటి ప్రకటనా చేయలేదు. మొత్తానికి ఈ సస్పెన్స్ ఇప్పట్లో తెరపడేలా లేదు. ఇదిలావుంటే అనూహ్యంగా ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేసి అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసిన జగ్‌దీప్ ధన్‌ఖడ్ తన రాజీనామాకుముందు ఎలాంటి ముందస్తు షెడ్యూల్ లేకుండా రాష్ట్రపతి కార్యాలయానికి వెళ్లినట్లు సమాచారం. సోమవారం రాత్రి ఆయన రాష్ట్రపతి భవన్‌ను సందర్శించినట్లు తెలుస్తోంది. సోమవారం రాత్రి 9 గంటలకు ధన్‌ఖడ్ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో భేటీ- అయ్యారని.. తన రాజీనామా లేఖను అందించారని సమాచారం. అరగంట తర్వాత తన రాజీనామా లేఖను 'ఎక్స్' లో ఆయన పోస్టు చేశారు. అయితే.. ఎలాంటి ముందస్తు షెడ్యూల్ లేకుండా ఆయన రాష్ట్రపతి భవన్‌ను సందర్శించడం పలువురిని ఆశ్చర్యపరిచింది.ఎలాంటి ముందస్తు షెడ్యూల్ లేకుండా రాష్ట్రపతి కార్యాలయానికి ధన్‌ఖడ్ రావడంపై రాష్ట్రపతి కార్యాలయ సిబ్బంది మొదట గందరగోళానికి గురైనట్లు- పలు మీడియాల్లో వార్తలు వస్తున్నాయి. రాష్ట్రపతి భవన్‌ను సందర్శించే వారి షెడ్యూల్ చాలా రోజుల ముందుగానే సిద్ధమవుతుంది. అయితే.. ఒక సీనియర్ రాజ్యాంగ నేత ఎలాంటి అపాయింట్‌మెంట్ లేకుండా రాష్ట్రపతి భవన్‌లో కనిపించడం ఇటీవల ఇదే తొలిసారి కావొచ్చని పలువురు పేర్కొంటు-న్నారు. ఇక ధన్‌ఖడ్ రాకతో వెంటనే అప్రమత్తమైన రాష్ట్రపతి భవన్ సిబ్బంది..చివరి నిమిషంలో వీరి భేటీకి అన్ని ఏర్పాట్లు- చేసినట్లు- సమాచారం. ఇక ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ చేసిన రాజీనామాను మంగళవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదించిన విషయం తెలిసిందే. అనంతరం హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ సంతకంతో కేంద్రహోంశాఖ గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ధన్‌ఖడ్ రాజీనామాతో కొత్త ఉప రాష్ట్రపతి వచ్చేవరకు ఇక రాజ్యసభను డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నడపనున్నారు. ఈ క్రమంలో ఉప రాష్ట్రపతి ఎన్నిక ప్రక్రియ ప్రారంభమైంది. ఎన్నిక నిర్వహించడానికి ఈసీ సిద్ధమవుతోంది. ఇందులోభాగంగా లోక్‌సభ, రాజ్యసభలోని ఎలక్టోరల్ కాలేజీ ఎంపీలను సంప్రదిస్తోంది. రిటర్నింగ్ ఆఫీసర్ల పేర్లను ఖరారు చేసేందుకు చర్యలు చేపట్టింది.ఉప రాష్ట్రపతి పదవికి జగ్‌దీప్ ధన్‌ఖడ్ రాజీనామా చేయడంతో.. తదుపరి ఆ పదవిని చేపట్టబోయే వారు ఎవరనేది ఆసక్తికరంగా మారింది. మరోవైపు కొత్త ఉప రాష్ట్రపతి ఎన్నిక పక్రియ త్వరలోనే ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల పక్రియను కేంద్ర ఎన్నికల సంఘం మరో 24 గంటల్లోపే ప్రారంభించే అవకాశం ఉన్నట్లు జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. కొత్త ఉప రాష్ట్రపతి ఎన్నిక పక్రియ నెల రోజుల్లో పూర్తవుతుందని పార్లమెంట్ వర్గాలు చెబుతున్నాయి. అయితే.. దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు. ఖాళీగా ఉన్న ఉప రాష్ట్రపతి పదవిని సాధ్యమైనంత త్వరలో భర్తీ చేస్తామని అధికార వర్గాలు వెల్లడించాయి. అయితే.. రాజ్యాంగ నిబంధనల్లో నిర్దిష్ట కాలపరిమితి గురించి ప్రస్తావన లేదు. ఇక ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన జగ్‌దీప్ ధన్‌ఖడ్ అధికారిక నివాసాన్ని ఖాళీ చేసిన తర్వాత ఆయనకు దిల్లీలోని లుటియన్స్‌లోని ప్రభుత్వ బంగ్లాను కేటాయిస్తారని సమాచారం. ఇక ప్రభుత్వ ప్రొటోకాల్ ప్రకారం ఆయనకు భద్రత కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. పార్లమెంటు ఉభయ సభల్లోని సభ్యులు ఉప రాష్ట్రపతిని ఎన్నుకుంటారు. ఉప రాష్ట్రపతి ఎన్నికకు పార్లమెంటు-లో ఎన్డీయేకు స్పష్టమైన మెజారిటీ ఉంది. లోక్ సభ, రాజ్యసభ సభ్యులతోపాటు రాజ్యసభలో నామినేటెడ్ సభ్యులకూ ఓటుహక్కు ఉంటుంది. లోక్‌సభలో ప్రస్తుతం 542 మంది సభ్యులు ఉన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని బసీర్‌హాట్ సీటు ఖాళీగా ఉంది.రాజ్యసభలో 240మంది ఉన్నారు. 5 సీట్లు ఖాళీగా ఉన్నాయి. నలుగురు నామినేటెడ్ సభ్యులతో కలిపి ఉభయసభల మొత్తం సభ్యుల సంఖ్య ప్రస్తుతం 786గా ఉంది. ఇందులో మెజారిటీకి 394 మంది మద్దతు అవసరం. లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలముంది. రాజ్యసభలో 129 మంది మద్దతుంది. మొత్తంగా 422 మంది సభ్యులు ఎన్డీయేకు అనుకూలంగా ఉన్నారు. ఉప రాష్ట్రపతిగా ఎన్నికైనవారు మిగిలిన కాలానికి కాకుండా ఐదేళ్లపాటు పదవిలో ఉంటారు.

### స్వాతంత్య్ర పోరాటంలో
# కొత్త పుంతలు

**ప్రజలను సమీకరించడంలో తిలక్ విజయం**



**ముంబై,(నినాదం):** స్వాతంత్ర పోరాటాన్ని కొత్త పుంతలు తొక్కించిన స్ఫూర్తి ప్రదాత లోకమాన్య బాగంగాధర్ తిలక్.. ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకుని రావడంలో ఆయన కృతకృత్యులయ్యారు.1856, జులై 23 మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లాలో జన్మించారు. స్వాతంత్య్రోద్యమంలో ఆయన వినాయక ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించి స్వాతంత్య్రోద్యమ కాంక్షను రగిలించారు. ప్రజలను వినాయక ఉత్సవాల పేరుతో సమీకరించారు. వారిలో విప్లవ చైతన్యాన్ని రగిలించారు. ఆయన ఇచ్చిన స్ఫూర్తితోనే ఇవాళ వినాయక చవితి ఉత్సవాలు పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయి.ప్రజల్లో ఐక్యతకు ఇవి ఎంతగానో దోహదపడ్డాయి. గాంధీజీ దృష్టిలో ఆయన 'ఆధునిక భారత నిర్మాత! నెహ్రూకాయన – 'భారత విప్లవ పిత!' అహింసతో మహాత్ముడు బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడిస్తే... 'ఆలోచన'తో భారతీయులను తట్టిలేపి, తెల్లవారి గుండెల్లో కల్లోలం సృష్టించి... భారతావని నుదిటిన స్వరాజ్య 'హక్కు' తిలకం దిద్దిన బుద్ధిజీవి... బాల గంగాధర్ తిలక్! మనం ఈరోజు వింటున్న ఆత్మనిర్భర్, మేకిన్ ఇండియాను వందేళ్ల కిందటే ఆకాంక్షించిన ఆ దార్శనికుడిగా తిలక్ పేరు గడించారు. ఆయనో తత్వవేత్త, గణితవేత్త,జర్నలిస్టు, రచయిత.. ఉద్యమ కారుడు. తిలక్ దృష్టిలో స్వరాజ్యమంటే కేవలం రాజకీయ స్వాతంత్య్రం ఒక్కటే కాదు. సాంస్కృతిక, ఆర్థిక స్వాతంత్య్రం కూడా! సంస్కృతి, విద్య, మీడియా... మూడింటినీ మార్గాలుగా చేసుకొని ప్రజల్ని చైతన్య వంతులను చేయటానికి, భారత జాతీయ అస్తిత్వాన్ని పాదుకొల్ప టానికి కృషిచేశారు తిలక్. ఆత్మనిర్భర్ భారత్... నైపుణ్య భారత్, మేకిన్ ఇండియా...అంటూ ఇప్పుడు మనం ప్రతిరోజూ వినే ఈ పదాల్ని వందేళ్ళ కిందటే మంత్రించారు తిలక్! తన స్వదేశీ అర్థం కేవలం విదేశీ వస్తువులను బాయ్‌కాట్ చేయటమే కాదు... దేశీయంగా మనవాళ్ళు పారిశ్రామికవేత్తలుగా మారాలని, భారత్‌లో తయారీ రంగం విస్తరించాలని కోరుకునే వా రు. ఆయనిచ్చిన ఈ స్ఫూర్తితోనే ఈశ్వర్‌దాస్‌వర్‌ష్ణే పుణె దగ్గర గ్లాస్‌వర్క్స్ ఫ్యాక్టరీ ఆరంభించారు. ముంబైలో జంషెడ్‌జీ టాటాతో కలసి తిలక్ బొంబాయి స్వదేశీ సహ కార స్టోర్స్ కంపెనీ మొదలెట్టారు. భారత్‌లో తయారయ్యే వస్తువులను ప్రోత్సహించటం ఈ కంపెనీ ప్రధాన కర్త వ్యం.ట్యుటికోరిన్‌లో చిదంబరం పిళ్ళై షిప్పింగ్ కంపెనీ తెరిచారు. బ్రిటిష్ ఇండియా స్టీమ్ నావిగేషన్ కంపెనీకి అది తీవ్రమైన పోటీనిచ్చింది. చివరకు... మాండలే జైలులో ఉన్నప్పుడు రాసిన గీతారహస్య పుస్తకం అచ్చు వేసేందుకు భారత్‌లో తయారైన కాగితాన్నే వాడాలని పట్టుబట్టారు.

### సామాన్యుడి వినోద
# సమాచార వారధి రేడియో !

23 జూలై 1927 రోజున తొలిసారి భారత దేశవ్యాప్తంగా "ఆల్ ఇండియా రేడియో" ప్రసారాలు ప్రారంభం అయ్యాయి. ఈ చారిత్రాత్మక ఘట్టానికి గుర్తుగా ప్రతి ఏట 23 జూలై రోజున "జాతీయ బ్రాడ్‌కాస్టింగ్ దినోత్సవం (నేషనల్ బ్రాడకాస్టింగ్ డే)" పాటించడం ఆనవాయితీగా మారింది. రేడియో ప్రసారాలతో మానవాళికి జరిగిన ప్రయోజనాలు, బ్రాడ్‌కాస్టింగ్ రంగాన్ని సుసంపన్నం చేసిన శాస్త్రవేత్తలను గుర్తు చేసుకోవడానికి ఈ వేదికలు ఉపయోగపడుతున్నాయి. భావ ప్రకటన స్వేచ్ఛ, భావ వ్యక్తీకరణలకు గొంతుకలుగా రేడియోలు, టివీలు, ఆన్‌లైన్ మీడియాలు బహుళ ప్రయోజనాలను కల్పిస్తు న్నాయి. బ్రాడ్‌కాస్టింగ్ వ్యవస్థలో టెక్నీషియన్లు, బ్రాడ్‌కా స్టర్లు, ఆర్టిస్టులు, శ్రోతలు సమన్వయంతో పని చేస్తేనే ప్రజలు మెచ్చే ప్రసారాలు సుసాధ్యం అవుతాయని గమనించాలి.


భారత జాతీయ బ్రాడ్‌కాస్టింగ్ ఘన చరిత్ర:

1927లో ఏర్పడిన ఇండియన్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ కొన్ని ఏండ్లు సేవలు అందించినప్పటికీ ఆర్థిక ఇబ్బందులతో 1930లో మూసి వేయబడింది. తర్వాత ఈ సంస్థను భారత ప్రభుత్వం తీసుకొని తొలుత రేడియో ప్రసారాలను చేయడం, దేశ నలుమూల నుంచి ప్రజలు రేడియో ప్రసారాలను వింటూ పలు అంశాల్లో అవగాహన పెంచుకోవడం జరిగిందని మన అనుభవం స్పష్టం చేస్తున్నది. నేటి డిజిటల్ యుగంలో ప్రభుత్వ ప్రభుత్వేతర సంస్థలు సహితం ఎఫ్ఎం రేడియో ప్రసారాలు, ఇంట్లో 24 గంటలు టివీ ప్రసారాలు, ఆన్‌లైన్ మీడియా సునామీలో ఏఐ యుగపు యువత కొట్టుకుపోతున్నది. మానవ జాతి విషయ పరిజ్ఞానాన్ని కల్పించడంలో నేటి బ్రాడ్ కాస్టింగ్ ప్రసారాలు విజయవంతం కావడమే కాదు ఆ ప్రసారాలను చూడడం ఒక దురలవాటుగా కూడా మారడం విచారకరం.రానున్నరోజుల్లో భారత్‌లో బ్రాడ్ కాస్టింగ్ రంగం మళ్లీ పూర్వ వైభవాన్ని పొందాలని, రేడియో మళ్లీ మన ఆత్మీయ నేస్తం కావాలని కోరుకుందాం. రేడియో ప్రసారాలను నిత్యం వింటూ విద్యావంతులు అవుతూ ముందుకు సాగుదాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

### జాతీయ థర్మల్ ఇంజనీర్ దినోత్సవం
# శక్తి సమీకరణకు శాస్త్ర బద్ధ సంకల్పం

**జాతీయ థర్మల్ ఇంజనీర్ దినోత్సవం**



ఉష్ణతా నియంత్రణ శాస్త్రం ఆధారంగా సమగ్ర శక్తి నిర్వహణకు మౌలిక మద్దతుగా నిలిచే థర్మల్ ఇంజనీర్‌ల సేవలను గుర్తించే సందర్భమే జూలై 24న జరుపుకునే జాతీయ థర్మల్ ఇంజనీర్ దినోత్సవం. ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వ్యవస్థలో ఈ రంగానికి, ఈ వృత్తి నిపుణులకు ఉన్న స్థానం అమోఘం. మనం నిత్యజీవితంలో ఉపయోగించే కంప్యూటర్లు, స్మార్ట్‌ఫోన్‌లు, డేటా సెంటర్లు, విద్యుత్ ప్లాంట్లు, పరిశ్రమలు, వైద్య పరికరాలు, అంతరిక్ష వ్యవస్థలు అన్నింటిలోనూ వేడి నియంత్రణ ప్రధానమైన అవసరంగా నిలుస్తుంది. ఈ నియంత్రణకు శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానంతో రూపమిచ్చే వారు థర్మల్ ఇంజనీర్లు. సమకాలీన అవసరాలనుగుణంగా తక్కువ ఇంధన వినియోగంతో గరిష్ఠ పనితీరు సాధించే సాంకేతికతలు అందించడంలో ఈ రంగ నిపుణులు చురుగ్గా పనిచేస్తున్నారు.

థర్మల్ ఇంజనీర్‌ల కృషిని సామాన్య ప్రజానీకం ముందుకు తీసుకు రావాలన్న సంకల్పంతో 2014లోఅమెరికాలోని అడ్వాన్స్‌డ్ థర్మల్ సొల్యూషన్స్ సంస్థ ఈదినోత్సవాన్ని ప్రారంభించింది. అనేక పరిశ్రమల్లో వీరి పాత్ర ప్రధానమైనదైనా, సాఫ్ట్‌వేర్ లేదా డిజైన్ ఇంజనీరింగ్‌లా వీరి సేవలు ప్రత్యక్షంగా ప్రజలకు కనిపించవు. ఈ కారణంగా వీరిపై ప్రజల్లో అవగాహన తక్కువగా ఉండటం చూశారు. ఈ లోపాన్ని తీర్చడమే లక్ష్యంగా, సంవత్సరంలో అత్యంత వేడిగల రోజుల్లో ఒకటైన జూలై 24ను థర్మల్ ఇంజనీర్ దినోత్సవంగా ప్రకటించారు. ఇది వేడి పీడనాన్ని ఎదుర్కొంటూ పనిచేసే థర్మల్ ఇంజనీర్‌ల కృషికి ఒక ప్రాతినిధ్యమే.

థర్మల్ ఇంజనీర్ అనగా వేడి ఉత్పత్తి, మార్పిడి, వినియోగం, శీతీకరణ వంటి ప్రక్రియలలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి సమర్థవంతమైన పరిష్కారాలు అందించే నిపుణులు. వీరు థర్మోడైనమిక్స్, హీట్ ట్రాన్స్‌ఫర్, ఫ్లూయిడ్ మెకానిక్స్ వంటి శాస్త్ర విభాగాలలో నిపుణులై ఉండాలి. విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో వేడి నీటిని ఆవిరిగా మార్చి టర్బైన్‌లను నడిపించడం, HVAC వ్యవస్థలు రూపకల్పన చేయడం, డేటా సెంటర్లలో వేడి నియంత్రణ, వైద్య పరికరాల లోపల నిగూఢంగా ఉన్న కూలింగ్ సిస్టమ్‌లు వంటి వాటికి నిశ్శబ్ద సూత్రధారులే థర్మల్ ఇంజనీర్లు. ఈవిధంగా వేడి నియంత్రణ మార్గాల ద్వారా పరికరాల పనితీరు, విశ్వసనీయత, ఆయుష్షు పెరుగుతుంది.

ఈ రంగంలోని సేవలు విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, పరిశ్రమల ఉష్ణ వ్యవస్థలు, ఆటోమొబైల్ శక్తి వినియోగ నియంత్రణ, వైమానిక పరిశోధనలలో అంతరంగిక భాగస్వామ్యం కలిగిన హీట్ షీల్డ్ డిజైన్, మెడికల్ డివైజ్‌లలో టెంపరేచర్ మేనేజ్‌మెంట్ వరకు విస్తరించాయి.ప్రత్యేకించి తాజా కాలంలో ఎలక్ట్రానిక్ పరికరాలు ఎక్కువ వేడి ఉద్దరిస్తుండటంతో, అతి చిన్న గ్యాడ్జెట్ నుండి భారీ ప్రాసెసింగ్ యూనిట్ వరకు హీట్ డిసిపేషన్ మెథడ్స్, థర్మల్ ఇన్‌సులేషన్ టెక్నాలజీలు అత్యంత ప్రాధాన్యత కలిగి ఉన్నాయి. ఈ రంగంలో థర్మల్ ఇంజనీర్లు వినూత్నమైన మార్గాలపై శోధనలు సాగిస్తున్నారు.

విద్యా రంగంలో మెకానికల్ ఇంజనీరింగ్ ఉపశాఖగా థర్మల్ ఇంజనీరింగ్ అభివృద్ధి చెందింది. పలు సాంకేతిక విశ్వ విద్యాలయాలు, ఇంజనీరింగ్ కళాశాలలు ఈ రంగంలో ప్రత్యేక కోర్సులు అందిస్తున్నాయి. హీట్ ఎక్స్‌ఛేంజర్లు, బాయిలర్ టెక్నాలజీ, థర్మల్ పవర్లాంటి కోర్సులు విద్యార్థులకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణనందిస్తున్నాయి. ప్రభుత్వ రంగ సంస్థలు అయిన ఎన్టీపీసీ, భెల్, ఐఓసీఎల్, ప్రైవేటు విద్యుత్, పరిశ్రమల సంస్థలు, అంతర్జాతీయ సంస్థలలో థర్మల్ ఇంజనీర్లకు విస్తృత అవకాశా లున్నాయి. అంతేకాక, పునరుత్పాదక శక్తి రంగంలో కూడా థర్మల్ ఇంజనీర్లు కీలక భాగస్వాములుగా మారుతున్నారు. సౌర శక్తి, జియోతర్మల్, బయోమాస్ ఆధారిత థర్మల్ మేనేజ్‌మెంట్‌పై పరిశోధనలు నడుస్తున్నాయి.

ఈ దినోత్సవం సందర్భంగా థర్మల్ రంగంలో నూతన ఆవిష్కరణలను ప్రదర్శించడం, పరిశోధనా పత్రాలను సమర్పించడం, విద్యార్థులకు శిక్షణా శిబిరాలు, వర్క్‌షాప్‌లు నిర్వహించడం ద్వారా పరిశ్రమ–విద్యా రంగాల మధ్య అనుసంధానం పెరుగుతోంది. పరిశ్రమలలో పనిచేస్తున్న ఇంజనీర్‌లకు గుర్తింపుగా సంస్థలు ప్రత్యేక అభినందనలు, అవార్డులు ప్రకటిస్తున్నాయి. సోషల్ మీడియా వేదికగా ప్రచార కార్యక్రమాలు, చర్చలు కూడా జరుగు తున్నాయి. యువతలో ఈ రంగంపై ఆసక్తిని పెంపొందించేందుకు ఇది ఒక దిశానిర్దేశక వేదికగా నిలుస్తోంది.

భవిష్యత్తు శక్తి అవసరాలను తీర్చేందుకు సుస్థిర శక్తి ఆధారిత అభివృద్ధి మార్గంలో థర్మల్ ఇంజనీర్లకు కీలక పాత్ర ఉంది. పర్యావరణ పరిరక్షణతోపాటు శక్తి సామర్థ్యం పెంపు, నష్టాల తగ్గింపు, ఖర్చుల నియంత్రణ వంటి అంశాలపై అధిక దృష్టి అవసరం. థర్మల్ మేనేజ్‌మెంట్‌లో ఉన్న సాంకేతిక అవకాశాలను మనం సమర్థంగా వినియోగించుకున్నప్పుడే అభివృద్ధి, ఆవిష్కరణలు, పర్యావరణ హితశక్తి సమన్వయం సాధ్యమవుతాయి. ఈ దినోత్సవం సందర్భంగా ఉష్ణశక్తి నియంత్రణ శాస్త్రాన్ని అభివృద్ధి చేయడంలో తమ మేధస్సుతో పాటు శ్రమను కూడా సమర్పిస్తున్న థర్మల్ ఇంజనీర్‌లకు సమాజం తరఫున కృతజ్ఞతలు తెలియజేసే బాధ్యత మనపై ఉంది. శక్తి స్థిరత్వానికి శ్రమించే ఈ నిశ్శబ్ద వీరులకు హృదయపూర్వక వందనాలు. దేశ సాంకేతిక భద్రతకు, పారిశ్రామిక వృద్ధికి మూలస్తంభాలైన ఈ మేధావుల సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలవాలి.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్,
కాలమిస్ట్...9440595494

## లో బీపీతో జర జాగ్రత్త..!
# లక్షణాలు ఇవే..

బిజీగా ఉండడం, మారిన జీవనశైలితో అనేక మంది బీపీ బారిన పడుతున్నారు. ఒకరిద్దరు కాదు.. రోజురోజుకు బీపీ బాధితుల సంఖ్య పెరిగిపోతోంది. ఈ బీపీ రోగుల్లో కొందరికి హై బీపీ, మరికొందరికి లో బీపీ ఉంటుంది. అయితే హై బీపీనే ప్రమాదకరం.. లో బీపీ ప్రమాదకరం కాదనుకుంటే పొరపాటే. లో బీపీ వల్ల కూడా అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. కొన్ని సందర్భాల్లో లో బీపీ కూడా ప్రాణాంతకంగా మారే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు...



ఈ క్రమంలో లో బీపీ లక్షణాలు ఏంటి..? లో బీపీ నివారణకు ఎలాంటి ఆహార పదార్థాలు తీసుకోవాలో ఈ కథనంలో తెలుసుకుందాం..

**లో బీపీ లక్షణాలు ఇవే..**
సాధారణంగా ఆరోగ్యంగా ఉన్న వ్యక్తిలో బీపీ అనేది 120/80 ఉంటుంది. 90/60 %ఎఎన్హ్ర% లేదా అంతకంటే తక్కువగా ఉన్నప్పుడు దానిని లో బీపీ అంటారని పేర్కొన్నారు. ఈ లో బీపీ అనేది శరీరంలో రక్త ప్రసరణ సరిగ్గా జరగడం లేదని సూచిస్తుంది.
ఉన్నట్టుండి తల తిరగడం, నీరసంగా మారడం, అలసట రావడం, వికారం, వాంతులు రావడం. గుండె వేగంగా కొట్టుకోవడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది తలెత్తడం, కళ్లు మసకబారి పోవడం, మూత్ర పిండాల సమస్యలు సంభవించడం.. ఈ లక్షణాలు లోబీపీకి సంకేతాలు అని చెప్పొచ్చు. ఈ లక్షణాలు ఉంటే వెంటనే డాక్టర్‌ను సంప్రదించడం మంచిది.

**ఎలాంటి ఆహారం తీసుకోవాలి..**
బీట్‌రూట్‌లో నైట్రేట్లు సమృద్ధిగా లభిస్తాయి. వీటి కారణంగా రక్తనాలు వ్యాకోచిస్తాయి. దీంతో రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. కాబట్టి లో బీపీ ఉన్న వారు బీట్‌రూట్‌ను తీసుకోవడం మంచిది.
ఎండు ద్రాక్షలు..
ఎండు ద్రాక్షలు అడ్రినల్ గ్రంథుల పనితీరును మెరుగుపరుస్తాయి. దీంతో రక్తపోటు కంట్రోల్‌లో ఉంటుంది. ఎండు ద్రాక్షలను రాత్రంతా నీళ్లల్లో నానబెట్టి, మరుసటి రోజు ఉదయాన్నే ఆ నీటితోనే కలిపి తీసుకుంటే ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి.
వెల్లుల్లి.. వంటింట్లో లభ్యమయ్యే వెల్లుల్లి కూడా రక్తపోటును నియంత్రిస్తుంది. లోబీపీ ఉన్న వారు రాత్రి పడుకునే సమయంలో ఒక వెల్లుల్లి రెబ్బ తింటే మంచిది. మృదువైన కండరాల సడలింపునకు వెల్లుల్లి సహాయపడి.. రక్తం సరిగ్గా ప్రసరణ అయ్యేలా చేస్తుంది.
ఉప్పు..
లోబీపీతో బాధపడేవారు ఉప్పును సాధారణ మోతాదులో వాడాలి. ఉప్పు శరీరంలో నీటిని నిల్వ చేసేందుకు సహాయ పడుతుంది. తద్వారా రక్తపోటు సాధారణ స్థాయికి చేరుకుని.. లో బీపీ సమస్య నుంచి బయటపడేస్తుంది. అయితే కొంచెం ఉప్పు కలిపిన నిమ్మ రసం తాగితే లో బీపీ నుంచి తక్షణ ఉపశమనం పొందొచ్చు. వీటితో పాటు నీటిని కూడా బాగా తీసుకోవాలి. అంటే రోజుకు కనీసం 10 గ్లాసుల నీళ్లను తాగడం వల్ల లో బీపీని కంట్రోల్ చేయొచ్చు. సమతుల్యమైన ఆహారం తీసుకోవాలి. ఒకేసారి ఎక్కువగా తినకుండా మితంగా తినడం బెటర్. ఇక వ్యాయామం చేయడం వల్ల కూడా రక్తప్రసరణ మెరగవుతుంది.

## ఈ సీజన్‌లో తినాల్సిన ఆకు కూర ఇది.. కనిపిస్తే వదలకండి..!



వర్షాకాలం వస్తూనే అనేక రోగాలను తీసుకువస్తుంది. ఏడాదిలో ఈ కాలంలోనే చాలా మంది అనారోగ్యాల బారిన పడుతుంటారు. రోగాలు వచ్చిన వారితో ప్రభుత్వ, ప్రయివేటు హాస్పిటళ్లు అన్నీ కిక్కిరిసిపోతుంటాయి. అయితే రోగ నిరోధక శక్తి అధికంగా ఉంటే ఎలాంటి రోగాన్ని అయినా సరే తట్టుకునే శక్తి లభిస్తుంది. అందుకని ఈ సీజన్‌లో రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారాలను తినాలి. అలాంటి ఆహారాల్లో పొన్నగంటి కూర కూడా ఒకటి. వర్షాకాలంలో చాలా మంది మిర్చి బజ్జీల లాంటి చిరు తిళ్లను తినేందుకు ప్రాధాన్యతను ఇస్తారు. కానీ ఆరోగ్యకరమైన ఆహారాల గురించి పట్టించుకోరు. ఆరోగ్యకరమైన ఆహారాలను ప్రతి సీజన్‌లోనూ తినాల్సిందే. దీంతో ఇమ్యూనిటీ పెరిగి సీజనల్ వ్యాధులు రాకుండా ఉంటాయి. సీజనల్ వ్యాధులకు అడ్డుకట్ట వేసేందుకు కూడా పొన్నగంటి కూర ఎంతగానో పనిచేస్తుంది. దీన్ని ఈ సీజన్‌లో ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

**కళ్ల ఆరోగ్యానికి..**
100 గ్రాముల పొన్నగంటి కూరను తింటే లభించే క్యాలరీలు దాదాపుగా సున్నా అనే చెప్పాలి. ఈ ఆకుకూరను తింటే ప్రోటీన్లు సమృద్ధిగా లభిస్తాయి. ఫైబర్ అధికంగా ఉంటుంది. అలాగే విటమిన్ ఎ, సి, బి2, బి3 కూడా లభిస్తాయి. ఈ ఆకుల్లో ఐరన్, క్యాల్షియం, పొటాషియం, మెగ్నిషియం, జింక్, ఫాస్ఫరస్ అధికంగా ఉంటాయి. ఇవన్నీ పోషకాహార లోపాన్ని తగ్గిస్తాయి. శరీరానికి పోషణ లభించేలా చేస్తాయి. దీంతో రోగాల బారిన పడకుండా ఉంటారు. పొన్నగంటి కూరలో బీటా కెరోటిన్ అధికంగా ఉంటుంది. ఇది మన శరీరంలో విటమిన్ ఎ గా మారుతుంది. అందువల్ల ఈ ఆకుకూరను తింటే కంటి చూపు మెరుగు పడుతుంది. కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. ముఖ్యంగా వయస్సు మీద పడడం వల్ల కళ్లలో వచ్చే శుక్లాలు రాకుండా అడ్డుకోవచ్చు. కంటి రెటీనా సురక్షితంగా ఉంటుంది. కంటి చూపు తక్కువగా ఉన్నవారు ఈ ఆకుకూరను రోజూ తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది.


**చర్మ సంరక్షణకు..**
పొన్నగంటి కూరలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మలబద్దకాన్ని తగ్గిస్తుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలను తగ్గిస్తుంది. పొట్టలోని అసౌకర్యం తొలగిపోతుంది. పొన్నగంటి కూరలో అధికంగా ఉండే విటమిన్ సి వల్ల రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. దీంతో శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. సీజనల్ వ్యాధుల నుంచి రక్షిస్తుంది. ఈ ఆకుల్లో ఉండే విటమిన్లు ఎ, సి, యాంటీ ఆక్సిడెంట్ల వల్ల చర్మ కణాలు సంరక్షించబడతాయి. ఆక్సీకరణ

అవని

ఒత్తిడి తగ్గుతుంది. దీంతో చర్మానికి సహజసిద్ధమైన నిగారింపు లభిస్తుంది. మొటిమలు, మచ్చలు తొలగిపోతాయి. ముఖం కాంతివంతంగా కనిపిస్తుంది. ఈ ఆకులు లివర్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఈ ఆకులను తరచూ తింటుంటే లివర్‌లో ఉండే కొవ్వు కరుగుతుంది. వ్యర్థాలు బయటకు పోయి లివర్ క్లీన్ అవుతుంది. ముఖ్యంగా ఫ్యాటీ లివర్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది.

**వాపులు, నొప్పులకు..**
ఈ ఆకుల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. వీటిల్లో ఉండే ఫైటో కెమికల్స్, యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో కలిగే నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. అధిక బరువు ఉన్నవారు ఈ ఆకులను రోజూ తింటే ఎంతో ఫలితం ఉంటుంది. ఈ ఆకుల్లో ఉండే ఫైబర్ కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. ఆకలిని నియంత్రణలో ఉంచుతుంది. పొన్నగంటి కూరలో ఉండే ఐరన్ రక్తం తయారయ్యేలా చేస్తుంది. దీంతో రక్తహీనత తగ్గుతుంది. ఇలా ఆకుకూర వల్ల మనం ఎన్నో లాభాలను పొందవచ్చు.

## కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే..
# ఈ పండ్లను రోజూ తినాల్సిందే..!



ప్రస్తుతం చాలా మందికి కిడ్నీ సమస్యలు వస్తున్నాయి. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. కిడ్నీల్లో రాళ్లు ఉండడం, మూత్రాశయ ఇన్‌ఫెక్షన్లు, మద్యం ఎక్కువగా సేవించడం, ఉప్పు అధికంగా తినడం, దయాబెటిస్ వంటి పలు కారణాల వల్ల చాలా మందికి కిడ్నీ సమస్యలు వస్తున్నాయి. దీంతో కొందరికి కిడ్నీలు చెడిపోయి పరిస్థితి ప్రాణాంతకంగా కూడా మారుతోంది. అయితే కిడ్నీ సమస్యలు ఉన్నవారు డాక్టర్ సలహా మేరకు చికిత్స తీసుకోవడంతోపాటు ఆహారం విషయంలోనూ మార్పులు చేసుకోవాలి. ముఖ్యంగా కొన్ని రకాల పండ్లను తినడం వల్ల కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. కిడ్నీల్లో ఉండే వ్యర్థాలు బయటకు పోయి కిడ్నీల పనితీరు మెరుగు పడుతుంది. కొన్ని రకాల పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే పరిస్థితి మెరుగు పడుతుంది. అలాగే కిడ్నీలు చెడిపోకుండా చూసుకోవచ్చు. కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని రకాల పండ్లను రోజూ తినాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

**బెర్రీలు..**
బెర్రీ పండ్ల జాతికి చెందిన రాస్ప్ బెర్రీలు, స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, క్రాన్ బెర్రీలను తరచూ తింటుంటే కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. ఈ పండ్లలో పొటాషియం, ఫాస్ఫరస్ అధికంగా ఉంటాయి. ఇవి కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుతాయి. వీటిల్లో ఉండే ఆంథో సయనిన్స్, ఎల్లాజిక్ యాసిడ్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు కిడ్నీల వాపులను తగ్గిస్తాయి. కణాలు డ్యామేజ్ అవకుండా ఆరోగ్యంగా ఉండేలా చూస్తాయి. క్రాన్ బెర్రీలను తినడం వల్ల మూత్రాశయ ఇన్‌ఫెక్షన్ల నుంచి బయట పడవచ్చు. కిడ్నీలపై పడే భారం కూడా తగ్గుతుంది. అయితే ఈ పండ్లను నేరుగానే తినాలి. డ్రై ఫ్రూట్స్ రూపంలో, ఫ్రిజ్‌లో నిల్వ చేసినవి తినకూడదు. లేదంటే ప్రయోజనాలు కలగవు. అలాగే యాపిల్ పండ్లను తింటున్నా కూడా కిడ్నీలకు ఎంతగానో మేలు జరుగుతుంది. యాపిల్ పండ్లలోనూ పొటాషియం, ఫాస్ఫరస్ ఉంటాయి. ఇవి కిడ్నీలకు మేలు చేస్తాయి. ఈ పండ్లలో పెక్టిన్ అనే ఫైబర్ ఉంటుంది. అలాగే యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్, షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. దీంతో కిడ్నీలపై పడే భారం తగ్గుతుంది. కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. యాపిల్ పండ్లను రోజూ ఒకటి చొప్పున తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది.

**ద్రాక్ష పండ్లు..**
ద్రాక్ష పండ్లలోనూ పొటాషియం అధికంగానే ఉంటుంది. అలాగే రెస్వెరెట్రాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది. దీని వల్ల కిడ్నీలు వాపులకు గురికాకుండా ఉంటాయి. ద్రాక్ష పండ్లను రోజూ ఒక కప్పు మోతాదులో తింటుండాలి. దీంతో మేలు జరుగుతుంది. పైనాపిల్ పండ్లను చాలా మంది ఇష్టంగా తింటారు. ఇవి కూడా కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచగలవు. పైనాపిల్ పండ్లలో ఉండే



పొటాషియం, ఫాస్ఫరస్ కిడ్నీలకు మేలు చేస్తాయి. ఈ పండ్లలో ఉండే విటమిన్ సి, బ్రొమెలెయిన్ అనే ఎంజైమ్ యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకాలుగా పనిచేస్తాయి. దీంతో కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. వాపులకు గురికాకుండా చూసుకోవచ్చు. పైనాపిల్ పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకున్నా మేలు జరుగుతుంది.

**పుచ్చకాయలు..**
పుచ్చకాయలు మనకు ఇప్పుడు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటున్నాయి. ఈ పండ్లను తినడం వల్ల కిడ్నీలకు ఎంతగానో మేలు జరుగుతుంది. వీటిల్లో నీటి శాతం అధికంగా ఉంటుంది. అందువల్ల ఈ పండ్లను తింటే కిడ్నీల్లో ఉండే టాక్సిన్లు బయటకు పోతాయి. ఈ పండ్లలో లైకోపీన్ అనే యాంటీ ఆక్సిడెంట్ అధికంగా ఉంటుంది. ఇది కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుతుంది. కిడ్నీల్లో ఉండే కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. రోజూ ఒక కప్పు మోతాదులో పుచ్చకాయ ముక్కలను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. ఇలా ఈ పండ్లను రోజూ కనీసం రెండింటిని అయినా తింటుంటే కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. కిడ్నీలు చెడిపోకుండా చూసుకోవచ్చు.

## భగ్గుమంటున్న
# వెండి ధరలు
### వారికి మాత్రం పండగే



ఒకప్పుడు బంగారానికి ప్రత్యామ్నాయంగా, 'పేదల బంగారం'గా మాత్రమే పేరుగాంచిన వెండి, ఇప్పుడు తన నిజమైన విలువను చాటుకుంటోంది. కోవిడ్ మహమ్మారి ప్రారంభమైన నాటి కనిష్ట స్థాయిల నుంచి వెండి ధరలు ఏకంగా 3.5 రెట్లు పెరిగి, బంగారాన్ని కూడా అధిగమించాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ పెరుగుదల తాత్కాలికం కాదు. దీర్ఘకాలికంగా వెండి ధరల ర్యాలీ కొనసాగే అవకాశం ఉంది. దీనికి ప్రధానంగా ఐదు కారణాలు దోహదపడుతున్నాయి.

**పారిశ్రామిక డిమాండ్ పెరుగుదల:** ఆధునిక యుగంలో వెండి కేవలం నగలు, నాణేలకు మాత్రమే పరిమితం కాకుండా, ఒక కీలక పారిశ్రామిక లోహంగా మారింది. ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు (%జుు%లు), సోలార్ ప్యానెల్స్ తయారీలో వెండి విస్తృతంగా వినియోగించబడుతోంది. ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులపై పెరుగుతున్న ఆందోళనలు, పునరుత్పాదక ఇంధన వనరుల పట్ల ఆసక్తి సోలార్ రంగానికి భారీ ఊతం ఇస్తున్నాయి. సోలార్ ప్యానెళ్లలో వెండి ఒక వాహకంగా ఉపయోగపడటంతో పాటు, ఈవీల్లోని అనేక ఎలక్ట్రానిక్ భాగాలలోనూ దీనిని వాడతారు. ఈ రెండు రంగాలు వేగంగా విస్తరిస్తుండటంతో, వెండికి డిమాండ్ ఊహించని విధంగా పెరుగుతోంది.

**సరఫరా కొరత, మైనింగ్ సవాళ్లు:** వెండి ఉత్పత్తికి కొన్ని పరిమితులున్నాయి. ఇది ఎక్కువగా రాగి, సీసం, జింక్ వంటి ఇతర లోహాల తవ్వకాల సమయంలో ఉప-ఉత్పత్తిగా లభిస్తుంది. అందువల్ల, ప్రత్యేకంగా వెండి కోసం గనులను తవ్వడం తక్కువ. ప్రధాన లోహాల ఉత్పత్తి తగ్గితే, వెండి సరఫరా కూడా ప్రభావితమవుతుంది. ప్రస్తుతం ఉన్న గనుల్లో ఉత్పత్తి ఖర్చులు పెరగడం, కొత్త గనుల ఏర్పాటుకు సమయం పట్టడం సరఫరాపై ఒత్తిడిని పెంచుతున్నాయి. పెరుగుతున్న డిమాండ్‌కు తగ్గ సరఫరా లేకపోవడం వెండి ధరల పెరుగుదలకు ముఖ్య కారణం.

**ద్రవ్యోల్బణం నుంచి రక్షణ:** చరిత్రలో బంగారం, వెండి ద్రవ్యోల్బణం నుంచి రక్షణ కవచాలుగా పనిచేశాయి. ద్రవ్యోల్బణం పెరిగినప్పుడు లేదా ఆర్థిక అనిశ్చితి నెలకొన్నప్పుడు, పెట్టుబడిదారులు తమ సంపదను రక్షించుకోవడానికి భౌతిక ఆస్తుల వైపు మొగ్గు చూపుతారు. వెండి తన విలువను నిలబెట్టుకోవడంలో, కొన్నిసార్లు ద్రవ్యోల్బణాన్ని మించి రాబడులను ఇవ్వడంలో సమర్థతను చూపింది. ప్రస్తుత ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో హెచ్చుతగ్గులు కొనసాగుతున్నందున, వెండి ఒక సురక్షితమైన పెట్టుబడిగా ముందుకు సాగుతోంది.

**పెరుగుతున్న రిటైల్ ఇన్వెస్టర్ల ఆసక్తి:** గత కొన్ని సంవత్సరాలుగా సిల్వర్ ఈటీఎఫ్‌లు, వెండి కాయిన్స్, సిల్వర్ బార్స్ కొనుగోలులో రిటైల్, సంస్థాగత పెట్టుబడిదారుల ఆసక్తి బాగా పెరిగింది. పారిశ్రామిక వినియోగం, రిటైల్ వినియోగం రెండూ పెరగడం పెట్టుబడిదారులను ఆకట్టుకుంటోంది.

**బంగారం కంటే అందుబాటు ధర:** 'పేదల బంగారం'గా పిలువబడే వెండి, చారిత్రాత్మకంగా బంగారం-వెండి నిష్పత్తి ద్వారా దాని విలువను అంచనా వేస్తారు. ఈ నిష్పత్తి (ఒక ఔన్సు బంగారం కొనడానికి ఎన్ని ఔన్సుల వెండి అవసరం) సాధారణంగా 60-80 మధ్య ఉంటుంది.


# సరిహద్దులు దాటుతున్న యూపీఐ..




అనేది ప్రపంచవ్యాప్తంగా డబ్బు పంపడానికి, స్వీకరించడానికి మిమ్మల్ని అనుమతించే ఆన్‌లైన్ చెల్లింపు వ్యవస్థ. ఇది డిజిటల్ వాలెట్‌గా పనిచేస్తుంది. మీ బ్యాంక్ ఖాతా, క్రెడిట్ కార్డ్ లేదా డెబిట్ కార్డ్‌ను లింక్ చేయడం ద్వారా ఆన్‌లైన్ చెల్లింపులు చేయడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది.. భారతదేశంతో సహా ప్రపంచంలోని అనేక దేశాలలో సంచలనం సృష్టిస్తోంది. దేశంలో ద్వారా లావాదేవీలు వేగంగా పెరుగుతున్నాయి. కూరగాయల కొనుగోలు నుంచి ఆన్‌లైన్ షాపింగ్ వరకు ప్రతి చోట యూపీఐ చెల్లింపులు కొనసాగుతున్నాయి. ఇంతలో గ్లోబల్ పేమెంట్ కంపెనీ పేపాల్ వరల్డ్‌ను ప్రారంభించింది. దీని ఉద్దేశ్యం ప్రపంచంలోనే అతిపెద్ద చెల్లింపు వ్యవస్థలు, డిజిటల్ వాలెట్‌లతో కనెక్ట్ అవ్వడం. దీనితో భారతీయ వినియోగదారులు ఇప్పుడు ద్వారా యూపీఐని ఉపయోగించి సరిహద్దు దాటిన చెల్లింపులను సులభంగా చేయవచ్చు. ఈ కొత్త వ్యవస్థను భారతదేశంలోని ఇంటర్నేషనల్, టెన్‌పే గ్లోబల్, మెర్కాడోపేగో, వెన్మోల సహకారంతో ప్రారంభించారు. దీని ద్వారా ప్రపంచవ్యాప్తంగా దాదాపు 2 బిలియన్ల మంది వినియోగదారులు చెల్లింపులు చేయడం, డబ్బు బదిలీ చేయడం గతంలో కంటే సులభం అవుతుంది. ఇది క్రెడిట్ కార్డులు లేదా ఇతర ఛానెల్‌ల అవసరాన్ని తొలగిస్తుంది. ఇది చెల్లింపు ప్రక్రియను సులభతరం చేస్తుంది. వివిధ దేశాలలో ప్రతి యూపీఐ యాప్‌ను ప్రారంభించాల్సిన అవసరం ఉండదు. తెలుసుకోండి.. సింపుల్ ట్రిక్!
ఈ ప్లాట్‌ఫామ్ పేపాల్, వెన్మో మధ్య ఇంటర్‌ఆపరేబిలిటీని అందించడం ద్వారా ప్రారంభమవుతుంది. దాని ప్రారంభ ప్రయోగంలో కూడా చేర్చబడుతుంది. దీని అర్థం భారతీయ వినియోగదారులు ఇప్పుడు అంతర్జాతీయ వ్యాపారుల నుండి షాపింగ్ చేయవచ్చు. వారు యూపీఐ ఎంపికను ఉపయోగించి సులభంగా చెల్లింపులు చేయగలుగుతారు. మీరు యూఎస్‌లోని ఆన్‌లైన్ స్టోర్‌లో బట్టలు కొనుగోలు చేస్తే, బ్రౌజింగ్ చేస్తున్న భారతీయ వినియోగదారులు ఇప్పుడు చెక్‌అవుట్ సమయంలో ఎంపికపై క్లిక్ చేయాలి. దీని తర్వాత యూపీఐ ఎంపిక కనిపిస్తుంది. ఇది వారి యూపీఐ ఖాతాను ఉపయోగించి లావాదేవీని పూర్తి చేయడానికి వీలు కల్పిస్తుంది.

**పేపాల్ అంటే ఏమిటో తెలుసుకోండి:**
అనేది ప్రపంచవ్యాప్తంగా డబ్బు పంపడానికి, స్వీకరించడానికి మిమ్మల్ని అనుమతించే ఆన్‌లైన్ చెల్లింపు వ్యవస్థ. ఇది డిజిటల్ వాలెట్‌గా పనిచేస్తుంది. మీ బ్యాంక్ ఖాతా, క్రెడిట్ కార్డ్ లేదా డెబిట్ కార్డ్‌ను లింక్ చేయడం ద్వారా ఆన్‌లైన్ చెల్లింపులు చేయడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది.ని ఉపయోగించి మీరు ఆన్‌లైన్ కొనుగోళ్లు చేయవచ్చు. బిల్లులు చెల్లించవచ్చు. స్నేహితులు, కుటుంబ సభ్యులకు డబ్బు పంపవచ్చు. ఇంటర్నేషనల్ పేమెంట్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, రితేష్ శుక్లా దీనిని స్వాగతించారు. పేపాల్ వరల్డ్ ప్లాట్‌ఫామ్‌లో ప్రపంచ విస్తరణకు ఒక ముఖ్యమైన అడుగు అని ఆయన అన్నారు. ఇది సప్త సముద్రాలలో చెల్లింపులు చేయడాన్ని సులభతరం చేస్తుందన్నారు. రాబోయే నెలల్లో మరిన్ని వాలెట్లు కూడా ఈ ప్లాట్‌ఫామ్‌కు అనుసంధానించబడతాయని కంపెనీ తెలిపింది.

## ఇప్పుడు 6 గంటల ప్రయాణం
# కేవలం 2 గంటల్లోనే..



దేశంలో రహదారులు మరింత మెరుగవుతున్నాయి. ప్రయాణంలో ఎలాంటి అలసట, ఇబ్బంది లేకుండా సరికొత్త ఎక్స్‌ప్రెస్ వేలు అందుబాటులోకి తీసుకువస్తోంది కేంద్ర ప్రభుత్వం. అతి తక్కువ సమయంలోనే ప్రయాణాన్ని పూర్తి చేసేలా రహదారులను రూపొందిస్తోంది. ఇప్పుడు 6 గంటల ప్రయాణం కేవలం 2 గంటల్లోనే పూర్తి చేసుకోవచ్చు.. ఢిల్లీ నుండి డెహ్రాడూన్ వరకు 210 కి.మీ. పొడవైన కొత్త ఎక్స్‌ప్రెస్‌వే ప్రయాణాన్ని సులభతరం చేయడమే కాకుండా ఉత్తర భారతదేశంలోని అనేక నగరాల ముఖచిత్రాన్ని కూడా మారుస్తుంది కేంద్ర ప్రభుత్వం. రూ.13,000 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఈ ఎక్స్‌ప్రెస్‌వే.. భారత్‌మాల ప్రాజెక్టులో ఒక భాగం. ఇది ప్రయాణ సమయాన్ని 6.5 గంటల నుండి కేవలం 2.5 గంటలకు తగ్గిస్తుంది. ఈ ఎక్స్‌ప్రెస్‌వేను నాలుగు భాగాలుగా నిర్మిస్తున్నారు. మొదటి దశ ఢిల్లీ నుండి బాగ్‌పత్ వరకు 32 కి.మీ ఎలివేటెడ్ విభాగం. దీనిని ఇప్పుడు కేవలం 25 నిమిషాల్లో పూర్తి చేయవచ్చు. రెండవ దశ బాగ్‌పత్ నుండి సహారన్‌పూర్ వరకు 118 కి.మీ గ్రీన్‌ఫీల్డ్ కారిడార్. ఇందులో 60 కి పైగా అండర్‌పాస్‌లు, 4 ఇంటర్‌ఛేంజ్‌లు ఉంటాయి. మూడవ దశ సహారన్‌పూర్ బైపాస్ నుండి గణేష్‌పూర్ వరకు 40 కి.మీ ఆరు లేన్ల రహదారి. ఇది పర్యాటకం, నివాస అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది. నాల్గవ దశ గణేష్‌పూర్ నుండి డెహ్రాడూన్ వరకు 19.5 కి.మీ. పొడవు.
రాజాజీ టైగర్ రిజర్వ్, శివాలిక్ కొండల గుండా వెళుతుంది. దాత్ కాళీ దేవి సొరంగం ప్రత్యేక ఆకర్షణగా ఉంటుంది. ఎక్స్‌ప్రెస్‌వేతో పాటు డెహ్రాడూన్‌లో మెట్రో ప్రాజెక్ట్ కూడా రెండు దశల్లో వేగంగా అభివృద్ధి చెందుతోంది. హరిద్వార్-ఋషికేశ్ (32 కి.మీ), నేపాలీ ఫామ్-డెహ్రాడూన్ (41 కి.మీ) మార్గాల్లో మొత్తం 73 కి.మీ. పొడవైన లైన్ నిర్మిస్తున్నారు. అలాగే జాలీ గ్రాంట్ విమానాశ్రయ విస్తరణ కూడా ప్రారంభమైంది. ఇది అంతర్జాతీయ కనెక్టివిటీని పెంచుతుంది. ఈ ప్రాంతం అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తుంది.
ఢిల్లీ-ఎన్‌సిఆర్ వెలుపల డెహ్రాడూన్, రిషికేశ్, హరిద్వార్‌లు ఇకపై కేవలం మతపరమైన లేదా పర్యాటక ప్రదేశాలు మాత్రమే కాదు. రియల్ ఎస్టేట్ కొత్త కేంద్రాలుగా మారుతున్నాయి. మ్యాజిక్‌బ్రిక్స్ నివేదిక ప్రకారం.. ఢిల్లీలో సగటు రేటు చదరపు అడుగుకు రూ.18,618 కాగా, డెహ్రాడూన్‌లో ఇది చదరపు అడుగుకు రూ.5,653. రెండవ ఇళ్లకు డిమాండ్ 43 శాతం పెరిగింది.




## దేశంలో అత్యంత చెత్తగా ఉండే
# రైళ్ల గురించి మీకు తెలుసా..?



ప్రయాణికులకు మెరుగైన సేవలను అందించేందుకు ప్రత్యేక సదుపాయాలను అందుబాటులోకి తీసుకువస్తోంది. రైల్వేలో ఇంత అభివృద్ధి జరుగుతున్నప్పటికీ.. కొన్ని రైళ్లలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సందర్భాలు ఉన్నాయి. కొన్ని రైళ్లలో ప్రయాణిస్తుంటే ఇలాంటి మురికి రైళ్లు కూడా ఉంటాయా? ఆర్టీసి బస్సుల్లో ఎంత చెత్తవేసినా, ఎంతలా పాడుచేసిన నిమిషాల్లోనే క్లీన్ చేసుకోవచ్చు. కానీ రైళ్లు ఇలాకాదు.. పదుల సంఖ్యలో బోగీలు ఉంటాయి. ఒకేసారి వేల మంది ప్రయాణిస్తుంటారు. ప్రయాణికులలో బాధ్యత కొరవడితే రైళ్లన్నీ చెత్తగా మారుతాయి. భారత రైల్వే ప్రయాణికుల కోసం ఎప్పటికప్పుడు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. ప్రయాణికులకు మెరుగైన సేవలను అందించేందుకు ప్రత్యేక సదుపాయాలను అందుబాటులోకి తీసుకువస్తోంది. రైల్వేలో ఇంత అభివృద్ధి జరుగుతున్నప్పటికీ.. కొన్ని రైళ్లలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సందర్భాలు ఉన్నాయి. కొన్ని రైళ్లలో ప్రయాణిస్తుంటే ఇలాంటి మురికి రైళ్లు కూడా ఉంటాయా? అనే సందేహం వస్తుంటుంది. మరి అలాంటి మురికి రైళ్లు ఏవో తెలుసుకుందాం..

**రైలు ప్రయాణికులకు బిగ్ రిలీఫ్.. ఆధార్ లేకున్నా తత్కాల్ టికెట్**
ఈ రైలు మురికిగా ఉంటుంది. చాలా మంది ప్రయాణికులు దాని పరిశుభ్రత గురించి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 2023 లో రైల్వేలకు పరిశుభ్రతకు సంబంధించి 61 ఫిర్యాదులు వచ్చాయి. మీరు ఈ రైలులో టికెట్ బుక్ చేసుకోవాలని ప్లాన్ చేస్తుంటే ఆలోచించడం చాలా ముఖ్యం. ఈ రైలు ఢిల్లీలోని ఆనంద్ విహార్ టెర్మినల్ నుండి బీహార్‌లోని జోగ్ బాని రైల్వే స్టేషన్ మధ్య రాకపోకలు సాగిస్తుంటుంది.

**సహర్సా అమృత్‌సర్ గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్:**
బీహార్ పంజాబ్ వంటి ప్రధాన రాష్ట్రాలను కలిపే కీలకమైన రైళ్లలో ఇది ఒకటి. ఈ రైలులో చాలా సౌకర్యాలు లేవు. రైళ్లలో కనీస సదుపాయాలు సైతం ఉండవు. మురికి టాయిలెట్లు, మురికి క్యాబిన్లు వంటివి దర్శనమిస్తుంటాయి. ఈ రైళ్లలో ప్రయాణిస్తుంటే మురికి సీట్లలో కూర్చున్నట్లు ఉంటుంది. ఈ రైలులో ప్రయాణికులు ఎక్కడపడితే అక్కడ చెత్త వేయడం కనిపిస్తుంటుంది. నాన్ స్టాప్‌గా ప్రయాణించే ఈ రైలులో శుభ్రం చేయడానికి కనీసం సమయం ఉండదు. దీంతో చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతుంది.

## వైభవంగా అమ్మవార్లకు బోనాలు

**మల్కాజిగిరిలో ఆషాడ మాసం గ్రామ దేవతలకు బోనం సమర్పించిన మహిళలు, దర్శించుకున్న నాయకులు**



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, జులై23 (నినాదం):** ఆషాడ మాసం బోనాల సందర్భంగా మల్కాజిగిరి జగదీశ్వర్ చారి కల్పన ఇంటి వద్ద నుంచి బోనం.. తో పాటు కాలనీవాసులతో 50 బోనాలతో ఘనంగా ఊరేగింపు జరిగింది. జోగిని నిషిత బృందం, పోతురాజుల తో ఊరేగింపుగా సఫిల్ గూడ విజయదుర్గ కట్ట మైసమ్మ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో బోనాలు సమర్పించుకున్నారు. విజయవంతంగా ఈ బోనాల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ సంఘం యువజన జాతీయ అధ్యక్షుడు శ్యాం కురుమ, బీసీ సంఘం నాయకులు గణేష్ చారి, ముఖ్యఅతిథిగా గోల్డ్ మాన్ కొండ విజయకుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ

**ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్, జులై 23 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 – గాజుల రామారం డివిజన్ ఆక్సిజన్ పార్క్ వద్ద రాష్ట్ర అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "వన మహోత్సవం" కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూమిపై పచ్చదనం పెంపొందించినప్పుడే వాతావరణ సమతుల్యత ఏర్పడి సమృద్ధిగా వర్షాలు కురుస్తాయన్నారు. ప్రతీ ఒక్కరూ విధిగా చెట్లను నాటి సంరక్షిస్తేనే పర్యావరణ పరిరక్షణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ లక్ష్మణ్, సెక్షన్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, బీట్ ఆఫీసర్ ఎండి. అర్షద్, దూలపల్లి రేంజ్ సిబ్బంది, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో–ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, స్థానిక కాలనీల సంక్షేమ సంఘం నాయకులు విజయ్ రాంరెడ్డి, కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, రుద్ర అశోక్, ఇబ్రహీం ఖాన్, చిన్నా చౌదరి, రాములు గౌడ్, గోవర్ధన్ రెడ్డి, గుబ్బల లక్ష్మీనారాయణ, సాజిద్, హమీద్, శివా నాయక్, ప్రసాద్, జునైద్, గౌస్, సాధు యాదవ్, సంధ్యా రెడ్డి, మామీ తదితరులు పాల్గొన్నారు.




## పలు దేవాలయాలు సందర్శించి పూజలు నిర్వహించిన కార్పొరేటర్





**కుత్బుల్లాపూర్, జూలై 23 (నినాదం) :** కుత్బుల్లా పూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ కార్పొరే టర్ బిజెపి నేత రావుల శేషగిరి దంపతులు శ్రీరంగాపురంలోని రంగనాథ్ స్వామి ఆలయం, సింగోటం లక్ష్మీనంసింహస్వామి, రత్న లక్ష్మీ అమ్మవారు, సోమశిలలో జ్యోతిర్లింగాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రావుల రాజు, పాపాన్ని కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ పరిధిలోని లోతట్టు ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం కల్పిస్తాం

**జేఎంసీ మాజీ డిప్యూటీ మేయర్ శ్రీనివాస్**



**జవహర్ నగర్ జులై 23 (నినాదం) :** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు కార్పొరేషన్ పరిధిలోని లోతట్టు ప్రాంతాలకు శాశ్వత పరిష్కారాన్ని చూపిస్తామని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లోతట్టు ప్రాంతాలైన పాపయ్య నగర్, తదితర ప్రాంతాలను పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా శాశ్వత పరిష్కారాన్ని చూపుతామని యుద్ధ ప్రాతిపదికన జెసిబి సహాయంతో నీటిని పంపే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. జెసిబి సహాయంతో లోతట్టు ప్రాంతాల నీటికి అడ్డు ఉన్న మట్టి తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో నిధుల కొరత కారణంగా త్వరగా పరిష్కారాన్ని కనుగొనలేక పోతున్నామని త్వరలోనే యుద్ధ ప్రాతిపదికన శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. పాపయ్య నగర్ కాలనీతోపాటు కార్పొరేషన్ పరిధిలోని లోతట్టు ప్రాంతాలన్నీ వరద ఇబ్బంది లేకుండా పరిష్కారాన్ని చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పెద్ద ఎత్తున గంజాయి డ్రగ్స్

**నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో కమిటీ సమావేశం**

**సమన్వయంతో కట్టడి**

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి**




**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,జులై23,(నినాదం):** మాదక ద్రవ్యాల దుర్వినియోగాన్ని పరిష్కరించడానికి నార్కోటిక్స్ నియంత్రణపై దృష్టి సారించి, డ్రగ్స్ బెడద గురించి ముఖ్యమంత్రి ఆందోళనను ఎదుర్కోవడానికి, మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టరేట్ లో జరిగిన జిల్లా స్థాయి నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో కమిటీ (ఎన్ సి ఓ ఆర్ డి) సమావేశానికి డి. విజయేందర్ రెడ్డి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అదనపు జిల్లా మేజిస్ట్రేట్, మెదక్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో పెద్ద ఎత్తున గంజాయి సాగు జరిగినట్లు నివేదించ బడనప్పటికీ, డ్రగ్స్ అక్రమ రవాణా యువత ప్రమేయం ఎక్కువగా ఉన్నదని, ఉపాధ్యాయులకు పరిశీలించి నివేదించడంపై అవగాహన కల్పించాలని, రెవెన్యూ పోలీసులతో సమన్వయం చేసుకోవాలని, ఐటి రంగాలలో వలస కార్మికులలో అవగాహన ప్రచారాలు నిర్వహించాలని, డి అడిక్షన్ బాధ్యత ప్రచారాలను ప్రోత్సహించ డానికి సర్క్యులర్‌లు జారీ చేయడం లాంటివి చర్యలు చేపట్టాలని ఇందుకు సామూహిక బాధ్యత అవసరమని, ఈ విషయంలో సూచనలు చర్యలను ప్రతిపాదించమని అధికారులను కోరారు. అలాగే పాఠశాల కళాశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ద్వారా ముందస్తు జోక్యం చేయాలని పాఠశాలలు ప్రవర్తనా మార్పులను పర్యవేక్షించాలని అధికారులకు తెలియజే యాలని, క్యాంపస్‌లు డ్రగ్స్ రహితంగా ఉండాలని సోషల్ మీడియా ద్వారా ప్రచారం నిర్వహించాలనిబీ యాప్‌లు నకిలీ ఫోన్ నంబర్‌లను (ఉదా జాన్జీ యాప్) ఉపయోగించి పెడ్లర్‌లపై నిఘా, కొరియర్ పార్సెళ్లు, స్విగ్గీ జొమాటో డెలివరీలు వలస కార్మికులపై నిఘా పెట్టాలనిబీ పబ్‌లు, ఫామ్‌హౌస్‌లు ఈవెంట్ వేదికలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలనీ మానస్ పోర్టల్ గురించి అవగాహన వినియోగాన్ని పెంచడంబీ అనామక నివేదన ఫిర్యాదు పెట్టెలను ప్రోత్సహించడం లాంటివి చేయాలని తెలిపినారు. పోలీసు ఎక్సైజ్ విభాగాలు డ్రగ్స్ కేసుల డేటాను పంచుకున్నాయి, వీటిలో హెరాయిన్, గంజాయి, హాషీష్ ఆయిల్, ఎండిఎంఏ కొకైన్ ఉన్నాయి, అలాగే అరెస్టులు అక్రమ రవాణా మార్గాలు, ముఖ్యంగా ఒడిశా ఆంధ్రప్రదేశ్ నుండి అంతర్–రాష్ట్ర అక్రమ రవాణా గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ రాచకొండ సైబరాబాద్, సూపరింటెండెంట్ ప్రొబిషన్ ఎక్సయిజ్ జిల్లా రెవెన్యూ అధికారి, డిఎమ్ హెచ్ ఓ జిల్లా విద్యాధికారి, డ్రగ్స్ ఇన్స్పెక్టర్, ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఆసుపత్రులను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ మను చౌదరి

**ప్రజలకు అందుతున్న సేవలపై సమీక్షించిన కలెక్టర్**



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, జులై23, (నినాదం):** జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌధరి అదనపు కలెక్టర్ శ్రీమతి రాధికా గుప్తా తో కలిసి, బుధ వారం ఏరియా హాస్పిటల్ మల్కాజిగిరి ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి (జనరల్ హాస్పిటల్), కుత్బుల్లాపూర్ కు ఆకస్మికంగా సందర్శన చేశారు. ఈ సందర్శనలో కలెక్టర్ ఆసుపత్రులలోని జెరియాట్రిక్ వార్డు (వృద్ధుల చికిత్స విభాగం), జిల్లా కేన్సర్ సెంటర్, పెడియాట్రిక్ వార్డు (శిశువైద్య విభాగం), ఔట్ పేషెంట్ వార్డు తదితర విభాగాలను పరిశీలించారు. చిన్నారులకు అందుతున్న చికిత్సను సమీక్షించి, వారికి అందుతున్న వైద్య సదుపాయాలపై వివరంగా విచారణ చేశారు. ఆపరేషన్ థియేటర్లను పరిశీలించిన కలెక్టర్, ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాలు శస్త్రచికిత్సల (ఆపరేషన్ల) సంఖ్యపై వైద్యుల వద్ద నుండి వివరాలు సేకరించారు. ఫార్మసీలో ఉన్న మందుల నిల్వలు, వాటి సరఫరా ఈ–ఔషధి పోర్టల్ పనితీరు గురించి సమీక్షించారు. అభా కార్డుల పంపిణీ, ల్యాబ్ సదుపాయాల కింద తీసుకున్న శాంపిళ్ల వివరాలు, క్షయవ్యాధి (టిబి) రోగుల చికిత్సకు అందుబాటులో ఉన్న సదుపాయా లపై కూడా వివరంగా విచారణ చేశారు. ఈ సందర్భంగా, అవసరమైన మౌలిక వసతులపై కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన సదుపాయాలపై అధికారులు తక్షణమే నివేదికల రూపంలో ప్రతిపాదనలు తమ కార్యాలయానికి సమర్పించాలని ఆదేశించారు. అంతేకాక, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అవ సరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికా రులకు కలెక్టర్ గారు స్పష్టంగా సూచిం చారు. డాక్టర్ శోభారాజ్, డిప్యూటీ సివిల్ సర్జన్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి (ఇన్‌ఛార్జ్) డాక్టర్ సునీత, జిల్లా ఆరోగ్య సేవల సమన్వయ అధికారిణి, ఏరియా హాస్పిటల్ మల్కాజిగిరి డాక్టర్ సంగీత్, ఫైనాన్స్ ఆఫీసర్ జిల్లా ఆరోగ్య సేవల సమన్వయ అధికారి ఆర్అండ్‌బీ (ఆర్ అండ్ బి ) శాఖ, తెలంగాణ రాష్ట్ర మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (టి ఎస్ ఎం ఐ డి సి ) శాఖ అధికారులు మండల రెవెన్యూ అధికారి (ఎం ఆర్ ఓ )ఇతర ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ పాఠశాలకు ఎంపికైన శ్రీనిధి



**కొడంగల్, జులై 23 (నినాదం) :** దౌల్తాబాద్ మండలం సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన బలపోల్ల శ్రీనిధి స్పోర్ట్స్ పాఠశాలకు ఎంపికైనట్లు శ్రీనిధి తల్లిదండ్రులు తెలిపారు. స్పోర్ట్స్ పాఠశాల కు ఎంపిక కోసం జరిగిన అన్ని రకాల ప్రక్రియల్లో శ్రీనిధి ప్రతిభ కనబరిచినట్లు వారు తెలిపారు. ఈసందర్భంగా శ్రీనిధిని పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ స్థులు అభినందించారు.

## ఏపీ జల దోపిడిపై నోరు మెదపని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీద్దాం

**బీఆర్ఎస్వీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కోట్ల మైపాల్**



**కొడంగల్, జులై,23 (నినాదం) :** ఏపీ జల దోపిడిపై నోరు మెదపని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీద్దామని బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు కోట్ల మహిపాల్ ముదిరాజ్ అన్నారు. బుధవారం కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు బనకచర్ల ప్రాజెక్టు,ఏపీ ప్రభుత్వం అక్రమ నీటి దోపిడీపై విద్యార్థుల కు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కెసిఆర్ సారథ్యంలో నీళ్లు,నిధులు,నియామకాలే ఎజెండాగా తెలంగాణ ఉద్యమం జరిగిందని,రాష్ట్రం సాకారమైన తర్వాత కెసిఆర్ సారథ్యంలో తెలంగాణ ప్రాంతం పచ్చని మణిహారంగా తయారైందని,ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గోదావరి నది నుండి 200 టీఎంసీలను అక్రమంగా తరలించే కుట్రలు చేస్తున్నారని,ఇంతపెద్ద కుట్ర జరుగుతున్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కుట్రలను తిప్పికొట్టకుండా వారి అడుగులకు మడుగులు వత్తుతు సహకరిస్తున్నారని అన్నారు.కేసీఆర్ తెలంగాణ నీటి హక్కుల కోసం జంగ్ సైరన్ మోగించారని,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన బనకచర్ల ద్రోహానికి వ్యతిరేకంగా విద్యార్థులు పెద్ద ఎత్తున్న ఉద్యమించాలని కేసీఆర్ దిశనిర్దేశం చేసినట్లు తెలిపారు.గోదావరి,కృష్ణా నదుల యాజమాన్య బోర్డులు,కేంద్రం జల సంఘం,అనుమతులు లేకుండా..అపెక్స్ కౌన్సిల్ లో చర్చ జరగకుండా ప్రాజెక్టు నిర్మించరాదని, ఏపీ సీఎం చంద్రబాబు ఇవేవి లెక్కచేయకుండా,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టాన్ని తుంగలో తొక్కుతూ బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నాడని,ఈ అక్రమ ప్రాజెక్టును అడ్డుకోవాల్సిన బిజెపి అడ్డుకోకపోగా పూర్తి సహకారం అందిస్తున్నదని, ప్రాజెక్టుకు కావాల్సిన నిధులు కూడా సమకూరుస్తున్నదని ఆరోపించారు.ఈ కుట్రలను అడ్డుకోవడానికి కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ ఎస్వీ పెద్ద ఎత్తున నిరసన ర్యాలీలను చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వెంకటమ్మ పకిరప్ప,మైపాల్, మధుసూదన్ రెడ్డి, అశోక్, తోక ఆశప్ప, సంతోష్ కుమార్, బాలరాజ్, రమేష్, వెంకటేష్, వెంకటప్ప, రవీందర్ రెడ్డి, కేశవులు, బిఆర్ఎస్వి నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలి

**విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న కలెక్టర్ మను చౌదరి**

**మేడ్చల్ మల్కాజిగిరి,జులై23 (నినాదం):** విద్యార్థులు లక్ష్యం ఏర్పరచుకొని గమ్యం వైపు చూడాలి కాని మార్గంలోని కష్టాలకు భయపడకూడదని, కష్టపడితే సాధించలేనిది ఏమి లేదని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి విద్యార్థులకు భోధించారు. బుధవారం మల్కాజిగిరి మండలంలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కాలేజిని జిల్లా అదనపు కలెక్టరురాధిక గుప్తాతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ కాలేజీకి అవసరమైన మౌళిక వసతుల గురించి , కాలేజీలో మొత్తం ఎంత మంది విద్యార్థులు ఉన్నారని కాలేజీ ప్రిన్సిపల్ ను అడిగి తెలుసుకున్నారు. కాలేజీకి ఏమి కావాలని అడుగగా అదనపు తరగతి గదులు, వాష్ రూమ్స్, ఫర్నిచరు, కంప్యూటర్లు, ల్యాబ్ అవసరమని ప్రిన్సిపల్ తెలుపగా,వీటన్నింటికి అవసరమైన ఎస్టిమేషన్స్ వేసి నివేదికలు పంపాలని కలెక్టరు సూచించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటిస్తూ ప్రిన్సిపల్ అడిగినవి కాకుండా ఇంకేమైన మీకు సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను కలెక్టరు అడిగారు. విద్యార్థులు సమాధానమిస్తూ స్పోర్ట్స్, క్యాంటీన్,రవాణా సౌకర్యం కావాలన్నారు. విద్యార్థులకు అవసరమైనవి సమకూరుస్తామని కలెక్టరు హామీ ఇచ్చారు.



## రోడ్డుపై పారుతున్న మురుగు నీరు

**పట్టించుకోని అధికారులు**



**అల్వాల్, జూలై 23( నినాదం):** రోడ్డుపై బహి రంగ ప్రదేశాలలో మురుగు నీరు ఏరై పాడుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని మచ్చ బొల్లారం డివిజన్ సాయి బృందావన్ కాలనీ సాయిబాబా ఆలయం వద్ద గత వారం రోజులుగా మురుగునీరు నిల్వ ఉండడంతో దుర్వాసనతో భక్తులు తీవ్ర ఇబ్బందుల గురి అవుతున్నారు. వాటర్ వర్క్ అధికారులకు ఎన్నిసార్లు తెలిపినాను పట్టించుకోవడంలేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం కురిసినప్పుడు వర్షపు నీరు మురుగునీరు కాలనీలోని ఇండ్లలోకి వచ్చాయని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు

## విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాల పంపిణీ

**హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య సంఘం**



**మహేశ్వరం జులై 23 (నినాదం) :** లాల్ దర్వాజా గౌలిపురా డివిజన్ హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ మరియు ఆర్యవైశ్య సంఘం ల సంయుక్తంగా బుధవారం గౌరీపుర డివిజన్లోని ఆయోధ్య నగర్ లో గల శాలిబండ బాయ్స్ హై స్కూల్ అయోధ నగర్ ని ప్రైమరీ పాఠశాలలోని 170 విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు స్టేషనరీ కలర్ పెన్సిల్, పెన్నులు కంపాస్ బాక్సులు, పౌచులు విద్యార్థుల కు కావలసిన తదితర వస్తువులను పంపిణీ చేశారు. నోట్ బుక్స్ ఇరుకుల్ల నరసిం హులు వాసవి క్లబ్ హైదరాబాద్ వారి సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమా ముఖ్యఅతిథులు గా గోలిపుర డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆలే జితేంద్ర హైదరాబాద్ జిల్లాఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు కాశెట్టి పాండు గుప్తా మరియు హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు సరాబు లక్ష్మణ్ గుప్తా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ హైదరాబాద్ అధ్యక్షులు దేవత శ్రీనివాస్ గుప్తా, లాల్ దర్వాజాసంఘ అధ్యక్షులు శ్రీరామ్ కోటయ్య , వాసవి క్లబ్బుభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోపణ రావడంతో విధులనుంచి తొలగించిన..

**పోలీసులకు ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే కేవీ.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, జూలై 23 (నినాదం) :** బొమ్మిడి శెట్టి హరిబాబు అనే వ్యక్తి గత కొన్నేళ్లుగా చింతల్ (కుత్బుల్లాపూర్) లోని నా కార్యాలయంలో సిబ్బందిగా విధులు నిర్వహించినట్లు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారుల నుంచి సంక్షేమ పథకాల విషయంలో హరిబాబు డబ్బులు వసూలు చేస్తున్నట్లు గత రెండు సంవత్సరాల క్రితం వచ్చిన అవినీతి ఆరోపణలను దృష్టిలో ఉంచుకొని సంవత్సరన్నర క్రితం హరిబాబును విధుల నుంచి తొలగించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. తన చేతిలో మోసపోయిన బాధితులకు అండగా నిలిచేందుకు హరిబాబుపై కేసును నమోదు చేయాలని స్వయంగా జీడిమెట్ల పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు ఎమ్మెల్యే వివేకానంద ప్రకటనలో వివరించారు. సంవత్సరన్నర క్రితం మావద్ద విధుల నుంచి తొలగించబడిన వ్యక్తి హరిబాబుతో నాకు కానీ, మా కార్యాలయానికి గానీ ఎటువంటి సంబంధం లేదని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే విలేకరులకు పంపిన ప్రకటనలో తెలిపారు.

## సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులను కలిసిన ఎమ్మెల్యే



**అల్వాల్, జూలై 23 (నినాదం):** సికింద్రాబాద్ రైలు నిలయం లో సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ సంజయ్ కుమార్ శ్రీ వాత్సవ ను, ప్రిన్సిపల్ చీఫ్ ఇంజినీర్ ఆంజనేయ రెడ్డి, చీఫ్ ఇంజినీర్ ఏ.హెచ్ . మల్లికార్జున్ మరియాద పూర్వకంగా కలిసిన మల్కాజ్గిరి నియోజకవర్గం లోని ఆర్ యు బి మరియు ఆర్ ఓ బి పనులు త్వరగా చేపట్టాలని ప్రజలకు అందుబాటులోకి తేవాలని వినతి పత్రం అందజేసిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. అందుకుగాను రైల్వే జనరల్ మేనేజర్ రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించారు.ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మురుగేష్, మేకల రాము యాదవ్, డోలి రమేష్, సురేందర్ రెడ్డి, శోభన్ బాబు, ప్రభాకర్, ఉస్మాన్, వంశీ ముదిరాజ్, రాజశేఖర్ రెడ్డి, వెంకటేష్,నయీం, శ్రీకాంత్ సాయి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## హరిబాబు అరెస్ట్

**డబుల్ బెడ్ రూములు ఇప్పిస్తానని పేదల నుంచి లక్షల రూపాయలు వసూలు చేసినట్లు ఆరోపణ**

**వివరాలు వెల్లడించిన బాలనగర్ ఏసీపీ నరేష్ రెడ్డి**



**కుత్బుల్లాపూర్, జూలై 23 (నినాదం) :** కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద వద్ద ప్రైవేట్ పీఏగా పనిచేసిన హరిబాబు పేద ప్రజానీకం కోసం కెసిఆర్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అవసరమైన పేదలకు వారి అవసరాన్ని ఆసరాగా చేసుకొని ఒక్కో ఇల్లుకు లక్ష రూపాయలు చొప్పున వసూలు చేసినట్లు పలువురు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొంతమందిని పోలీసులు విచారించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లక్షల రూపాయలకు అమ్ముకున్నది వాస్తవమేనని నమ్మి బుధవారం హరిబాబును జీడిమెట్ల పోలీసులు అరెస్టు చేసినట్లు బాలనగర్ ఏసిపి నరేష్ రెడ్డి విలేకరుల సమావేశంలో వెల్లడించారు.ఈ స్కాములో 83 మంది బాధితులు ఉన్నట్లు ,వారి నుండి 84 లక్షల వరకు వసూలు చేసినట్లు గా పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో బాధి తులు ఫిర్యాదుల వివరించినట్లు ఏసిపి పేర్కొన్నారు. హరిబాబు ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల స్కాములో మరో వ్యక్తి గడ్డం శ్రీధర్ ముదిరాజ్ పై కేసు నమోదు చేసినట్లు జీడిమెట్ల పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏసీపీ నరేష్ రెడ్డి వివరించారు.

### రైతులకిచ్చిన హామీలను

## కాంగ్రెస్ సర్కార్ విస్మరించింది

**రైతాంగ సమస్యల పరిష్కారం కోరుతూ**
**బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి**



**కరీంనగర్, జూలై 23(నినాదం):** కాంగ్రెస్ రైతాంగానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని , రైతాంగ సమస్యల పరిష్కారం కోరుతూ బిజెపి కిసాన్ మోర్చా కరీంనగర్ జిల్లా ఇన్చార్జి , రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్, జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రోజున జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా నేతలు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో, వరంగల్ రైతు డిక్లరేషన్ లో రైతులకిచ్చిన అన్ని హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 19 నెలలు గడిచి పోయిందని, ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలన్నీ బేషరతుగా అమలు చేయాలని , వరంగల్ రైతు డిక్లరేషన్ లో పేర్కొన్న అంశాలన్నిటినీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా ఎటువంటి ఆంక్షలు లేకుండా మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా రూ.2 లక్షల రుణమాఫీని సంపూర్ణంగా అమలు చేయాలని, పది రకాల పంటలకు వరి, మొక్కజొన్న, కందులు, సోయాబీన్, పత్తి, మిర్చి, పసుపు, ఎర్రజొన్న, చెరుకు, జొన్న పంటలకు రూ.500 బోనస్ చెల్లించాలని, రైతు భరోసా ఎకరాకు 15 వేలు చెల్లించాలని, రైతు భరోసాను కౌలు రైతులకు వర్తింపజేయాలని, వ్యవసాయ కూలీలకు 12 వేలు చెల్లించాలని, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేయాలని, సబ్సిడీపై రైతులకు వ్యవసాయ యాంత్రిక పరికరాలను అందించాలని, పండ్ల తోటలను ఆదుకోవాలని, ప్రతి జిల్లాలో విజిలెన్స్, మానిటరింగ్ విభాగం ఏర్పాటుచేసి నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి , జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి., జిల్లా ఉపాధ్యక్షులు బోనాల మోహన్, మహేందర్ రెడ్డి, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### గ్రామపంచాయతీ కార్యదర్శులకు తప్పని ఇబ్బందులు

**చెల్పూరి రాము. సిపిఎం మండల కార్యదర్శి**

**జమ్మికుంట, జూలై 23 (నినాదం) :**ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామ కార్యదర్శులకు ఇబ్బందులు తప్పడం లేదని స్వంతంగా ఖర్చు పెట్టుకుని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయించాల్సి వస్తుందని మండల సిపిఎం కార్యదర్శి చెల్పూరి రాము. అన్నారు. బుధవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో పరిశుద్ధ పనులకు బ్లీచింగ్ పౌడర్, ట్రాక్టర్ డీజిల్, వీధిలైట్లు వెలగకపోయినా కొత్త లైట్లు వేయించడం విద్యుత్ మోటార్లు కాలిపోతే మరమ్మతులు జరిపించాలంటే అందుకు అయ్యే ఖర్చు కార్యదర్శులే భరించాల్సి వస్తుందన్నారు. గ్రామాలలో ఏ సమస్య వచ్చిన పరిష్కారం బాధ్యత కార్యదర్శులకు అప్పగించడంతో నిధులు లేక సొంత ఖర్చులతో పనులు చేస్తూ అప్పుల పాలవుతున్నారన్నారు. గ్రామాలలో సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నాయని కుక్కల బెడద తీవ్రంగా ఉందని అన్నారు. వివిధ గ్రామాలలో మనుషులపై కోతులు, కుక్కలు, దాడి చేయడంతో పాటు గొర్రెలు మేకలను చంపుతున్నాయని కుక్కల బెడద కోతుల బెడదను నివారించాలన్నారు. గ్రామ కార్యదర్శులకు రావలసిన నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మాజీ సర్పంచులు, ఉప సర్పంచ్ లు, గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కాక పోవడంతో అప్పుల పాలయ్యారని వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

### గ్రామపంచాయతీ కార్యదర్శులకు తప్పని ఇబ్బందులు

**చెల్పూరి రాము. సిపిఎం మండల కార్యదర్శి**

**జమ్మికుంట, జూలై 23 (నినాదం)** :ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామ కార్యదర్శులకు ఇబ్బందులు తప్పడం లేదని స్వంతంగా ఖర్చు పెట్టుకుని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయించాల్సి వస్తుందని మండల సిపిఎం కార్యదర్శి చెల్పూరి రాము. అన్నారు. బుధవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో పరిశుద్ధ పనులకు బ్లీచింగ్ పౌడర్, ట్రాక్టర్ డీజిల్, వీధిలైట్లు వెలగకపోయినా కొత్త లైట్లు వేయించడం విద్యుత్ మోటార్లు కాలిపోతే మరమ్మతులు జరిపించాలంటే అందుకు అయ్యే ఖర్చు కార్యదర్శులే భరించాల్సి వస్తుందన్నారు. గ్రామాలలో ఏ సమస్య వచ్చిన పరిష్కారం బాధ్యత కార్యదర్శులకు అప్పగించడంతో నిధులు లేక సొంత ఖర్చులతో పనులు చేస్తూ అప్పుల పాలవుతున్నారన్నారు. గ్రామాలలో సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నాయని కుక్కల బెడద తీవ్రంగా ఉందని అన్నారు. వివిధ గ్రామాలలో మనుషులపై కోతులు, కుక్కలు, దాడి చేయడంతో పాటు గొర్రెలు మేకలను చంపుతున్నాయని కుక్కల బెడద కోతుల బెడదను నివారించాలన్నారు. గ్రామ కార్యదర్శులకు రావలసిన నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మాజీ సర్పంచులు, ఉప సర్పంచ్ లు, గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కాకపోవడంతో అప్పుల పాలయ్యారని వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.



## జలమయమైన 55 వ డివిజన్

***చర్యలు తీసుకోవాలని సుడా ఛైర్మన్, ,మున్సిపల్ కమీషనర్ ను కోరిన డీసీసీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి, చింతల కిషన్ పటేల్***



**కరీంనగర్, జులై 23(నినాదం)** బుధవారం రోజున కురిసిన భారీ వర్షానికి స్థానిక 55 వ డివిజన్ పరిధిలోని గృహాలల్లోకి వర్షం,మురికినీరు వచ్చి చేరుతుండటంతో స్థానిక ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని మున్సిపల్ కమిషనర్, అధికారులు ప్రత్నామయ ఏర్పాట్లు,చేయాలని బొమ్మ వెంకన్న ఇంటి చౌరస్తా నుండి కన్యకా పరమేశ్వరి దేవాలయం. పాత బైపాస్ రోడ్డు చౌరస్తా వరకు రోడ్డు నిర్మాణం చేసి ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులకు గురి కాకుండా చూడాలని డీసీసీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి చింతల కిషన్ పటేల్, చంద లక్ష్మీనారాయణ, రాచమల్ల భద్రయ్య, బీరం ఆంజనేయులు, బొల్లం మహేష్, సుర వెంకటేష్, కంటాల శ్రీనివాస్, పల్లెర్ల శ్రీని వాస్, సాబిన్, కార్ కృష్ణ, అఖిల్, వార్డు ప్రజలు మున్సిపల్ కమిషనర్, అధికారులకు విజ్ఞప్తి చేశారు.ఉదయం నగరంలో కురిసిన భారీ వర్షానికి 55 వ డివిజన్ జలమయ మయ్యింది. భారీ వర్షానికి లోతట్టు ప్రాంతమైన 55 వ డివిజన్ లో వర్షపు నీరుతో పాటు మురుగునీరు కూడా భారీ వర్షానికి వచ్చి చేరుతుండటంతో ఈ ప్రాంతంలోని ప్రజలు నానా పాట్లు పడుతున్నారు. గతంలో మున్సిపల్ కమిషనర్ కు ఇదే అంశంపై విజ్ఞాపన పత్రాలు సైతం సమర్పించినట్లు ఈ ప్రాంత ప్రజలు తెలిపారు.మున్సిపల్ కమిషనర్ ప్రత్నమ య ఏర్పాట్లు చేయాలని ప్రాంత ప్రజలు కోరారు.

### ఆర్టీసీలో ఉచిత ప్రయాణం

# మహిళలకు అసలైన గౌరవం

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, జులై 23(నినాదం):**
మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అందించడం వారికి దక్కిన అసలైన గౌరవమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సుల్లో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి 6680 కోట్ల రూపాయలు ప్రయాణ చార్జీలను ఆదా చేసుకున్న సందర్భంగా కరీంనగర్ ఆర్టీసీ బస్టాండ్లో సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకలకు హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతోమంది విద్యార్థులు, చిరు ఉద్యోగులు, కూలీలు, పట్టణంలో పాలు కూరగాయలు అమ్ముకునే మహిళలకు ఎంతగానో ఆర్థిక వెసులుబాటును కల్పించిందని అన్నారు. ఈ పథకం ద్వారా మహిళలు తమ ఖర్చు ఆదా చేసుకుని లబ్ధి పొందాలని అన్నారు. అంతేకాకుండా ఆర్టీసీ అద్దె బస్సులకు ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళలను యజమానులుగా చేయడం గొప్ప విషయమని అన్నారు. అద్దె బస్సుల విధానం ద్వారా మహిళలకు ప్రతినెలా ఆదాయం సమకూరుతోందని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత పథకాలు అమలు చేస్తూనే వారిని ఆర్థిక సాధికారత దిశగా తీసుకెళ్తున్నందుకు సాటి మహిళగా ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. మహిళలు ఆర్థికంగా పరిపుష్టి సాధిస్తే సమాజంలో మరింత గౌరవప్రదంగా ఉంటారని సూచించారు. కరీంనగర్ రీజియన్ లో మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటివరకు 4 కోట్ల 83 లక్షల ప్రయాణాలు చేశారని, 201.82 కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని తెలిపారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ, ఆర్టీసీలో మహిళలకు కల్పించిన ఉచిత బస్సు సౌకర్యం వల్ల వారికి ఆర్థికంగా ఉపయోగకరంగా ఉందని అన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆర్టీసీకి కావలసిన సహకారం అందిస్తున్నామని తెలిపారు. బస్టాండ్లలో ఎలాంటి ఘటనలూ జరగకుండా పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నిరంతర సేవలు అందిస్తున్నామని అన్నారు. అనంతరం వ్యాసరచన, డ్రాయింగ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. బస్టాండ్ లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ ని పరిశీలించారు. ఆర్టీసీ బస్సులో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సిపి గౌస్ ఆలం, ఆర్టీసీ అధికారులు బస్టాండ్ నుండి కలెక్టరేట్ వరకు ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రీజనల్ మేనేజర్ బి రాజు, అసిస్టెంట్ మేనేజర్ వీరస్వామి, డిపో మేనేజర్ విజయ మాధురి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రోడ్లు భవణాల శాఖ నిర్లక్ష్యంతో ప్రజలకు ఇబ్బందులు

***కల్వర్టలను ప్రణాళిక ప్రకారం నిర్మాణం చేయకపోవడంతో***
***వరద నీరు రోడ్ల పైకి వచ్చి ప్రజలకు ఇబ్బందులు మాజీ మేయర్ వై సునీల్ రావు***



**కరీంనగర్, జులై23 (నినాదం):**
నగరంలో ఆర్ బి శాఖ వారి నిర్లక్ష్య వైఖరీ వల్ల చిన్న పాటి వర్షాలకే ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారని బీజేపీ నాయకులు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ లో రాత్రి నుండి కురుస్తున్న వర్షాల నేపథ్యంలో మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు బుదవారం రోజు పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ,గతంలోనే నగర పాలక సంస్థ ద్వారా నగరంలో డ్రైనేజీ వ్యవస్థను విస్తరించినప్పటికీ ప్రధాన ఆర్ బి రహదారుల్లో వరద కాలువలను ప్రణాళిక ప్రకారం నిర్మించక పోవడంతో వర్షాలకు వరద నీరు సులువుగా వెల్లకుండా వెనుదిరుగుతూ, రహదారులు, కాలనీలను జలమయం చేస్తున్నాయని తెలిపారు. నగరంలోని ఆర్టీసి వర్క్ షాపు సమీపంలోని కల్వర్టుతో పాటు రాంనగర్ చౌరస్తా, టూ టౌన్ పోలీస్ స్టేషన్, మంచిర్యాల చౌరస్తా, హుస్సేనీ పురా టాటా హాస్పిటల్ సమీపం, తదితర కల్వర్టలను ప్రణా ళిక ప్రకారం నిర్మాణం చేయకపోవడంతోనే వరద నీరు రోడ్ల పైకి వచ్చి ప్రజల ను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. కురిసిన చిన్న పాటి వర్షానికే వరద నీరు సులువుగా వెల్లకుండా వెనుదిరుగుతూ, గంటల తరబడి రహదారులు కాలనీల్లో నిలిచి ఉంటున్నాయని తెలిపారు. గతంలో నగరపాలక సంస్థ ద్వారా చాలా సార్లు ఆర్ బి శాఖ వారికి సంబంధిత ప్రదేశాల్లో కల్వర్టులను మరమ్మతులు చేపట్టి వరద నీరు సులువుగా వెల్లేలా చర్యలు తీస్కోవాలని తెలిపినప్పటికీ పెడచెవిన పెట్టడం జరిగిందని అన్నారు. గతంలోనే అనేక సార్లు వాటికి ప్రణాళికలు సిద్దం చేసి కల్వర్టుల అభివృద్ధి పనులు చేపట్టాలని తెలిపినప్పటికి వారిలో ఎలాంటి చలనం లేదని అన్నారు. వారి నిర్లక్ష్య వైఖరికి ప్రస్తు తం ప్రజలు ఇబ్బందులు పడాల్సివస్తుందని తెలిపారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభు త్వం సంబంధిత సమస్యలను గుర్తించి ఆర్ బి రహదారుల్లో 5 చోట్ల ఉన్న కల్వర్టులను మరమ్మతులు చేసి వర్షం నీరు సులువుగా వెల్లేలా చర్యలు తీస్కోవాలని భారతీయ జనతా పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. సంబంధిత ఆర్ &బి శాఖ వారి డ్రైనేజీ కల్వర్టుల కారణంగానే వర్షాలకు నీరు రోడ్లపై నిలుస్తుందని సంబంధిత కల్వర్టుల సమస్యల పై స్పెషల్ ఆఫీసర్ జిల్లా కలెక్టర్ ప్రధాన దృష్టి సారించి సమస్యలను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీస్కోవాలని నగర ప్రజల పక్షాణ కోరుతున్నట్లు తెలిపారు. గతంలో కూడ చాలా సార్లు వెంట్స్ పెంచాలని కోరడం జరిగిందని అన్నారు. వీటిపై కూడ స్పెషల్ ఆఫీసర్ దృష్టి సారించి సంబంధిత నగరపాలక సంస్థ కమీషనర్ అధికారులను ఆదేశించి వారితో వెట్స్ పెంచి వరద నీరు సులు వుగా డ్రైనేజీల్లో వెల్లే విధంగా చర్యలు తీస్కోవాలని భారతీయ జనతా పార్టీ పక్షాన కోరుతున్నట్లు తెలిపారు. వర్షాలు కురిస్తే... నగరంలోని సంబంధిత ప్రదేశాల్లో రోడ్లపై వరద నీటి సమస్యలు రాకుండా ఆ దిశగాచర్యలు చేపట్టేలా ఆర్బి శాఖ వారిని ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా నగర వ్యాప్తంగా ఎక్కడైన వరద నీరు చేరి ప్రజలకు ఇబ్బందులు కలిగిన ప్రభుత్వం ద్వారా తగిన చర్యలు తీస్కుంటునే వరదలతో ప్రజలకు ఎలాంటి ఆస్తి నష్టం జరిగినా ప్రభుత్వం ద్వారా తగిన నష్ట పరిహారం అందించేలా స్పెషల్ ఆఫీసర్ చర్యలు తీసుకోవాలని కోరారు.

### పదవులకే వన్నెతెచ్చిన నేత

# రాజేశ్వరరావు

**తన ప్రాంత కీర్తిని చాటి ప్రత్యేక గుర్తింపు పొందిన వొడితల**
**మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు అంతర్గత సలహాదారుగా సేవలు**
**సర్పంచ్ గా మొదలై రాజ్యసభ సభ్యుడి వరకు ఘన ప్రస్థానం**
**నేడు వొడితల రాజేశ్వరరావు వర్ధంతి**





**జమ్మికుంట, జూలై 23 (నినాదం) :**
తన ప్రాంత కీర్తిని జిల్లా నే కాదు రాష్ట్రస్థాయి దాటి దేశంలోనూ గుర్తింపు పొందేలా తనవంతుగా ప్రత్యేకంగా కృషిచేసిన నాయకుడు వొడితల రాజేశ్వర రావు అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. హుజురాబాద్ ప్రాంత నాయకుడిగానే కాకుండా దేశానికి సైతం సేవలందించేందుకు ఆనాటి ప్రధాని పీవీ నరసింహారావు అంత ర్గత సలహాదారుగా సేవలందించి రాజకీయ చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేక పేజీని లిఖించికున్న నాయకుడు.. పదవులకే వన్నెతెచ్చిన ప్రజల మనిషి.. వొడితల రాజేశ్వరరావు.

**సర్పంచ్ గా రాజకీయ ప్రస్థానం మొదలు...**
1931 సెప్టెంబర్ 16వ తేదీన హుజురాబాద్ మండలం సింగాపురం గ్రామంలో జన్మించిన రాజేశ్వర రావు.. కాంగ్రెస్ వాదిగా ప్రత్యేక గుర్తింపు పొంది.. ప్రజల మనసులో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సైతం పొందారు. హుజురాబాద్ పంచా యతీ సమితి అధ్యక్షుడిగాను ఆయన ప్రజలకు సేవలు అందించారు.

**ఖర్గే సమకాలికుడు...**
ప్రస్తుత కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే సమకాలికుడిగా.. దివంగత రాజేశ్వర రావు కాంగ్రెస్ పార్టీలో పని చేశారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడం కోసం తన వంతు పాత్రను పోషించారు. 1972లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున బరిలో దిగి రాజేశ్వర రావు హుజురాబాద్ శాసనసభ్యుడుగా తొలిసారిగా ఎన్నికయ్యారు. అనంతరం 1980 నుంచి 85 వరకు కూడా ఎమ్మెల్యేగా సేవలందించారు. అనంతరం 1992 నుండి 98 వరకు రాజ్యసభ సభ్యుడుగా పనిచేశారు.

**రాష్ట్రంలో తొలి ప్రైవేటు కాలేజీ స్థాపించిన నేత..**
తెలంగాణ రాష్ట్రంలో తొలి ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీ స్థాపించిన ఘనత రాజేశ్వర రావుకే దక్కుతుంది. ఆయన తల్లి కమలాదేవి పేరిట కళాశాలలను ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీకి కమిటెడ్ లీడర్ గానే కాక కార్యకర్తగాను రాజేశ్వర రావు పార్టీ కోసం పనిచేశారని పలువురు కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. 2011 జూలై 24న కిడ్నీ సంబంధిత వ్యాధితో రాజేశ్వర రావు మృతి చెందారు.

**తాత సేవా మార్గంలో మనవడు ప్రణవ్...**
వొడితల రాజేశ్వర రావు వర్ధంతి సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్ వద్ద ఆయన విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించనున్నారు. తాత వొడితల రాజేశ్వర రావు సేవా మార్గంలో కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్ చార్జి గా ప్రణవ్ తనవంతుగా ముందుకెళ్తున్నారు. నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా నాయకుడిగా ప్రజల ఆదరాభిమానాలను పొందే ప్రయత్నం చేస్తున్నారు. వన్నె తగ్గని వారసత్వం నుంచి వచ్చిన ప్రణవ్ అనతి కాలంలోనే జనం మనసులో స్థానం పొందారని, భవిష్యత్తులో తప్పకుండా నాయకుడిగా ఎదుగుతారని పలువురు కాంగ్రెస్ వాదులు , అభిమానులు పేర్కొంటున్నారు.

## వరద నీటి ప్రాంతాలను సందర్శించిన సూడా చైర్మన్



**కరీంనగర్, జులై 23(నినాదం)**టూ టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన ఈరోజు కురిసిన భారీ వర్షానికి 64వ డివిజన్ లోని జ్యోతినగర్ ముకరంపుర, కాంచిటి ప్రాంతంలోని ఇళ్లలోకి వరద నీరు ప్రవేశించడం జరిగింది. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి విచ్చేసి స్థానికులను వరద తీవ్రత గురించి అడిగి తెలుసుకుని మున్సి పల్ సిబ్బందితో సమస్యపై కమిషనర్ తో మాట్లాడి శాశ్వత పరిష్కారం కొరకు నావంతు సహకారం అందిస్తానని తెలియ జేయడం జరిగింది వరద నీటితో ఇళ్లల్లో మునిగిన వారి ఇల్లు సందర్శించి స్థానిక పేద కుటుంబాల వారికి అల్పాహారం. మధ్యాహ్న భోజనము కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి బాధితులకు అందజేయడం జరిగింది.

### డి.ఎస్.పి మహేష్ బాబు

## అకాల మరణం బాధాకరం

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పొనగంటి మల్లయ్య**
**ఏసీపీ మాధవిని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు**



**జమ్మికుంట, జూలై 23 (నినాదం):** కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్లో డీఎస్పీగా పనిచేస్తున్న మహేష్ బాబు గుండెపోటుతో ఇటీవల మృతి చెందగా బుధవారం వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొనగంటి మల్లయ్య. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నీతి నిజాయితీగా నిబద్ధతతో విధినిర్మాణ చేస్తూ అనారోగ్య కారణాలతో ఆకస్మిక మృతి చెందడం బాధాకరమని ఆ కుటుంబానికి ఆ భగవంతుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వారు తెలిపారు. భర్త అడుగుజాడల్లోనే ఏసీపీ మాధవి విధులు నిర్వహిస్తూ పోలీస్ శాఖలో విశేష సేవలు అందిస్తున్నారని ఇలాంటి తరుణంలో డిఎస్పి మహేష్ బాబు మృతి ఆ కుటుంబానికి తీరని లోటు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆ భగవంతుడు ఆశీస్సులు మీకు ఉండాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు పొనగంటి సారంగం మాజీ ఎంపీటీసీ సభ్యులు దేశిని సదానందం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూదరి శివకుమార్ గౌడ్ కాంగ్రెస్ యూత్ నాయకులు పాతకాల ప్రవీణ్ నినాదం దినపత్రిక హుజురాబాద్ ఆర్ సి ఇంచార్జ్ అయిత రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చెక్ పోస్టు ఇలా..? విధులు నిర్వహించేది ఎలా?

**వర్షంలో తడుస్తూ విధులు నిర్వహిస్తున్న పోలీసులు**



**జమ్మికుంట, జూలై 23 (నినాదం):**
వీణవంక మండలంలో ఇటీవల ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద పోలీసులు అరకొర సౌకర్యాల మధ్య విధులు నిర్వహిస్తున్నారు. జమ్మికుంట కరీంనగర్ ప్రధాన రహదారిపై వీణవంక వద్ద ఏర్పాటు చేసిన చెక్పోస్ట్ లో సౌకర్యాలు లేక విధులు నిర్వహించడానికి పోలీసులు ఇబ్బందులు పడుతున్నారు. ఒకవైపు ఎండ మరొకవైపు వర్షం ఇలాంటి పరిస్థితులలో విధులు నిర్వహించడం వారికి కష్టతరంగా మారుతుంది. వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ మీదుగా వందలాది వాహనాలు వస్తూ పోతుంటాయి. ముఖ్యంగా మానేరు పరివాహక ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఇసుక క్వారీల నుండి వేలాది వాహనాలలో ఈ రహదారి గుండా ఇసుక వాహనాలు వెళ్తుంటాయి. రాత్రింబవళ్లు పోలీసులు చెక్పోస్ట్ వద్ద నిధులు నిర్వహిస్తున్నప్పటికీ వారికి సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే ఉన్నత అధికారులు స్పందించి చెక్పోస్ట్ వద్ద వారికి కనీస సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ప్రతినిత్యం ప్రజల సంక్షేమం కోసం పనిచేసే పోలీసులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవడం శోచనీయమని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## స్థానిక ఎన్నికల్లో యువతకు అవకాశం ఇవ్వాలి

***ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు వాసాల సుధీర్***

**జమ్మికుంట, జూలై 23 (నినాదం):**



స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అధిష్టానం యువతకు ప్రాధాన్యం కల్పించాలని జమ్మికుంట ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షుడు వాసాల సుధీర్ ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పది కాలాలపాటు ప్రజాసేయస్సుకు పని చేయాలంటే గ్రామాలలో యువతకు అవకాశం ఇవ్వాలని కోరారు.. యువరక్తం హస్తం పార్టీలో ఉన్నంతగా ఇతర పార్టీలో లేదని చెప్పారు.. హుజురాబాద్ నియోజవర్గం పరిధిలో యువతి యువకులకు స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చి పోటికి అవకాశం కల్పించాలని కోరారు. హుజురాబాద్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ నాయకత్వంలో రాబోయే ఎన్నికలలో స్థానికంగా కాంగ్రెస్ పార్టీ తప్పకుండా అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తుంది అని వ్యక్తం చేశారు.. జమ్మికుంట మం డల పరిధిలోని నాయకత్వంలో పార్టీ శ్రేణులు బలంగా పనిచేస్తున్నాయని పేర్కొ న్నారు.. కేంద్రస్థాయిలో ఏఐసిసి అగ్రనేత లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మార్గదర్శకంగా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను యువతకు అవకాశం ఇవ్వాలని అన్నారు..గత పాలకులు మాదిరిగా అనుభవాలు తెలియని నాయకులు అధికారంలోకి వస్తే గ్రామాలలో అభివృద్ధి జరగదని ఎక్కడ ఏసిన గొంగడి అక్కడే అన్న మాదిరిగా తయారవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.. స్థానిక కాంగ్రెస్ నాయకత్వంలో ఈ విషయాలన్నిటిని రాష్ట్ర నాయకులు నియోజకవర్గ నాయకులు గమనించి యువతకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి పోటీకి పెద్ద పీఠం వేయాలని కోరారు.. పార్టీ పెద్దల మార్గదర్శనంలో యువతకు ఉత్సా హంగా పనిచేసే అవకాశాన్ని నాయకత్వం పరిశీలించాలని వాసాల సుధీర్ కోరారు..

### భారీ వర్షంతో హౌసింగ్ బోర్డ్ కాలనీలో

## పలు ఇళ్లలోకి చేరిన వరద నీరు

***సహాయక చర్యలు చేపట్టిన బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ తోట సాగర్***



**కరీంనగర్, జులై 23(నినాదం):**
కరీంనగర్ పట్టణం హౌసింగ్ బోర్డు కాలనీకి వరద నీరు పోటెత్తి, కాలనీలో నీ పలు ప్రాంతాలు జలమయంగా మారాయి. బుధవారం కురిసిన భారీ వర్షానికి కాలనీలో ని పలు ప్రాంతాల ఇళ్లలోకి వరద నీరు చేరింది. విషయం తెలుసుకున్న బిజెపి కాంటెస్టెంట్ కార్పొరేటర్ తోట సాగర్ స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ , కలెక్టర్ కు కాలనీలో లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు . దీనిపై అధికారులు వెంటనే స్పందించి మున్సిపల్ సిబ్బందితో వర్షపు నీటిని క్లియర్ చేయించారు. శివాలయం నుండి బైపాస్ వెళ్లే రోడ్డు కూడా వర్షం నీరును కూడా క్లియర్ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, శ్రీనివాస్, మహేష్, సంజీవ్, సుధాకర్, రవి, శ్రీనివాస్,రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి విశేష స్పందన

15 రోజుల్లో సమస్యకు పరిష్కారం చూపిస్తాం

శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ జూలై 23 (నినాదం):** మిర్యాలగూడ వినూతనంగా ప్రతి బుధవారం ప్రజావాణిని నిర్వహించాల అనే నిర్ణయించుకోవడంతో మొదటి బుధవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి స్థానిక ప్రజల నుండి పెద్ద ఎత్తున వినతులు అందాయి. సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ తో కలిసి ప్రజావాణిలో పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గ అన్ని విభాగాల ఉన్నంత అధికారులు పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు.వారంలో ఒకరోజు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి సేకరించిన దరఖాస్తులను పరిశీలించి ఆ శాఖల అధికారులకు తెలియబరిచి 15 రోజుల్లో ఆ సమస్యని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. నియోజకవర్గ ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పార్టీలకు అతీతంగా ప్రతిఒక్కరూ తమ సమస్యలను అధికారులకు తెలియ జేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు. మిర్యాలగూడ తహసిల్దార్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, పోలీస్ శాఖ 2 టౌన్ సిఐ సోమ నరసయ్య,ఎలక్ట్రికల్ శ్రీనివాస్ చారి. ఇన్చార్జి వ్యవసాయ సంచాల అధికారి సైదా నాయక్ ఎంఈఓ బాలునాయక్. పంచాయతీ రాజ్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్, వివిధ శాఖల సంబంధిత అధికారులు పాల్గొన్నారు

శాంతి సేన రైతు సంఘం వారి ఆధ్వర్యంలో

## మెగా ఉచిత వైద్య శిబిరం



**నర్సంపేట, జులై 23 (నినాదం):** స్థానిక నర్సంపేట పట్టణంలోని శాంతి సేన రైతు సహకార సంఘం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని పీసీసీ సభ్యులు పెండం రామానంద్ చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అజర హాస్పిటల్ యాజమాన్యం కే.రాజేశ్వరరావు, డా. ప్రశాంత్ లింగాల, డా.వివేక్ నరసింహ, డా : నీరజా పొన్నాల,డా. మౌనిక చిలువేరు,వారి సౌజన్యంతో .. వైద్య పరీక్షలు బీపీ, షుగర్, ఈసీజి మొదలగు వైద్య సేవలు పట్టణంలోని దాదాపు 300 మంది పైగా అందించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ మోహన్ రావు, శాంతి సేన రైతు సహకార సంఘం గౌరవ అధ్యక్షులు ఎర్ర జగన్ మోహన్ రెడ్డి, చిలువేరు కుమార్ స్వామి, చిలువేరు వెంకటేశ్వర్లు, తవుటి వెంకటనారాయణ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, నామాల సత్యనారాయణ, గందె శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ ఉచిత హెల్త్ క్యాంపుకు సహకరించిన అజర హాస్పిటల్ యజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుత కాలంలో ప్రజలకి తెలియకుండా ఎన్నో ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని,ఆర్థిక స్తోమత లేని నిరుపేద కుటుంబాలకు వైద్య సేవలు అందించాలని మానవత దృక్పథంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ వైద్య సేవలో అత్యధికంగా గుండె సంబంధిత పరీక్షలు చేయించుకోవడం జరిగింది, వైద్య పరీక్షలకు వచ్చిన వారికి ఉచితగా మందుల పంపిణీ చెయ్యడం జరిగిందన్నారు. సంబంధిత డాక్టర్లకి ప్రత్యేక కృతజ్ఞతలు శాంతి సేన రైతు సహకార సంఘం వారు అందిస్తున్నామని అన్నారు. వైద్య పరీక్షలు చేయించుకున్న ప్రజలు ఆనందం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమానికి అజర హాస్పిటల్ మార్కెట్ ఎగ్జిక్యూటివ్ మేనేజర్ విక్రమ్, రాజశేఖర్, రాజ్ కుమార్, వెన్నెల, హాస్పిటల్ సిబ్బంది శ్రీలత, జ్యోతి, జానవి, మనిషా, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర మంత్రి కొండ సురేఖ

దేశాయిపేట ఎస్సీ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన





**వరంగల్ బ్యూరో (నినాదం):** పేద ప్రజల అభివృద్ధి సంక్షేమమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం జిడబ్ల్యుఎంసి పరిధిలోని 12వ డివిజన్ దేశాయిపేట ఎస్సీ కాలనీ ప్రాంతంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు, జిడబ్ల్యుఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి స్థానిక కార్పొరేటర్ కావేటి కవితలతో కలిసి ఇళ్ల నిర్మాణ పనులను మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ ప్రజలను మంత్రి అందజేశారు. అంతేకాకుండా మంత్రి కొండా సురేఖ అధికారులతో కలిసి దేశాయిపేట ఎస్సీ కాలనీలో కలియ తిరుగుతూ అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు త్వరగా ఇల్లు నిర్మించుకోవాలని, నియోజకవర్గానికి 3500 ఇల్లు మొదటి విడతలో మంజూరయ్యాయని, రెండో విడతలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నిధులను ఏమాత్రం ఆలస్యం చేయడం లేదని మంత్రి తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు అందేలా అధికారులు నిబద్ధతతో పనిచేయాలని అన్నారు. మధ్య దళారుల ప్రమేయం ఉంటే చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. ఇందిరమ్మ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమాన్ని సమాంతరంగా కొనసాగిస్తున్నదని, పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, ఆరోగ్యశ్రీ పరిస్థితిని 10 లక్షల రూపాయలకు పెంపు,కొత్త రేషన్ కార్డుల జారీ, మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం వంటి పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి పేదవాడి కల ఇందిరమ్మ ఇల్లు సొంతమయ్యేలా నిర్మిస్తున్నామన్నారు. మొదటి విడుదల రాష్ట్రవ్యాప్తంగా 22 వేల 500 కోట్ల రూపాయలతో నాలుగు లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, అర్హులు అధైర్య పడాల్సిన అవసరం లేదని మంత్రి హామీ ఇచ్చారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వల్ల దేవదాయ శాఖకు 176 కోట్ల రూపాయలు ఆదాయం లభించిందని మంత్రి తెలిపారు. గతంలో చేసిన అభివృద్ధి తప్ప గత 10 పది ఏళ్లలో అభివృద్ధి జరగలేదన్నారు. కొండ దంపతులు వరంగల్ తూర్పు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనుల వల్లే ప్రజలు ఆశీర్వదించడం వల్ల ఎమ్మెల్యే, మంత్రి అయ్యానని, తూర్పు నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తూ అన్ని డివిజన్లను పూర్తిస్థాయిలో పూర్తి చేస్తామన్నారు. అసంపూర్తిగా ఉన్న షాదిఖానను త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. మహిళలు తలచితే ఏదైనా సాధిస్తారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో 6 గ్యారంటీలు మహిళల పేరు మీదే నామకరణం చేయడం జరిగిందన్నారు. వసతి గృహాల్లో విద్యార్థుల మెస్ ఛార్జీలు పెంచడంతోపాటు 200% కాస్మెటిక్ చార్జీలను పెంచడం, పాఠశాలల ప్రారంభం రోజునే విద్యార్థులకు మెప్మా ద్వారా కుట్టించిన యూనిఫామ్ లు పాఠ్యపుస్తకాలు అందించి ఆదర్శ పాఠశాలల కమిటీలను ఏర్పాటు చేసి పాఠశాలలను బలోపేతం చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. కోటి మహిళలను కోటీశ్వరులు చేయాలని ఉద్దేశంతో మహిళలకు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, సోలార్ ప్లాంట్లు, తూర్పు లోని 5 మహిళా స్వయం సహాయక సంఘాలకు ఆర్టీసీ ద్వారా ఐదు బస్సులను అద్దెపై నిర్వహించుకొనుటకు మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. వెనుకబడిన తరగతుల వారికి కమ్యూనిటీ హాల్ లకు బదులు మ్యారేజ్ హాల్ లను నిర్మించుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి సూచించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూలి ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసుకోవాలని, పురోగతిని బట్టి లబ్ధిదారులకు ప్రతి సోమవారం జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు చెల్లింపులు జరుపుతున్నామన్నారు. మధ్యవర్తుల ప్రమేయానికి ఆస్కారం లేకుండా నాలుగు విడతల్లో ఇందిరమ్మ లబ్ధిదారులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామని వివరించారు. బేస్మెంట్ పూర్తి అయిన తర్వాత లక్ష రూపాయలు గోడల నిర్మాణం పూర్తయిన తర్వాత 1.25 లక్షలు, స్లాబ్ పూర్తయిన తర్వాత 1.75 లక్షలు, మిగిలిన పనులు పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు విడుదల చేస్తున్నామన్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇసుక ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు.

ప్రభుత్వం నిర్దేశించిన ధరలను మాత్రమే మేస్త్రీలకు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉంటే మహిళ సంఘాల ద్వారా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రుణం ఇప్పించడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలోనే 500 ఎస్ ఎఫ్ టి వరకే నిర్మించుకునేలా సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్లు పర్యవేక్షిస్తూ లబ్ధిదారులకు సహకరించాలని కలెక్టర్ కోరారు. మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరిలో మధ్య దళారుల ప్రమేయం లేకుండా చూడాలని, అలాంటి దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసిపి శుభం, కార్పొరేటర్ బసవరాజు కుమార్ బల్దియా ఉప కమిషనర్ ప్రసన్న రాణి, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, తాసిల్దార్ ఇక్బాల్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పంటలను కాపాడే బాధ్యత ప్రభుత్వానిది..

రైతులు ఆందోళన చెందవద్దు

ఆన్,ఆఫ్ పద్ధతిలో నీటి విడుదలకు

రైతులు సహకరించాలి

ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**వరంగల్ బ్యూరో (నినాదం):** దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా నియోజకవర్గంలోని ప్రతి ఎకరానికి సాగు నీరు అందిస్తామని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. ధర్మసాగర్ రిజర్వాయర్ నుండి సౌత్ మెయిన్ కెనాల్ ద్వారా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్. నాగరాజుతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంట పొలాలకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు చేసి, షెటర్లు ఓపెన్ చేసి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ ధర్మసాగర్ రిజర్వాయర్ సౌత్ కెనాల్ కింద 12డిస్టిబ్యూటరీస్ ద్వారా 1లక్షా 6వేల ఎకరాలకు సాగు అందనున్నట్లు తెలిపారు. ఈ కెనాల్ ద్వారా ధర్మసాగర్, ఐనవోలు, జఫర్ గడ్, హసన్ పర్తి మండలాలకు సాగు నీరు అందుతుందని తెలిపారు. ఈ ఏడాది తెలంగాణ వ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, ఇప్పటి వరకు సరైన వర్షపాతం నమోదు కాలేదని అన్నారు. రైతులు నార్లు వేసుకొని వర్షం కోసం ఎదురుచూస్తున్నారని, రైతులు నాట్లు వేసుకోవడానికి సాగు నీరు అందించడానికి ఈ రోజు నీటిని విడుదల చెసినట్లు తెలిపారు. రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతుల పంటలను కాపాడే బాధ్యతప్రభుత్వానిదని హామీ ఇచ్చారు. రైతులు కాలువల ద్వారా వచ్చే నీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతుల పంటలను కాపాడేందుకు ఆన్, ఆఫ్ పద్ధతిలో 10రోజుల పాటు నీటిని విడుదల చేసి మరో పది రోజులు నీటి విడుదల ఆపనున్నట్లు తెలిపారు. ఈ విధంగా పంటలకు సాగు నీరు అందిస్తామని ఇందుకు రైతులు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్

## విజయవంతం

**చింతపల్లి, జులై 23(నినాదం):** రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా సంస్థలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ,ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడినీ అరికట్టాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలోమండలంలో బుధవారం నిర్వహించిన బంద్ విజయవంతంగాముగిసింది.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ దేవరకొండ డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ శంశోద్దిన్, ఎండీ. జావీద్ , సీ.హెచ్ ప్రవీణ్ , పెనివెల్లి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



## టెక్నాలజీ సెంటర్‌ను ప్రారంభానికి సిద్ధం చేయాలి

కలెక్టర్ నీలా త్రిపాటి



**నల్లగొండ ప్రతినిధి జులై 23 (నినాదం):** హాలియాలోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏ టి సి) ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డిలు అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు హాలియ ఏ టి సి ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏ టి సి లో వివిధ మెషినరీ ఏర్పాటు చేసినందున ప్రారంభానికి. చర్యలు తీసుకోవాలని ఏటీసీ ప్రిన్సిపల్ మల్లికార్జునను ఆదేశించారు. స్వార్థమైనంత త్వరగా ఏటీసీ ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు.ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి దృష్టికి తీసుకు వెళ్లి అన్ని ఏటిసి ల ప్రారంభం సందర్భంగా హాలియ ఏటిసిని ప్రారంభించేలా చూస్తానని ఎంఎల్ఏ తెలిపారు. ఏటిసిలో ఉన్న సౌకర్యాలు, విద్యార్థుల సంఖ్య, బ్యాచులు ,తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ట్రాన్స్ఫార్మర్‌కు విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని, రోబోటిక్ ఎక్సలెన్సీ, యంత్ర సామాగ్రిని జాగ్రత్తగా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ప్రస్తుత ఐటిఐ లో జిల్లా కలెక్టర్ ,ఎమ్మెల్యేలు నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలో రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్ష నిర్వహించారు.నియోజక వర్గంలో సాంకేతిక సమస్య కారణంగా కొంతమంది లబ్ధిదారులకు రేషన్ కార్డులు మంజూరు కాలేదని, తిరిగి వారికి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని, అనంతరం రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని శాసనసభ్యులు జిల్లా కలెక్టర్ తో విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి నియోజకవర్గానికి కేటాయించిన ఇండ్లను మండలాల వారిగా ఆయా గ్రామాల్లో మంజూరైన వివరాల ఆధారంగా ఇండ్లు తక్కువ మంజూరైన గ్రామాలకు సంబంధించి మరోసారి వెరిఫికేషన్ చేయించి కేటాయించిన ఇండ్లన్నీ గ్రౌండ్ అయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. మిర్యాలగూడ సబ్ లెక్టర్ నారాయణ అమిత్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్,ఇంచార్జ్ తహసీల్దార్ రఘు, ప్రిన్సిపల్ మల్లికార్జున్ రావు తదితరులు ఉన్నారు.

## విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలి

ఎలక్ట్రికల్ డిఈ శ్రీనివాసచారి



**మిర్యాలగూడ జూలై 23 (నినాదం):** విద్యుత్ వినియోగదారుల ఫోరం వేదికను శుక్రవారం తేదీ జూలై 25 - 2025 తారీకున ఉదయం 10 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం ఒకటిన్నర వరకు విద్యుత్ వినియోగదారుల సమస్యలపై విద్యుత్ శాఖ ప్రత్యేక కోర్టు మిర్యాలగూడ డివిజన్ ఆఫీస్ ఆవరణ నందు సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తున్నామని ఎలక్ట్రికల్ డివిజనల్ డిఈ ఎం శ్రీనివాస చారి తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగర్, పెద్దవూర, హాలియా, నిడమనూర్, తిరుమలగిరి, అడవిదేవు లపల్లి, దామచర్ల, వేములపల్లి, మాడుగుల పల్లి, మిర్యాలగూడ టౌన్ వన్, మిర్యాలగూడ రూరల్, మిర్యాలగూడ టౌన్ టు మండలాలకు సంబంధించిన విద్యుత్ వినియోగదారులకు హైదరాబాద్ నుండి చైర్ పర్సన్, మెంబర్ టెక్నికల్, మెంబర్ ఫైనాన్స్, మెంబర్ కన్స్యూమర్ ఆఫీసర్. నలుగురు సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించబడును,. కావున విద్యుత్ వినియోగ దారులు తమ సమస్యల పరిష్కారం కొరకు తెల్ల కాగితంపై వ్రాసి వ్యక్తిగతంగా సమర్పించవచ్చును ఫిర్యాదు చేయుటకు ఎటువంటి నమూనా లేదు ఎటువంటి రుసుము చెల్లించనవసరము లేదు జిరాక్స్ కాపీలు కూడా అవసరం లేదు విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశంను సద్విని యోగం చేసుకోగలరని మనవి.విద్యుత్ వినియోగ దారులు ఫోరంకు ఫిర్యాదు చేయవలసిన సమస్యలు:- 1, విద్యుత్తు సరఫరాలో తరచు వచ్చు అంతరాయములు,2, విద్యుత్తు ఎక్కువ తక్కువ వచ్చు సమస్యలు 3, విద్యుత్ మీటరు సమస్యలు 4, విద్యుత్ బిల్లులలో సమస్యలు 5, కొత్త సర్వీసులు ఇచ్చుటకు నిరాకరణ లేక జాప్యం 6, యజమాన్య పేరు బదిలీ మరియు సర్వీస్ లో మార్పు 7, విద్యుత్తు సరఫరా పునరుద్ధరణ 8, ట్రాన్స్ఫార్మర్ల మార్పిడి,.. బకాయిల చెల్లింపు, విద్యుత్తు సరఫరాకు సంబంధించిన ఏ ఇతర సమస్యలు మరియు విద్యుత్ చట్టము మరియు విద్యుత్ రెగ్యులేటరీ కమిషనుదారు ఆదేశము లకు లోబడి తగు విచారణ జరిగిన పిమ్మట పరిష్కరించబడును. (విద్యుత్ చౌర్యము, విద్యుత్ ప్రమాదములు, పరిహారముల వంటి సమస్యలు ఫోరం పరిధిలోకి రావు), ఫిర్యాదు చేయవలసిన చిరునామా: కన్స్యూమర్ గ్రీవెన్సస్ రిడ్రేసల్ ఫోరం-1 టీజీ ఎస్పీడీసీఎల్,. ఇంటి నెంబర్ 8-3-167/14. టీజీఎస్పీడీసీఎల్. సిటీ స్టోర్స్ ఎదురుగా. జి.టి.ఎస్. కాలనీ ఎర్రగడ్డ, హైదరాబాద్-45.... ఫోన్ నెంబర్- 040.23431431, 23431438.. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ టౌన్ 2 రవీందర్ రెడ్డి, కమర్షియల్ సబ్ ఇంజనీర్ నవీన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆర్టీసీ బస్సుకు నిప్పు

సుమారు 20 లక్షల ఆస్తి నష్టం



**మిర్యాలగూడ జులై 23 (నినాదం):** ఆర్టీసీ బస్సుకు దుండగులు నిప్పు పెట్టిన సంఘటన ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది వివరాల్లోకి వెళ్తే మిర్యాలగూడ డిపోకు చెందిన టీ జి, 05, జెడ్ 0047 నెంబర్ గల బస్సు రోజు మాదిరిగానే గ్రామంలోని ప్రధాన బస్ స్టాప్ కూడలిలో నైట్ అవుట్ గా ఉంటుంది. డ్రైవర్ శంకరయ్య. కండక్టర్ బాలకృష్ణ ఉన్న పాఠశాలలో నిద్రిస్తున్నారు అర్ధరాత్రి సుమారు మూడు గంటల సమయంలో ఆ గ్రామానికి చెందిన నాగిరెడ్డి తన యొక్క సొంత పని మీద బయటికి వెళ్ళగా బస్సు వెనక భాగము నుండి మంటలు,పొగలు వస్తున్నాం తో అది చూసిన నాగిరెడ్డి పక్కనే నిద్రిస్తున్న డ్రైవర్ కండక్టర్లకు తెలియజేశారు. దీంతో డ్రైవర్ కండక్టర్ పోలీసులకు, ఫైర్ ఇంజన్ కు సిబ్బందికి తెలియజేశారు అప్పటికే బస్సు వెనుక భాగం టైర్లు సీట్లు దద్దమ్మయ్యాయి ఆర్టీసీ బస్సుకు సుమారుగా 20 లక్షల వరకు నష్టం జరిగినట్లు ఆర్టీసీ సిబ్బంది తెలిపారు. నల్లగొండ ఆర్ఎం జానీరెడ్డి. మిర్యాలగూడ డిపో మేనేజర్ రామ్మోహన్ రెడ్డి, ఆర్టీసీ సీఐ ఆర్టీసీ సిబ్బంది బస్సును పరిశీలించారు.గ్రామీణ సీఐ పి ఎం డి ప్రసాద్. ఎస్సైలు లక్ష్మయ్య, ఆకారపు సైదులు ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను

## తక్షణమే పరిష్కరించాలి



**చింతపల్లి, జులై 23(నినాదం):** ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరిగే మూడు దశల పోరాట కార్యక్రమాలలో మొదటి దశ కార్యక్రమంలో భాగంగా మండల తహసిల్దార్ కు బుధవారం మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా యు యస్ పి సి నల్లగొండ జిల్లా నాయకులు టి ఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి,కాశిరెడ్డి కృష్ణా రెడ్డి, మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహి ంచే దశలవారీ పోరాటంలో భాగంగా మండల తాసిల్దార్ రమాకాంత్ శర్మకు వినతిపత్రం సమర్పించడం జరిగిందని తెలిపారు. ఆగస్టు 1న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహిస్తామని, ఆగస్టు 23న హైదరాబాద్ లో రాష్ట్రస్థాయి మహాధర్నా నిర్వహిస్తామన్నారు. ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీల షెడ్యూల్‌ను తక్షణమే విడుదల చేసి, ఈనెలాఖరు లోగా ప్రక్రియను పూర్తి చేయాలని, నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు యంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యా యుల ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆయన అన్నారు. ఉపాధ్యాయుల పెన్షనర్ల, వివిధ రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని,అన్నారు. యు యస్ పి సి జిల్లా నాయకులు టి ఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కోట్ల యాదగిరి మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలకు 5571 పియస్ హెచ్‌యం పోస్టులను మంజూరు చేయాలని, పండిట్, పిఈటిల అప్ గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి అయినందున జిఒ 2,3,9,10 లను రద్దు చేసి జిఒ 11,12ల ప్రకారం పదోన్నతులు కల్పించాలని, ఉపాధ్యా యుల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని కోరారు. వివిధ జిల్లాల్లో జరిగిన పైరవీ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని, గురుకుల టైం టేబుల్ సవరించాలని, కెజిబివి, మోడల్ స్కూల్స్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యు యస్ పి సి మండల నాయకులు, టి ఎస్ యుటిఎఫ్, మండల అధ్యక్షుడు సిలివేరు నారాయణ, ప్రధాన కార్యదర్శి ముసుగు ఆనందబాబు, సీనియర్ నాయకులు దొడ్డి సుందరయ్య, ఉపాధ్యక్షులు బుడిగపాక వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## విద్య సంస్థల బంద్ విజయవంతం



**నర్సంపేట, జులై 23(నినాదం):** నర్సంపేట పట్టణంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన విద్యా సంస్థల బంద్ బుధవారం విజయవంతమైంది. ఈ సందర్భ ంగా నర్సంపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగా సమస్యలను పరిష్కరించాలని ఈ రోజు 23 న తలపెట్టిన విద్యార్థులతో రాస్తారోకో నిర్వహించి విజయవంతం చేయడం జరిగిందని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు దిడ్డి పార్థసారథి, పిడిఎస్ జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్, పిడిఎస్ జిల్లా అధ్యక్షులు నరేష్ లు తెలిపారు.గత ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలు,ప్రజా వ్యతిరేక విధానాలు తీసుకోడం కారణంగా అధికారాన్ని కోల్పోయిందన్నారు ట. కెసిఆర్‌ను గద్దె దించే పోరాటల్లో ఈ వామపక్ష విద్యార్థి సంఘాలు ప్రధాన పాత్ర పోషించా యన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదలు మేము చేయము, పేద విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు బకాయిలను పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు చెల్లిస్తామని,విద్య రంగానికి 15% నిధులు కేటాయిస్తామని,నిరుద్యోగ సమస్య తీరుస్తామని తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనా అందిస్తామని అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ 2 సంవత్సరలు కావొస్తున్న కూడ ఇప్పటి వరకు పెండింగ్ బకాయిలను విడుదల చేయలేదన్నారు.కనీసం విద్యరంగం ఎదురకొంటున్న సమస్యలపై ఒక సమీక్షా నిర్వహించకుండా ఇప్పటివరకు విద్య శాఖ మంత్రిని నియమించకుండా, ప్రభుత్వ విద్యను ధ్వంసం చేస్తూ ప్రవేట్ కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తూ విచ్చలవిడిగా ప్రవేట్ యూనివర్సిటీలకు అనుమతు లిస్తున్నాడాన్నారు. పేద,మధ్య తరగతి విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్రకు తెరలేపుతూన్నా రన్నారు. ప్రజా పాలనా అని మాటల్లో చెపుతూ, ఆచరణలో అప్రజాస్వామ్య పాలనా కొనసాగు తుందన్నారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలు గాలికి వదిలేసి ప్రశ్నించే వారిపైన అక్రమ కేసులు పెడుతున్నారన్నారు.ఒకవైపు ధనిక రాష్ట్రం అంటూనే మరో వైపు ఖజానా ఖాళీగా ఉందని నిస్సిగ్గుగా మాట్లాడుతున్న తీరు రేవంత్ రెడ్డి చేతగాని తనానికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకొని ఇచ్చిన హామీలను అమలు చేస్తూ,ఎలాంటి పెండింగ్ బకాయిలు పెట్ట కుండా, విద్య రంగంలో ఉన్నా అన్ని ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తూ,ఫీజు నియంత్రనా చట్టం తీసుకోస్తు, విద్యార్థులందరికి ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని,జాతీయ నూతన విద్య విధానాన్ని రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి పైస గణేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు పాలక పవన్ వరుణ్, బానోత్ స్టాలిన్, వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు కిరణ్, క్రాంతి, ప్రవళిక, కళ్యాణి, శ్వేత, రజిని,నాగేంద్ర, గౌతమ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి పాలనలో పావుల వడ్డీ రుణాలు

**రూ.1 కోటి 36 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు**

**రామునిపల్లి నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవం..**

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయరమణరావు**



**సుల్తానాబాద్, జూలై 23(నినాదం):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల నలో మహిళ సం ఘాలకు పావుర వడ్డీ, బీమా సౌకర్యం కల్పించార ని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు స్పష్టం చేశారు.సుల్తానాబాద్ మండలం రా మునిపల్లి, కనుకుల మంచరామి గ్రామాల్లో బుధ వారం సీసీ రోడ్లు, డ్రైనేజీలు నూతన గ్రామ పం చాయతీ భవనం అలాగే పలు అభివృద్ధి పనుల కు శంకుస్థాపనలు, ప్రారంభో త్సవాలు చేసి అ నంతరం ఆయా గ్రామాలకు సంబంధించిన ఇంది రమ్మ లబ్ధిదారులకు ప ట్టాలను ఆయన అంద జేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎ న్నికల మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారం అధికా రంలో కి వచ్చిన వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ద శలవారీగా ప్రభుత్వ సంక్షేమ పథకా లను అమలు చేస్తున్నట్టు చెప్పారు. ఇందులో భాగంగానే ఇం దిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. అర్హులైన అందరికీ ఇండ్లను మంజూరు చేస్తామని, మలిదశలోనూ అర్హులైన వారిని గుర్తించి ఇండ్లు ఇప్పిస్తా మన్నారు. సంవత్సరంన్నర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాం గ్రెస్ ప్రభుత్వా నికే దక్కుతుందన్నారు. అలాగే గ్రా మాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రై నేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్టడం జరుగు తుంద న్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నిక ల్లోను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్ర జాప్రతిని ధుల ను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే వీ లుంటుం దన్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్య ర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీ డీఓ దివ్య దర్శన్, ప్రభుత్వ అధికారులు జిల్లా గ్రం థాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినిపల ప్రకాష్ రావు, మండల పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్, పన్నాల రాములు, మీస సత్యనారాయణ, అంజయ్య, సంపత్, రామ్ రెడ్డి, సాయి, శ్రీనివాస్, రాజ లింగం,మొగిలి, యూ త్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, మహిళలులబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.


## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**

**ఆసిఫాబాద్,జూలై 23 (నినాదం న్యూస్) :** ప్రభుత్వ ఆసుప త్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిం చాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. బుధవారం కెరమెరి మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆసుపత్రి లోని వార్డులు, పరిసరాలు, రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజ లకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలో పారిశుద్ధ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, అవసరమైన మందు లను అందుబాటులో ఉంచుకో వాలని తెలిపారు. వర్షాకా లంలో అంటూ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని సూచించారు. అనంతరం మండలంలోని మోదీ గ్రామంలో గల ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి మౌలిక వసతులు, తరగతి గదిలో విద్య బోధన పరిశీలించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందిం చాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పాఠశాలలో మౌలిక వసతుల మరమ్మత్తు పనులు త్వరగా పూర్తి చేయాలని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులకు స్వయంగా పాఠాలు బోధించారు. బోధన సమయంలో ఉపాధ్యాయులు చెప్పే విషయాలను విద్యార్థులు ఏకాగ్రతతో వినాలని, ఆసక్తిగా చదవాలని తెలిపారు. ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేసిఆర్ కృషి వల్లే ఆసుపత్రి

**మంచిర్యాల ప్రతినిధి, జులై 23(నినాదం):** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి వల్లే లక్షెట్టిపేటలో 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రం అందుబాటులోకి వచ్చిందని మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు పేర్కొన్నారు. బుధవారం ఆసుపత్రిని సందర్శించి రోగులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల నియోజ కవర్గంలోని లక్షెట్టిపేట మున్సిపాలిటీలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆనాటి ,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే మంజూరు చేసి నిర్మాణం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఇటీవలే నిర్మాణ పనులు పూర్తిచే సుకుని ప్రారంభోత్సవం చేయడం జరిగిం దన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో శంకుసా ్థపన చేసిన శిలాఫలకాన్ని ప్రారంభోత్సవం చేసిన నాడు శంకుస్థాపన శిలాఫలకాన్ని ఏర్పాటు చేయకపోవడం పై మండిపడ్డారు. వెంటనే శంకుస్థాపన శిలాఫలకం ఏర్పాటు చేయాలని ఉన్నత అధికారులను డిమాండ్ చేశారు. రాబోయే బిఆర్ఎస్ ప్రభు త్వం లో బ్రహ్మాండంగా శిలాఫలకాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట మాజీ మున్సిపల్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య గారు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## గుట్ట కాయ స్వాహా

**అభివృద్ధి పేరిట ఎమ్మెల్యే అక్రమ దందా**



**మంచిర్యాల ప్రతినిధి, జులై 23(నినాదం):** అభివృద్ధి పేరిట మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు గుట్టలు మాయం చేస్తున్నాడని మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ఆరోపించారు. బుధవారం దండేపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మంచిర్యాల నియోజకవర్గం దండేపల్లి మండలం, రెబ్బెనపల్లి మరియు నెల్కి వెంకటాపూర్ గ్రామంలో కొండలను అధికార పార్టీ నాయకులు మాయం చేస్తున్నారని పేర్కొన్నారు. ఎలాంటి అనుమతి లేకుండా కోట్ల విలువచేసే మట్టిని అక్రమంగా తవ్వుతూ సొంత జేబులకు నింపుకుంటున్నారని తెలిపారు. ఎక్కడైనా మట్టి తీయాలంటే దాని టెండర్ పిలిస్తే,అది ఆక్షన్ ద్వారా అమలు అయితే కోట్ల రూపాయలు ప్రభుత్వానికి వచ్చే అవకాశం ఉందన్నారు. అలా కాకుండా కేవలం ఎమ్మెల్యే మరియు కాంగ్రెస్ నాయకుల జేబులు నింపడానికి అక్రమంగా మట్టి తీసి అమ్ముకుంటున్నారనీ తెలిపారు. పగలు రాత్రి తేడా లేకుండా టిప్పర్లు తిరుగుతూనే ఉన్నాయని ఒక్కొక్క టిప్పర్ సుమారుగా 5000 రూపాయల తో వేలాది టిప్పర్ల మట్టి అమ్ముకుంటున్నారని పేర్కొన్నారు. అధికారులు, మైనింగ్ డిపార్ట్మెంట్, రెవెన్యూ డిపార్ట్మెంట్ మరియు పోలీస్ డిపార్ట్మెంట్ ఎవ్వరు కూడా పట్టించుకోవడం లేదన్నారు. భవిష్యత్తులో మళ్లీ కెసిఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ అక్రమానికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు చూసి చూడనట్టు వదిలిపెట్టిన అధికారులను ఖచ్చితంగా సస్పెండ్ చేయిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## గడి మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి వివేక్





**చెన్నూరు జూలై 23 (నినాదం) :** చెన్నూర్ పట్టణ కేంద్రంలోని గడి మైసమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన బోనాల ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్మిక, ఉపాధి, పరిశ్రమలు భూగర్భ గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సంద ర్భంగా మంత్రి వివేక్ రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిం చారు ప్రజల ఆశీర్వాదం, దేవీ అనుగ్రహంతో రాష్ట్ర అభివృద్ధి మార్గంలో ముందుకు సాగుతుం దని తెలిపారు ఆలయ కమిటీ సభ్యులు మంత్రి వివేక్ వెంకటస్వామి కి శాలువాతో సత్కరించి ఘనంగా అభినందించారు ఈ కార్యక్రమంలో చెన్నూర్ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు గడి మైసమ్మ ఆలయ నిర్వాహకులు మరియు స్థానిక ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం మరో మైలు రాయి

**మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**



**మంథని జూలై 23 (నినాదం) :** ప్రజా పాలనలో గత 18నెలల్లో 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటి ఉచిత బస్సు ప్రయాణ పథకం విజయవంతంగా కొనసాగుతుందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మహాలక్ష్మి పథకం 200 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు జరిగి మరో మైలురాయిని నెలకొల్పుకున్న సందర్భంగా మంథని బస్ స్టేషన్ లో మహిళలతో కలిసి బుధవారం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా మహిళలు రాష్ట్రంలో ఏ ప్రదేశానికైనా ఉచితంగా వెళ్లే అవకాశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందన్నారు. ఎన్నికలకు ముందు మేనిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మేనిఫెస్టోలో పెట్టిన మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం చేసుకునే అవకాశం కల్పించారని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రోడ్డు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లకు ఈ సందర్భంగా మహి ళల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను ఇందిరా క్రాంతి పథకం ద్వారా కోటీశ్వరులను చేసేందుకు గాను కాంటిన్లు, కుటీర పరిశ్రమలు, ఆర్టీసీలో అద్దె బస్సులు నడుపుకునేందుకు ప్రభుత్వం వీలు కల్పించిందని అన్నారు. అంతే కాకుండా మహి ళల కు సోలార్ విద్యుత్ ప్లాంట్లు మంజూరు ఇస్తుందని అన్నారు. ఈ సందర్భంగా పలువురు మహి ళలకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి చిరు కానుకలు అందజేశారు. టీజీఈఆర్సి సలహా దారు కాచే శశిభూషన్, ఆర్టిఏ మెంబర్ మంథని సురేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుడు దుల వెంకన్న, యూత్ మండల అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, యూత్ పట్టణ అధ్యక్షుడు రాజు, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా మీడియా ఇంచార్జ్ అరెల్లి కిరణ్, కాసిపేట బాపు, డిపో మేనేజర్ శ్రవణ్ కుమార్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు లావణ్య,నాయకులు నితీష్, శైలేందర్, పెద్ద సంఖ్యలో మహిళలు, పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 49 అమలు అయితే.. నా ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తా

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విట్టల్**





**నినాదం, కాగజ్ నగర్ :** టైగర్ కన్జర్వేషన్ కారిడార్ ప్రతిపాదనలకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే బీజం పడింది దానికి తగిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయన్నారు ఎమ్మెల్సీ దండే విట్టల్ బిజెపి బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఆదివాసీల హక్కులను కాలరాయడానికి నాడు నేషనల్ టైగర్ జోన్ ప్రతిపాదనలు చేశారు 2018లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపడం 2022లో నేషనల్ టైగర్ ఏజెన్సీ తప్పని పరిస్థితుల్లో దీని నేషనల్ కన్జర్వేటివ్ టైగర్ జోన్ గా చేయాలని కేంద్రం నిర్ణయం తీసుకోవడం జరిగింది ఈ జీవో కేంద్ర ప్రభుత్వ ఫారెస్టు నుండి ఆదేశాలు రావడం జరిగింది అన్నారు ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం జీవో 49 అమలు చేస్తే నా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆదివాసి ప్రజల కోసం నేను నా ఎమ్మెల్సీ పదవిని సైతం త్యాగం చేసి రాజీనామా చేస్తానని బహిరంగ సవాల్ చేశారు ఆదివాసి ప్రజల ఆకాంక్షల మేరకే జిల్లాలోని 49 జీవోని రద్దు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కలిసి జిల్లా ఇన్చార్జి మంత్రులు జిల్లాకు సంబంధించిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డిసిసి అధ్యక్షులు విన్నవించడంతో ప్రజా ప్రభుత్వమే ప్రజల కోసం ఆలోచించే ప్రభుత్వమే మాది పెద్ద మనసుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జీవో నెంబర్ 49 నిలిపివేశారని అన్నారు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కేంద్రం నుంచి అమలయ్యే గెజిట్ రాకుండా ఇక్కడున్న ఎంపీలు గాని ఎమ్మెల్యేలు గానీ ఎందుకు కేంద్ర ప్రభు త్వంపై ఒత్తిడి తీసుకురావడం లేదు . ఇప్పటివరకు కేంద్ర అటవీ శాఖ అధికారుల నుండి పెండింగ్ లో ఉన్న నాలుగు లైన్లో రోడ్ల పనులు గాని హైవే బ్రిడ్జిలకు గాని ఎన్ని పర్మిషన్లు తీసుకొచ్చారు ఇక్కడ ఉన్న స్థానిక బిజెపి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ సమాధానం చెప్పాలన్నారు. మాజీ ఎంపీ సోయం బాబూరావు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలోనే ఆదివాసులకు అన్యాయం జరుగుతుందని స్వరాష్ట్రం కోసం కోట్లాది స్వరాష్ట్ర సాధనకు ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరిగిందని మా ఎదుగుదల కుట్ర చేయడం జరిగింది స్థానిక ఎమ్మెల్యేకు అవగాహన లేకుండా మాట్లాడుతూ నెల రోజుల్లో జీవో రద్దు అవ్వకుంటే నేను నెల రోజులు చేస్తానడం హాస్యాస్పదం నిరాహార దీక్ష చేసేది ఉంటే కేంద్రంలో ఉన్న మోడీ వద్ద మీ పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డా వద్ద చేయాలని హితావు పలికారు అమాయకమైన ఆదివాసులను మోసం చేయాలని దిక్కుమాలిన ఆలోచనలకు మాటలు మాట్లాడుతూ నీ మాటలు నమ్మి నీతో ఎవరైనా నిరాహార దీక్ష చేస్తే నువ్వు వాళ్ళని జైల్లో పెట్టడమే నీ వంతుగా పనిచేస్తున్నావని హితవు పలికారు మీకు అంత ఆదివా సీలపై ప్రేమ ఉంటే ఉంటే కేంద్ర ప్రభుత్వం గెజిట్ కాకుండా ఆపాలన్నారు. డిసిసి అధ్యక్షుడు విశ్వప్రసాద్ మాట్లాడుతూ జీవో నెంబర్ 49 నిలుపుదల చేయడంలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ప్రజా ప్రతినిధులు తీవ్ర కృషి చేయడం జరిగిందన్నారు జీవో రావడానికి కారణం ఆనాటి నాయకులు అని మా వద్ద 2016 నుండి 2023 వరకు జరిగిన వివరాలన్నీ ఆధారాలతో సహా ఉన్నాయన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గజ్జి రామయ్య మున్సిపల్ మాజీ చైర్మన్ దస్తగిరి యూత్ కాంగ్రెస్ నాయకుడు యూసఫ్ ఖాన్ సిందం శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్ షబ్బీర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలి



**మంథని జూలై 23 (నినాదం) :** ప్రతి గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్ బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్న పేదోడి సొంతింటి కల నెరవేరలేదని, ఎన్నికల హామీల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ప్రతి గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని ఆయన తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఆవాస్ యోజన కింద సగం నిధులు ఇస్తున్న ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం మభ్యపెడుతుందని ఆయన వివరించారు. పేద ప్రజల పైన కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే స్థానిక ఎన్నికలకు ముందే వెంటనే మంథని మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల లిస్టులు వెంటనే విడుదల చేసి పనులు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు.

## కోటపల్లిలో న్యాయ విజ్ఞాన సదస్సు



**చెన్నూర్ జూలై 22 (నినాదం ) :** కోట పల్లి మండల కేంద్రంలో మంగళవారం ఉదయం పోలీస్ కోటపల్లి చెన్నూ రు కోర్టు మేజి స్ట్రేట్ రవి ఆధ్వర్యంలో కోటపల్లి గ్రామంలో విద్యార్థుల కున్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమం నిర్వహించిన కోటపల్లి పోలీసులు ఈ సందర్భంగా చెన్నూర్ మేజిస్ట్రేట్ రవి ముఖ్య అతిథి గా పాల్గొన్నారు ఈ సదస్సు లో చెన్నూర్ రూరల్ సీఐ బన్సిలాల్ కోటపల్లి ఎస్ఐ రాజేం దర్ పోలీస్ సిబ్బంది న్యాయవాదులు పాల్గొన్నారు.

## పైన పటారం.. లోన లొటారం

**ఉరుస్తున్న సింగరేణి క్వార్టర్లు**






**మంచిర్యాల ప్రతినిధి, జులై 23(నినాదం):** శ్రీరాంపూర్ ఏరియాలోని సింగరేణి క్వార్టర్లు చిన్నపాటి వర్షానికి ఉరుస్తుం డటంలో కార్మికులు, కుటుబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. గతంలో కార్మికుల సంక్షే మం దృష్టి సారించిన సింగరేణి యాజమాన్యం ప్రస్తుతం శ్రద్ధ చూపడం లేదన్న విమర్శలు వెల్లువె త్తుతు న్నాయి. యాజమా న్యం బొగ్గు ఉత్పత్తికి అధిక ప్రాధాన్యం ఇస్తు కాలనీల్లో సమ స్యలు అంతగా పటిం చుకోవడం లేదని కార్మిక కుటుంబాలు వాపోతున్నారు. క్వార్టర్లు శిథిలమవుతున్నా యాజమాన్యం పట్టించుకోవడం లేదు. దీంతో గదుల్లో చిన్నపాటి వానొచ్చినా నీరు కారుతోంది. వాన నీటిని పట్టేందుకు బకెట్లు, డబ్బాలు ఏర్పాటు చేస్తున్నారు. అధికారులు ఎప్పటి కప్పుడు పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయకపోవడంతో నివాసముండటానికి వీలు లేకుండా మారాయి. కుదుస్తున్న వర్షాలకు ఎక్కువ శాతం క్వార్టర్లలో నీరు కారడంతో కార్మిక కుటుంబాలు వాపోతున్నారు. నీళ్ళు రావడంతో వస్తు వులు తడిస్తున్నాయని కార్మిక కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉరుస్తున్న గదుల వల్ల భయంభయంగా ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికైన సింగరేణి సీఎండీ బలరాం ప్రత్యేక శ్రద్ధ చూపి పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేపట్టాల్సి అవసరం ఉంది.

## బీజేపీలోకి చేరిన వివిధ పార్టీల నాయకులు


**బీసీ రిజర్వేషన్ల పేరుతో కపట నాటకం**

**బీజేపీ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి**



**పెద్దపల్లి, జులై23(నినాదం) :** బిసి రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ కాలయాపన చేస్తున్న కపట నాటకాలను ప్రజలు గమనిస్తు న్నారని బిజెపి పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి ఆరోపించారు.బుధవారం పెద్దకల్వల గ్రామానికి చెందిన కాంగ్రెస్,బిఆర్ఎస్ నాయకులు పయ్యావుల శ్రీనివాస్, మానుక శ్రీనివాసుతో పాటు పలువురు నాయకులు ఆ పార్టీలకు రాజీనామా చేసి బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. వారిని పార్టీ కండువాకప్పి గుజ్జుల వారిని సాధారణంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తెలంగాణా కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత నెలకొందని,ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ఆపసోపాలు పడుతోందని విమర్శించారు.మంత్రులు,ఎమ్మెల్యేలు కేవలం ప్రకటనలకే పరిమితమయ్యారని,గ్రామాల్లో తిరగలేని పరిస్థితి దాపురించిందని ఎద్దేవా చేశారు.ప్రజావ్యతిరేకతను మూటగట్టుకున్న కాంగ్రెస్ పార్టీకి ఇక నూకలు చెల్లినట్లేనని,కాంగ్రెస్ నాయకులు ఇక రోజులు లెక్కబెట్టుకోవాల్సిందేనని గుజ్జుల స్పష్టం చేశారు.రాబోయే స్థానిక, మునిసిపల్ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించబోతోందని, బిజెపి అభ్యర్థులను గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన పెగడ మల్లేష్,భూషనవేన శ్రీనివాస్,నాంసాని రాజ్ కుమార్, బొల్లం అంజ య్య,నెత్తెట్ల రాజు,బత్తుల రాజకుమార్,అరికె అరవింద్, తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పర్స సమ్మయ్య,పల్లె సదానందం, పర్శ శంకర్,ఒడ్నాల లక్ష్మయ్య,నాంసాని తిరుపతి, పయ్యావుల సమ్మయ్య, నాంసాని రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఏసీపీ గజ్జి కృష్ణయాదవ్‌ను పరామర్శించిన కాంగ్రెస్ నేతలు



**పెద్దపల్లి,జూలై23(నినాదం) :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణయాదవ్ తండ్రి ఐలయ్య యాదవ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో పెద్దపల్లి ఏ.సీ.పీ గజ్జి కృష్ణయాదవ్ ను పెద్దపల్లి కాంగ్రెస్ నాయకులు బుదవారం అయన స్వ గ్రామం జైనూర్ కు వెళ్లి పరామర్శించారు.పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా ఏసిపి తండ్రి ఐలయ్య మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఏసిపిని పరామర్శించిన వారిలో సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్,నాయకులు కీర్తి రాజయ్య, ఖలీమ్,మార కిషోర్, తాడూరి శ్రీమన్,గుండేటి ఐలయ్య యాదవ్,సజ్జు తదితరులున్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు హర్షద్ హుస్సేన్



**కాగజ్ నగర్ జులై 23(నినాదం):** కొము రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గానికి చెందిన టీ పి సి సి మెంబర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు అర్షద్ హుస్సేన్ హైదరాబాదులో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు కౌటాల మాజీ ఎంపీపీ బసర్కార్ విశ్వనాథ్ నియోజకవర్గ నాయకులకు సాధారణంగా ఆహ్వానించి కండువాకప్పి పార్టీలకు ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ లేండు గురె శ్యామ్ రావు నక్క మనోహర్ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## వీధి కుక్కల బెడద మున్సిపల్ ప్రత్యేక చర్యలు



**చెన్నూర్ జూలై 23 (నినాదం) :** చెన్నూర్ పట్టణంలో వీధి కుక్కల బెడద నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టిన మున్సిపల్ కమిష నర్ సుమారు 5 వీధి కుక్కలను పట్టుకున్న మున్సిపల్ సిబ్బంది పట్టుకున్న వీధి కుక్కలను జిల్లా కేంద్రం లోని ఎనిమల్ కేర్ సెంటర్ కు తరలించి కుక్కలకు కు.ని ఆపరేషన్లు, యాంటి రేబిస్ వ్యాక్సిన్లు అనంతరం మళ్లీ తీసుకువెళ్లిన చోటుకు వీధి కుక్కలు తరలించడం జరుగుతుందని పేర్కొన్న మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ పట్టణంలో ఎక్కడైనా వీధి కుక్కల బెడద ఉంటే పూరపాలక సంఘంలో ఫర్యాదు చేయాలని అన్నారు.

# బారీ వర్షాలు...వరదలపై...
# అప్రమత్తంగా ఉండాలే



**లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలే**

**రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ములుగు ప్రతినిధి, (నినాదం):**
రాష్ట్ర వ్యాప్తంగా బారీ వర్షాలు కురుస్తున్న క్రమంలో వాగులు, వంకలు ఉప్పొంగి వరదలు వచ్చే అవకాశం ఉందని ఈ క్రమంలో అధికార యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క. అన్నారు. గురువారం ములుగు జిల్లా పసర, తాడ్వాయి మధ్యలో ఉన్న జలగలంచ గుండ్ల వాగు వరద ఉధృతిని ఆమె పరిశీలించారు. ములుగు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జిల్లా అధికార యంత్రాంగం భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయాలని, జిల్లా ప్రజలకు అందుబాటులో ములుగు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలకు ఏమైనా సందేహాలుంటే కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్ 180042 57109కు కాల్ చేయాలన్నారు. రైతులు ముఖ్యంగా విద్యుత్తు షాక్ ప్రమాదాల గురి కాకుండా జాగ్రత్తగా ఉండాలని వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయని, జాలరులు చేపల వేటకు వెళ్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదే విధంగా గ్రామాలలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లను అధికారులు గుర్తించి వారిని సురక్షిత ప్రాంతానికి తరలించే విధంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ, కింది స్థాయి అధికారులతో మానేటరింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమములో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణితో పాటు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్



**వెంకటాపురం(నూగూరు)జులై 23,నినాదం:**
జిల్లా, మండల స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉంటూ సమన్వయంతో పనిచేసి ఏటువంటి నష్టం వాటిల్లకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు.బుదవారం ములుగు జిల్లా వెంకటాపురం మండల యాకన్న గూడెం రాళ్ళ వాగు ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సరిహద్దు మరమ్మతులకు గురైన వంతెనను కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎగువ కురిసిన అధిక వర్షాలతో రాళ్ల వాగు సమీపంలో తాత్కాలికంగా నిర్మించిన రహదారి వరద నీటి ప్రవాహంతో కొట్టుకుపోయిందని, ప్రజా రవాణా వ్యవస్థ స్తంభించిందని తెలిపారు. వచ్చే మూడు రోజులలో అధిక వర్షాలు పడే అవకాశం ఉందని ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వాగులు, వంకలు, చెరువులు,గోదావరి ఉగ్ర రూపం దాల్చి ప్రవహించే అవకాశం ఉందని వరద నీరు చేరి రోడ్లు పై వచ్చినప్పుడు ప్రజలు, వాహనాదారులు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరం అయితే తప్ప బయట కు రావద్దని, గోదావరి ముంపు ప్రాంతాలలో ఉన్న ప్రజల సౌకర్యార్థం పునరవస కేంద్రం ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారుల ను ఆదేశించారు. వర్షాల ప్రభావంతో పురాతన కాలం నాటి శిథిలావస్థకు చేరీన ఇళ్లల్లో ఉంటున్న వారిని పునరావస కేంద్రాలకు తరలించాలనీ అవసరమైన బోటు రెస్క్యూ టీమ్ సిద్ధం గా ఏటూరు నాగారం అందుబాటులో ఉన్నదని, గర్భిణి స్త్రీలు స్థానిక ఆసుపత్రి తరలించాలనీ వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ , దోమల మందు పిచికారి చేయాలనీ గ్రామపంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉందని, జిల్లా మండల స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి ఏటువంటి నష్టం వాటిల్లకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సంజీవ రావు,ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్,ఎసై కొప్పుల తిరుపతిరావు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకంతో
# మహిళా సాధికారత

**ఆర్టీసీలో ఉచిత ప్రయాణం.. మహిళలకు అసలైన గౌరవం**

**రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ**

**ఆర్టీసీ మహాలక్ష్మి సంబరాల్లో పాల్గొన్న మంత్రి**



**వరంగల్ బ్యూరో (నినాదం):**
మహాలక్ష్మి పథకంతో మహిళలకు సాధికారత చేకూరుతున్నదని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సుల్లో మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళలు 200 కోట్ల ఉచిత ప్రయాణం చేసి 6680 కోట్ల రూపాయల ప్రయాణ చార్జీలను ఆదా చేసుకున్న సందర్భంగా బుధవారం వరంగల్ ఆర్టీసీ బస్ స్టేషన్ లో నిర్వహించిన సంబరాల్లో మంత్రి కొండ సురేఖ ముఖ్యఅతిథిగా హాజరై, నగరమేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, సిడబ్ల్యుఎంసీ కమిషనర్ చాహత్ భాజ్పాయిలతో కలిసి కేక్ కట్ చేశారు. మహాలక్ష్మి తో మహిళా సాధికారతపై విద్యార్థులకు, మహిళలకు నిర్వహించిన వ్యాసరచన, రంగోలి పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా బస్ స్టేషన్ లో మహిళా స్వయం సహాయక సంఘాలచే ఏర్పాటుచేసిన వివిధ రకాల ఉత్పత్తుల స్టాల్స్ ను మంత్రి, మేయర్, కలెక్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంతో ప్రతి మహిళ ముఖంలో చిరునవ్వు కనబడుతోందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడం వల్ల మహిళలకు అసలైన గౌరవం దక్కుతున్నదన్నారు. మహాలక్ష్మి పథకాన్ని ఆదర్శంగా తీసుకొని ఇతర రాష్ట్రాలు కూడా అమలు చేస్తున్నాయని మంత్రి తెలిపారు. ఈ పథకం ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇప్పటివరకు 15.43 కోట్ల మంది మహిళా ప్రయాణికులు ఉచితంగా ప్రయాణించడం ద్వారా 690 కోట్ల రూపాయలు ఆదా చేసుకోగా, వరంగల్ జిల్లాలో 4.54 కోట్ల మహిళలు ఉచితంగా ప్రయాణం చేసి సుమారు190 కోట్ల రూపాయలు ఆదా చేసుకున్నారని మంత్రి తెలిపారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. ఈ సందర్భంగా సెర్ప్ ఆధ్వర్యంలో ఆర్టీసీ లో అద్దెపై నిర్వహించుటకు మహిళా సంఘాలకు బస్సు తాళాలు మంత్రి అందజేశారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఐదు మహిళా సంఘాలకు ఐదు ఆర్టీసీ బస్సులను అద్దెపై నిర్వహించుటకు త్వరలో అందజేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్లలో మహిళా సంఘాల ద్వారా తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించుటకు స్టాల్స్ కేటాయించాలని అధికారులను సూచించారు.ఉచిత బస్సు ప్రయాణం వల్ల దేవదాయ శాఖకు అదనంగా 176 కోట్ల రూపాయల ఆదాయం సమకూరిందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళల స్వావలంబనే ధ్యేయంగా ముందుకెళ్తున్నట్లు తెలిపారు. జిడబ్ల్యుఎంసి ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గంలో నైపుణ్య కేంద్రాలను ఏర్పాటుచేసి మహిళలకు శిక్షణ ఇప్పించి కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్లో ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక పురోభివృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, స్థానిక కార్పొరేటర్ అనిల్, డి ఆర్ డి ఓ కౌసల్యా దేవి, ఆర్టీసీ డిప్యూటీ ఆర్ ఎం భాను కిరణ్, డిపో మేనేజర్, ధరమ్ సింగ్, తహసిల్దార్ ఇక్బాల్ మెప్మా డి ఎం సి రేణుక, టీఎంసీ రమేష్, సంబంధిత శాఖల అధికారులు, మహిళలు ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాలను సందర్శించిన మున్సిపల్ కమిషనర్

**ప్రజలకు అందుబాటులో మున్సిపల్ సిబ్బంది ఉంటారు**

**జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్**



**జమ్మికుంట, జూలై 23 (నినాదం)** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి, పిట్టలవాడ, క్రిష్ణ కాలనీ, అంబేద్కర్ కాలనీ, హౌసింగ్ బోర్డు కాలనీ లోతట్టు ప్రాంతాలను బుధవారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ సిడిఎంఏ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మే, జూన్ నెలలో డ్రైన్ లోని షిల్ట్ ను ముందుగానే తొలగించడం జరిగిందన్నారు. రానున్న మూడు రోజులు వర్షాలు అధికంగా ఉన్నందున మున్సిపల్ పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మున్సిపల్ సిబ్బందిని మూడు టీంలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అత్యవసరమైన సమయంలో మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువస్తే సత్వర చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ వికాస్, శానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్, ఈ ఈ శ్రీ కాంత్, మున్సిపల్ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

NINADAM CINEMA

## హరిహర వీరమల్లు కథపై
# అప్పుడే అంచనాలు



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ వెండితెర ఆగమనానికి మరెంతో టైమ్ లేదు. హరిహర వీరమల్లు ప్రీమియర్స్ తో రిలీజ్ కాబోతోంది. అందుకు సంబంధించి బుకింగ్స్ ఓపెన్ చేయగా హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. అయితే అసలు ఈ సినిమా ఇండస్ట్రీ ఇన్ సైడ్ టాక్ ఏంటి ఎలా ఉందని ఈలోగానే కొందరు ఆరాలు స్టార్ట్ చేసారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం హరిహర వీరమల్లు టాక్ ఎలా ఉందంటే.. క్రిష్ జాగర్లమూడి రాసిన ఈ సినిమా కథ చాలా బాగుందట. కోహినూర్ డైమండ్ చుట్టూ తిరిగే ఈ కథను క్రిష్ అలాగే ఏ ఎం జ్యోతికృష్ణ అద్భుతంగా తెరకెక్కించారట. పవర్ స్టార్ ఎంట్రీ సీన్ చాలా బాగుంటుందని ఫ్యాన్స్ కు ట్రీట్ ఇస్తుందని టాక్. అయితే సినిమాలో ఎక్కువ క్యారెక్టర్స్ ఉండడం వలన పాత్రల పరిచయానికి కాస్త ఎక్కువ టైమ్ తీసుకున్నారని అక్కడ కాస్త స్లో అవుతుందని, యాక్షన్ ఎపిసోడ్స్ సూపర్ గా ఉంటయట. ఇక ఇంటర్వెల్ ఎపిసోడ్ భారీగా ఉంటుందని తెలుస్తోంది. ప్రతి బ్లాక్ ఫ్యాన్స్ కు గూస్ బమ్స్ ఇస్తుందట. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఈజ్ తో చాలా బాగా చేసాడని, ఎలివేషన్స్ కూడా ఎక్కువగా ఉన్నాయి. లాంగ్ గ్యాప్ తర్వాత వస్తున్న ఫ్యాన్స్ కు పవర్ స్టార్ ప్యూర్ ఫ్యాన్స్ స్టఫ్ ఇవ్వబోతున్నాడని సమాచారం అందుతోంది. మరి హరహర ఎలా ఉండబోతున్నాడు అనేది మరికొన్ని గంటల్లో పూర్తి క్లారిటీ వస్తుంది.

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన పిరియాడికల్ యాక్షన్ చిత్రం హరిహర వీరమల్లు మరికొన్ని గంటల్లో థియేటర్స్ లో అడుగుపెడుతోంది. ఈ సినిమా అడ్వాన్స్ సేల్స్‌లో దూసుకెళ్తోంది.. నైజాం ఏరియాలో నేటి నుండి అన్ని షోస్ కు అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ చేయగా హౌస్ ఫుల్స్ తో దూసుకెళ్తోంది. ఇక ఈ సినిమాను రెండు తెలుగు రాష్ట్రాల్లో రాత్రి 9.30 గంటలకు ప్రీమియర్స్ వేయబోతున్నారు. ఏపీలో ఇప్పటికి బుకింగ్స్ ఓపెన్ చేయగా సోల్డ్ అవుట్ అయ్యాయి. కానీ నైజాం లో పంపిణీదారులకు, ఎగ్జిబిటర్స్ కు మధ్య చిన్న తకరారు నడుస్తోంది. దాంతో ప్రీమియర్స్ బుకింగ్స్ ఓపెన్ చేయలేదు. అయితే ఇప్పుడు ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పడిరది. హైదరాబాద్ లోని సింగిల్ స్క్రీన్స్‌కు సంబందించి బుకింగ్స్ ఓపెన్ చేసారు. కానీ ఇలా ఓపెన్ చేయడం అలా నిమిషాలలోనే టికెట్స్ బుక్ అవడం జరిగాయి. ఒక రకంగా చెప్పాలంటే పవర్ స్టార్ సినిమా అందరి కంటే ముందే చూసేయాలని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. టికెట్స్ హాట్ కేకుల్లా బుక్ అవుతున్నాయి. ఇప్పటివరకు కేవలం అడ్వాన్స్ బుకింగ్స్ లోనే వరల్డ్ వైడ్ గా రూ. 29.5 కోట్లు– రాబట్టింది. ఇందులో కేవలం పాన్ ఇండియా వారీగా 4,388 షోస్ కు గాను రూ. 18.11 కోట్లతో 40.04శాతం ఆక్యుపెన్సీ రాబట్టింది.






## 20 ఏళ్ల కెరీర్‌లో ఎంతో నేర్చుకున్నా: రెజీనా

సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీక్రి వచ్చి గుర్తింపు తెచ్చుకున్నారు నటి రెజీనా. ఆమె పరిశ్రమకు వచ్చి 20 ఏళ్లు అయిన సందర్భంగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ గురించి మాట్లాడారు. 20 ఏళ్ల కెరీర్‌ను మైలురాయిగా ఎందుకు చూస్తారో అర్థమైందన్నారు. కానీ, తాను కొన్ని విషయాల్లో అగ్రస్థానంలో లేనన్నారు. కొన్నేళ్లుగా వరుసగా తెరపై కనిపించనప్పటికీ 20 ఏళ్లంటే చాలా పెద్ద విషయమని చెప్పారు. గతంలో ఓమారు సంవత్సరంలో నాకు పని చేయాలనిపించలేదు. యాక్టింగ్ మానేయాలనుకున్నాను. అంగీకరించిన ప్రాజెక్ట్‌లు పూర్తి చేశాను. 2018 నుంచి అవకాశాలు వరుస పెట్టాయి. ఒకేతరహా పాత్రల్లో నటించకూడదని నిర్ణయించుకున్నాను. టాలీవుడ్‌లోకి వెళ్లిన తొలినాళ్లలో ఉదయం 6 గంటలకే నాకు డైలాగులు తెచ్చి ఇచ్చేవారు. అప్పుడు నాకు తెలుగు రాదు. దీంతో ఎంతో కష్టపడాల్సి వచ్చింది. అన్ని డైలాగులు కంఠస్థం చేశాను. భావోద్వేగాలను అర్థం చేసుకున్నాను. లైన్ టూ లైన్ నేర్చుకోవడం ప్రాక్టీస్ చేశా. ఇప్పుడు తెలుగు బాగా మాట్లాడగలను. నాకు సినీ నేపథ్యం లేదు. ఇండస్ట్రీకి రావాలనుకున్నప్పుడు నటించి, ఇంటికి వచ్చేయడమే అని భావించాను. కానీ, కాలం గడిచేకొద్దీ పీఆర్‌లు, సోషల్ మీడియా ప్రాధాన్యం గురించి అర్థమైంది. నేను వీటికి చాలా రోజులు దూరంగా ఉన్నాను. నా నటనను చూసి అవకాశం ఇవ్వాలి కానీ, పబ్లిసిటీ చూసి కాదని అనుకున్నాను. కానీ, ఇప్పుడు సోషల్ మీడియా ద్వారానే నా పనిని ప్రేక్షకుల్లోకి తీసుకెళ్తున్నాను‘ అని చెప్పారు.

### ఛత్రపతి ప్రాజెక్టును రద్దు చేసుకున్నాం: అమిత్ రాయ్

మరాఠా చక్రవర్తి ఛత్రపతి శివాజీ మహారాజ్ బయోపిక్‌లో బాలీవుడ్ నటుడు షాహిద్ కపూర్ నటించబోతున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌కు అమిత్ రాయ్ దర్శకత్వం వహించబోతున్నట్లు బాలీవుడ్ మీడియాలో పలు కథనాలు వెల్లడయ్యాయి. ఈ ప్రాజెక్ట్ నిలిచిపోవడానికి గల ఖచ్చితమైన కారణాలను ఆయన వెల్లడిరచనప్పటికీ, బాలీవుడ్ పరిశ్రమపై తన అసంతృప్తిని వ్యక్తం చేశారు.

## రతన్ టాటా కూడా పెళ్లి చేసుకోలేదు: నిత్యామీనన్



బాష తో సంబంధం లేకుండా ప్రేక్షకుల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నటి నిత్యా మేనన్,. ఇప్పుడు 'సార్ మేడమ్' చిత్రంతో మళ్లీ అభిమానుల ముందుకు రాబోతున్నారు. ఈ సినిమా జూలై 25న విడుదల కాబోతున్న సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నిత్య, ప్రేమ, సంబంధాల గురించి తన వ్యక్తిగత అభిప్రాయాన్ని పంచుకున్నారు. నిత్య మాట్లాడుతూ.. 'ఒకప్పటి నా ఆలోచనలతో పోలిస్తే, ఇప్పుడు ప్రేమకు నా జీవితంలో అంత ప్రాధాన్యం లేదు. ప్రేమకు, సోల్‌మేట్‌కు మనం అవసరమని, లేకపోతే జీవితం అసంపూర్ణమని అనుకునే రోజులు నాకు కూడా వచ్చాయి. అలాంటి వ్యక్తిని వెతికిన అనుభవం కూడా ఉంది. కానీ.. కాలక్రమేణా అర్థమైంది.. మన జీవితం ఒక్క వ్యక్తి మీద ఆధారపడి ఉండాల్సిన అవసరం లేదని. ఒక్కరే ఉండటం ఒక లోపం కాదు. రతన్ టాటా కూడా పెళ్లి చేసుకోలేదు కదా! జీవితంలో పెళ్లి జరగకపోయినా మరేదేం ఉండదు. కొన్నిసార్లు తోడు లేదు అనే బాధ కలుగుతుంది, కానీ నేను ఈ స్వేచ్ఛను ఆస్వాదిస్తున్నాను. జీవితంలో అనుభవించిన పాఠాల వల్లే నేను ఈ స్థితిలో ఉన్నాను. ఏదైనా జరిగిన అది మన మంచికే అనుకోవడం నేర్చుకున్నాను' అని అన్నారు. నిత్య మాటలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741